ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 12 వెల : 8.00



తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివర దశకు చేరిన రాహుల్ జోడోయాత్ర 9లో




## అభ్యంతరం ఉంటే చూడకండి..

### బిగ్‌బాస్ షోపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో మా ఛానల్‌లో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ రియాల్టీ షోపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ రియాల్టీ షోలో అశ్లీలత,అభ్యంతరకరంశాలు ఉంటే చూడొద్దని స్పష్టం చేసింది.అయితే టీవీ ప్రసారాల్లో అశ్లీలతపై అభ్యంతరం ఉన్న వాళ్ళు నేరుగా హైకోర్టును ఆశ్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉందని చెప్పేందుకు అవసరమైన వివరాలను కౌంటర్ రూపంలో కోర్టు ముందుంచాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్,మా టీవీ ఎండీని హైకోర్టు ఆదేశించింది. ఎవరు ఏమి మాట్లాడాలో చెప్పేపని కోర్టులది కాదని స్పష్టం చేసింది.బిగ్‌బాస్‌షో కంటే అశ్లీలత ఉండే విషయాంశాలు వివిధ వేదికల ద్వారా అందుబాటులో ఉంటుందని, అభ్యంతర ఉందనుకుంటే రియాల్టీ షో చూడవద్దని ఈ సందర్భంలో హైకోర్టు వ్యాఖ్యానించింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ పి,వెంకట జ్యోతిర్మయితో కూడిన ధర్మా సనం ఆదేశించింది. బిగ్‌బాస్‌పై నిర్మాత, సామాజిక కార్యకర్త కేతిరెడ్డి జగదీశ్వరరరెడ్డి హైకోర్టులో ఫిల్ దాఖలు చేసారు.పిటిషనర్ తరపు న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు,కౌంటర్‌హ వేసేం దుకు సమయం కావాలని స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపు న్యాయవాది ధరా ్మసనాన్ని అభ్యర్థించారు.దీంతో విచారణను ధర్మాసనం ఆరువారాలకు వాయిదా వేసింది.

## కడప ఎంపి అవినాష్ సుదీర్ఘ విచారణ



### వివేకా హత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించలేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.

ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయంలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2

## ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీ పెరగాలి



### సంక్షేమ కార్యక్రమాలకు ఆదాయ వనరులు పెంచుకోవాలి

### అవినీతి రహితంగా సిబ్బంది వ్యవహరించాలి: సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆదాయాన్ని, వృద్ధిరేటు పెంచే దిశలో ఏపీ ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది, రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుల్లో సంస్కరణలను చేపట్టింది.ఆదాయ వనరులకు సంబంధించిన వ్యవస్థలో బకాయిలను వసూళ్ళను ముమ్మరం చేసింది. ఆదాయ వనరులకు సంబంధించి అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో సీఎం ఆదేశాలకు అనుగుణంగా వాణిజ్యపన్నులు,స్థానిక సంస్థలు, అటవీశాఖ, గనులు,ఎక్సైజ్‌శాఖలు కార్యచరణను చేపట్టాయిజ ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరుల పరిస్థితులను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఏటా సహజంగా పెరిగే ఆదాయ వనరులు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. జిఎస్టీ వసూళ్ళ ద్వారా కూడ వచ్చే ఆదాయం వచ్చేలా చూసుకోవాలని సమీక్షలో పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్రానికి వచ్చే కొత్త మార్గాలపైన కూడ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందేలా చేయడం ఒక భాధ్యతయితే ప్రభుత్వానికి రావాల్సి న రెవెన్యూ వసూళ్ళపై కూడా కలెక్టర్లు,జెసిలు దృష్టి పెట్టాలన్నారు. కొత్త వ్యూహాలు,మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం విన్నూత్న సంస్కరణలను తీసుకు రావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలందుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కా రం ఉండకూడదన్నారు. ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతుందనే విష యంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు.అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లా నింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండ కూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్ళాలని ముఖ్య మంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కార ంలేని విధానాలతో మనం ముందుకువెళ్లాలన్నారు.ప్రభుత్వానికి ఆదాయ ≫11



## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. ≫2

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

### ఛైర్మన్‌గా వైవి తప్పుకుంటే అర్థాంతరంగా ముగియనున్న సభ్యుల పదవీకాలం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు తమ పదవుల విషయంలో సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతం పాలకమండలి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి రెండవదఫా కొనసాగుతున్నారు. రాజకీయాల పరంగా 2024ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో పట్టుసాధించేందుకు వీలుగా విశాఖ జిల్లా బాధ్యతలను వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే సుబ్బారెడ్డికి అప్పగించిన విషయం విదితమే. పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా గత కొద్దిరోజులుగా సుబ్బారెడ్డి ఆ ప్రాంతంలో పర్యటిస్తూ అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, అనుసంధానకర్తలతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయాలపై తనదైన పట్టు సాధించడానికి ఆయన పావులు కదుపుకుంటున్నారు.దీంతో ప్రస్తుతం ఆయన సారథ్యం



వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవిని వీడకతప్పదనే చర్చ అటు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీవర్గాల్లో ఇటు టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టిన తొలిరోజుల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సమీప కుటుంబసభ్యుడు (బాబాయి), ఒంగోలు మాజీఎంపి వైవి సుబ్బారెడ్డిని ≫2

## 31న ఢిల్లీకి సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీకి ఈనెల 31న సీఎం వైఎస్ జగన్ వెళ్ళనున్నట్లు సమాచారం. అధికారికంగానే ఈ పర్యటనలో భాగంగా ఈ పర్యటనకు ఆయన వెళ్ళనున్నట్లు సమాచారం.సీఎం ఢిల్లీ పర్యటనకు సంబంధించి పలు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో ఏంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ నోటీసులు ఇచ్చిన సందర్భంలో ఆయన రాష్ట్రంలోని అన్ని కీలకపర్యటనలు రద్దు చేసుకున్నారనే సారాంశంతో ఆయా మాద్యమాలు ప్రచారంసాగించాయి.ఈక్రమంలోసీఎం ప్రధాని మోడీ అప్పాయింట్‌మెంట్ కోరారని అనుమతి లభించిందన్నది సమాచారం.అయితే సీఎం ఢిల్లీ పర్యటనపై ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

### నాబార్డు ఛైర్మన్ షాజీ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వ్యవసాయరంగంలో వృద్ధి రేటు అధికంగా ఉన్నందని నాబార్డు ఛైర్మన్ కెవీ షాజి తెలిపారు.ఈ రంగానికి నాబార్డు పరంగా అందుకే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలో వ్యవసాయంలో జీడీపీ 33శాతం వస్తోందని తెలిపారు. ఆ దిశలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్‌ను అభినందించారు.శనివారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కవి షాజి కలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను నాబార్డు ఛైర్మన్‌కు రాష్ట్ర



నాబార్డు ఛైర్మన్ షాజీకి జ్ఞాపికను అందిస్తున్న సీఎం జగన్

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో చేపట్టిన సంస్కరణ వివరించారు.తమ రాష్ట్రానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు. షాజీతో పాటుగా నాబార్డు ప్రతినిధి బృందం సీఎం జగన్‌ను కలుసుకున్నారు. వారితో పాటుగా ఎంపీ బాలశౌరికి కూడా ఉన్నారు. నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీని సీఎం జగన్ ఘనంగా సత్కరించారు.ఆయనకు ప్రభుత్వం తరపున వెంకటేశ్వరుని ప్రతిమను అందించారు. అనం తరం నాబార్డు ఛైర్మన్ కేవీ షాజీ విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయి గుర్తింపును ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. సహకార రంగాల బలోపేతం ద్వారా రైతులకు మంచి జరుగుతుందన్నారు. ఆప్కాబ్ మూడురేట్లు వృద్ధిని ఆదాయం ≫2



కుప్పంనియోజకవర్గంలో రెండోరోజు పాదయాత్రలో పాల్గొన్న నారా లోకేష్

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

### పాదయాత్రలో నారా లోకేష్

### చట్టం ఉల్లంఘించిన అధికారుల్ని వదలను

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎంతోమంది నాయకుల్ని తయారు చేసిందని, రాబోయే నలభై ఏళ్లకు తెలుగుదేశం పార్టీని పటిష్టంగా నడిపి యువనాయకత్వాన్ని తయారు చేస్తానని జంప్ జిలానీలు వద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.శనివారం కుప్పం నియోజకవర్గంలో రెండోరోజు పాద యాత్రను నారా లోకేష్ గుడుపల్లె మండలం శెట్టిపల్లి నుంచి శాంతిపురం మండలం తుమ్మిశి వరకు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బాధితుల్లో తాను కూడా ఒకడినని, తనపై ఎన్నో కేసులు పెట్టారని, ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తగ్గేదేలే అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో చట్టాలు ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారుల్ని వదిలి పెట్టే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తల వైపు చూడాలంటే భయపడేలా చేస్తామన్నారు. సిఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో ఇడుపుల పాయ పంచాయతీ తెచ్చారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అనుకుని ఉంటే వైఎస్సార్సీ నేతలు ఉండేవారా? అని ప్రశ్నించారు. శాసనసభలో తన తల్లి గురించి మాట్లాడారని, తన తల్లి ఎంతో ≫2




VIJAYAWADA: VARUN MOTORS: 9885701729, MITHRA AUTO AGENCY: 8886063544 | ENIKEPADU: VARUN MOTORS: 9885104222 | KANURU: SANTOSH AUTO: 7799787944, 7799787956, 7799787967 | ELURU: NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 9500164999 | NELLORE: BHARGAVI AUTOMOBILES: 9248788999, VISHNU CARS: 7995088876 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033.



శనివారం టిడిపిలో చేరుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

## వైఎస్సార్సీపీ నుంచి టిడిపిలోకి వలసలు

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళగిరి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ముఖ్యనేతలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో దుగ్గిరాల గ్రామం నుండి మండల వైసీపీ కీలకనేత వెనిగళ్ళ కృష్ణప్రసాద్‌తో పాటు 149కుటుంబాలు,మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామం నుండి గ్రామ వైసీపీ అధ్యక్షులు ఈపూరి రాజు,ఈపూరి కిశోర్,ఈపూరి జోజమ్మ,అద్దేపల్లి విశోర్‌ల ఆధ్వర్యంలో 46ఎస్సీ కుటుంబాలు,తాడేపల్లి రూరల్ మండలం ఉండవల్లి నుండి కోట దినేష్,కుంచనపల్లి నగేష్,బండిగళ్ల ఆనంద్,జెర్రిపోతు రాజు,పోతూరి వర్మ మరియు 20మంది యువకులు. దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామం షేక్ నాగూర్‌వలి,షేక్ ఖాసీం మరియు 25వైసీపీ కుటుంబాలు,కంఠంరాజు కొండూరు గ్రామం నుండి వల్లభాపు అవినాష్,దావులూరి కోటేశ్వరరావు,8 మంది వైసీపీ కుటుంబాలకు పసుపు కండువా కప్పి నారా చంద్రబాబు నాయుడు టిడిపిలోనికి ఆహ్వానించారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు,మంగళగిరి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు,దుగ్గిరాల గ్రామపార్టీ అధ్యక్షులు కాకా బాబు ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయసు పెంపు జిఒ ఉత్తుత్తిదే: డిజిపి

విజయవాడ,జనవరి28,(ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 62 నుంచి 65కు పెంచారంటూ శనివారం సామాజిక మాధ్యమాల్లో, కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన సమాచారంపై ప్రభుత్వం సీరియస్ అయింది.ఈ జీవో సృష్టికర్తలపై కేసు నమోదు చేయాలని ఏపీ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీపీ కె.రాజేంద్రనాథ్ ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరిట ఒక వార్త నేటి ఉదయం ట్రెండింగ్‌లో వచ్చింది. ప్రభుత్వం సంక్రాంతికి డీఏ ఇచ్చిందని భావించిన ఉద్యోగులకు ఈ వార్తలలో సమాచారం ఆశ్చర్యం కలిగించింది.జీవో ఎంఎస్ నెంబర్ 15 పేరిట ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిందని ఈ వార్తలో వెల్లడించారు.ఉద్యోగ విరమణ వయస్సును 65కు పెంచినట్లు ఈ సమాచార తెలిపింది.అయితే కొన్ని గంటల వ్యవధిలో ప్యాక్ట్‌చెక్. ఎపి.గవ్.ఇన్ ఈ ఉత్తర్వు అసత్యమని ప్రకటించింది.ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుడా ఈ జీవో నకిలీదని ప్రకటించింది.ఇది పూర్తిగా సృష్టించిదని,తెలిపింది.అంతేకాకుండా ఎపీ డీజీపీకి ఫిర్యాదు చేసింది.ఇదే సందర్భంలో ఏపీ ప్రభుత్వానికి సంబంధించి తాము ఎటువంటి సర్వే చేయలేదని ఐ-ఫ్యాక్ సంస్థ ట్విటరుల్లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఆ సంస్థ తమ పేరిట సర్వేను ప్రకటించిన సంస్థపై దృష్టి పెట్టాలని పోలీసులను కోరినట్లు సమాచారం.

# నటుడు తారకరత్న పరిస్థితి అత్యంత విషమం

### బెంగళూరు చేరుకున్న చంద్రబాబు, బాలకృష్ణ

### నారాయణ హృదయాలయలో అత్యవసర చికిత్స

**కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త:** సినీ నటుడు తారకరత్న పరిస్థితి విషమంగా ఉన్నట్లు బెంగళూరు నారాయణ హృదయాలయ వైద్య బృందం శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. కాగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన సతీమణి నారా భువనేశ్వరితో సహా కలసి హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం విదితమే. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఆయనకు అత్యవసరంగా ఏంజియోగ్రామ్ చికిత్స చేసి స్టంట్ అమర్చారు. అయితే ఎడమవైపు రక్తనాళాలు 90శాతం క్లాట్ కావడంతో శుక్రవారం రాత్రి నారాయణ హృదయాలయ వైద్య బృందం కుప్పం పిఇఎస్‌కు హుటాహుటిన వచ్చి పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ, తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి, కుటుంబీకులు సూచనలతో తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలకు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఆంబులెన్స్‌లో తరలించారు. తారకరత్న కుటుంబం ఆంబులెన్స్ లోనే బెంగళూరు చేరుకోగా బాలకృష్ణ శనివారం ఉదయం ప్రత్యేక చాపర్‌లో బెంగళూరు చేరుకున్నారు. కాగా ప్రస్తుతానికి అయితే తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమకరంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు నిర్ధారించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఇలా జరిగిందన్నారు. మరికొన్ని రోజులు అత్యవసర వైద్య సేవలను గుండెవైద్య నిపుణులచే అందించడం జరుగుతుందన్నారు. కాగా తారకరత్న ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ అధినేత బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి తారకరత్నను ఐసియులోనే ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు. కోలుకునేందుకు కొంత



సమయం పడుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా.. కోలుకుంటారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తారకరత్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా నందమూరి కుటుంబీకులు మోహన్‌కృష్ణ, పురంధేశ్వరి, సుహాసినిలు నారాయణ హృదయాలవైద్యులతో చర్చించారు. కాగా ఎక్మో ద్వారా తారకరత్నకు కృత్రిమ శ్వాస అందిస్తున్నారని సోమవారం మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని సమాచారం. శనివారం రాత్రి నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం బెంగళూరుకు రానున్నట్లు తెలిసింది.

## రాష్ట్రంలో సాగువృద్ధి బాగుంది..

≫ లో సాధించడం ప్రశంసనీయమన్నారు. ఏపీలో ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్దిదారులకు నేరుగా బ్యాంకుల్లోని వారి ఖాతాలకు నగదు జమచేయడం మంచి పద్దతన్నారు.ఇది బ్యాంకింగ్ రంగానికి పూర్తి స్థాయిలో మేలు చేస్తోందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే దిశలో ఏపీ అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయన్నారు.వ్యవసాయానికి సంబంధించి రైతుభరోసా కేంద్రాలు,బహుళ ప్రయోజన కేంద్రాలు అమలు తీరు బాగుందన్నారు.నాబార్డు అంచనాలకు అనుగుణంఅ ఏపీలో ఆయా రంగాల్లో అభివృద్ధి రేటు గణనీయంగా ఉందన్నారు.నాబార్డు బృందం మచిలీపట్టణంలో పర్యటించింది.



## శ్రీవారి సేవలో సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:**సూర్యజయంతి వేళ శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు.

## సందిగ్ధంలో టిటిడి పాలకమండలి!

≫ ప్రతిష్టాత్మక టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమిం చింది. ఆయన సారథ్యంలోని పాలకమండలి తొలిసారిగానే అనేక సంస్కరణలు తీసుకువచ్చి, సామాన్యభక్తులకు మరింత సులభంగా వెంకన్న దర్శనం చేయించేలా మార్పులు అమలుచేశారు. తిరుమలకు వచ్చిన సామాన్యభక్తుడి నుంచి డబ్బున్న ధనవంతుడు భక్తుడు వరకు (అన్ని రకాలదర్శనాల) సమానమేనని అందరి భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలు చేశారు. ఇది భక్తుల్లో కొంత సంతృప్తికలిగించింది. తొలిసారి పాలకమండలి పదవీకాలం 2021 జూన్‌లో ముగియడంతో ఆ తరువాత 2021 ఆగస్టులో రెండవసారి ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డికే అవకాశం ఇచ్చారు. ఆయన సారథ్యంలో 25మంది పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా మరో 50మందివరకు జగన్ ప్రభుత్వం నియమించింది. ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో కొందరు కోర్టుకెళ్ళడంతో ప్రత్యేక ఆహ్వానితులకు బ్రేక్ పడింది. ఇప్పుడు 25మంది పాలకమండలి సభ్యుల్లో ఆంధ్రప్రదేశ్‌నుంచి 7మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగిలిన సభ్యులు ఇతరరాష్ట్రాలకు చెందిన రాజకీయాలతో ముడిపడిన వారే. ఈసమయంలో ఛైర్మన్ సుబ్బారెడ్డిని పూర్తిస్థాయిలో రాజకీయాలకు వినియోగించుకునే దిశగా వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే ఆ దిశగా సుబ్బారెడ్డికి పగ్గాలు కూడా అప్పగించేశారు. దీంతో టిటిడి ఛైర్మన్ పదవికి ఆయన రాజీనామాచేసే అవకాశం ఉంటుందనేది చర్చమొదలైంది. ఛైర్మన్ సుబ్బారెడ్డి పదవి నుంచి తప్పుకున్నా, రాజీనామా చేసినా దేవాదాయశాఖ నిబంధనల మేరకు పాలకమండలి పూర్తిగా రద్దయ్యే సూచనలు ఉన్నాయి.

**సందిగ్ధంలో పాలకమండలి సభ్యులు!:** రాష్ట్రంలోని అధికార వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీకి రానున్న 2024 ఎన్నికలు కీలకం.అధికారపార్టీతో సై అంటూ ఇతర పార్టీల నేతలు కూడా ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్నారు. దీంతో ఎంతో ప్రాధాన్యత ఉన్న, ప్రతిష్టాత్మక టిటిడి ధార్మిక సంస్థ పాలకమండలి ఛైర్మన్ నియమాకం కూడా ప్రభుత్వానికి ముఖ్యమే. ఈ పదవిలో ఉన్న నాయకులు ఎవరైనా అటు భక్తులకు ఇటు టిటిడికి సేవలందించి, చిన్న లోపాలు రాకుండా చూసుకోవాలి.రానున్న ఎన్నికల సమయంలో టిటిడి పాలకమండలి నియామకం కూడా కొంత సవాల్‌గా మారింది. జగన్ ఎంతో నమ్మకంతో వున్న వారికే ఛైర్మన్ పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఇప్పుడున్న 25మంది సభ్యుల్లో ముగ్గురు నలుగురికి మళ్ళీ ప్రాధాన్యత లభించే సూచనలు లేకపోలేదు. మిగిలిన సభ్యుల ఎంపికలో ముఖ్యమంత్రి సొంతపార్టీకి చెందిన వారికి ప్రాధాన్యత కల్పించాల్సి ఉందనేది పరిశీలకుల విశ్లేషణ. ఇప్పుడు టిటిడి ఛైర్మన్ కుర్చీకోసం పలువురు నేతలు తమతమ ప్రయత్నాలు సాగిస్తున్నా జగన్ ఎవరికి దేవుని సేవ చేసుకునే అవకాశం కల్పిస్తారో?ఫిబ్రవరి రెండవ వారంలోపు స్పష్టత వస్తుందనే చర్చ జోరుగా ఉంది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:28/01/23

| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 867192 | 1st Prize Rs.100000/- 193584 |
| 2nd Prize Rs.7000/- 73102 | 2nd Prize Rs.7000/- 55271 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20882 31774 39943 43725 46835 | 01009 03707 12765 35950 56269 |
| 49165 49225 76054 87356 88291 | 74331 85733 87383 87559 97908 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 1153 1322 3042 3855 4809 7201 | 0113 0235 0950 2128 2473 3791 4364 |
| 7535 7743 8828 | 5808 6233 6311 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0323 1876 2995 4016 4110 4248 5457 | 0297 2525 2974 3455 3700 4688 5489 |
| 5588 8522 9020 | 6364 7880 9564 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0404 1994 3426 4824 6320 7204 8793 | 0035 1865 3520 4818 6804 8123 9319 |
| 0602 2004 3447 4883 6340 7359 9075 | 0337 1890 3560 4902 6921 8283 9389 |
| 0661 2077 3460 4943 6343 7424 9103 | 0643 2016 3568 5019 7033 8308 9417 |
| 0793 2259 3582 5047 6429 7437 9473 | 0762 2033 3626 5131 7068 8391 9481 |
| 1072 2328 3698 5078 6432 7460 9521 | 0782 2039 3630 5231 7132 8434 9494 |
| 1086 2443 3720 5123 6538 7513 9605 | 0860 2228 3688 5677 7151 8605 9516 |
| 1093 2597 3741 5346 6547 7704 9674 | 1071 2283 3890 5683 7164 8783 9582 |
| 1227 2755 3767 5637 6684 7776 9879 | 1130 2328 3980 6046 7327 8817 9624 |
| 1432 2797 4115 5730 6690 7794 9880 | 1147 2358 4058 6176 7372 8826 9647 |
| 1516 2869 4154 5742 6703 7905 9896 | 1354 2785 4061 6222 7431 8855 9971 |
| 1588 2896 4287 5871 6849 7979 | 1540 2834 4130 6227 7498 9042 |
| 1608 3094 4398 5975 6889 8034 | 1568 2850 4288 6338 7503 9076 |
| 1867 3312 4546 5990 6895 8348 | 1647 3079 4438 6434 7529 9096 |
| 1981 3325 4675 6108 6956 8634 | 1671 3297 4571 6482 7971 9199 |
| 1988 3358 4782 6303 7134 8789 | 1791 3491 4734 6570 8075 9235 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:28/01/23

| DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 663473 | 1st Prize Rs.100000/- 174566 |
| 2nd Prize Rs.7000/- 17770 | 2nd Prize Rs.7000/- 27734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14811 26950 44401 47276 64751 | 08922 18100 21757 22729 23045 |
| 68020 68352 77599 95698 98047 | 24134 25534 37324 42783 43655 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1419 1872 2552 3908 5755 6623 6794 | 0909 1322 1784 2169 2487 3413 4066 |
| 6906 6995 9045 | 4093 5007 8339 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0124 0138 3617 4408 4938 5766 6229 | 0753 1031 2357 2911 3180 4919 5854 |
| 8032 9112 9471 | 6173 8329 8799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 1469 2938 4221 6084 7279 8584 | 0040 1989 2878 3926 5744 7413 9282 |
| 0179 1785 3042 4243 6227 7521 8595 | 0062 1996 3004 3999 5794 7503 9385 |
| 0343 1878 3136 4276 6259 7636 8636 | 0275 2011 3270 4018 6081 7530 9500 |
| 0374 1968 3150 4613 6496 7644 8732 | 0399 2021 3399 4164 6233 7722 9619 |
| 0458 2061 3195 4810 6592 7651 8976 | 0654 2111 3425 4167 6282 7819 9682 |
| 0498 2090 3292 4893 6761 7768 9199 | 0793 2124 3438 4186 6324 7833 9843 |
| 0533 2194 3294 4896 6775 7788 9507 | 0912 2281 3649 4269 6496 7963 9857 |
| 0588 2269 3598 5017 6797 7911 9673 | 0988 2323 3661 4310 6567 8090 9863 |
| 0620 2459 3710 5080 6853 7990 9811 | 1007 2430 3666 4537 6613 8258 9892 |
| 0662 2503 3747 5090 6890 8149 9903 | 1315 2489 3700 4855 6811 8562 9951 |
| 0783 2607 3889 5207 6936 8269 | 1321 2522 3702 5140 7012 8580 |
| 1043 2672 3970 5328 6966 8273 | 1498 2577 3755 5223 7017 8803 |
| 1112 2736 3977 5500 7031 8370 | 1699 2818 3770 5297 7044 8854 |
| 1156 2844 3986 5892 7234 8490 | 1734 2828 3783 5337 7069 8930 |
| 1316 2896 4129 5997 7241 8542 | 1824 2829 3870 5543 7404 9180 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:28/01/23

| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.100000/- 738857 | 1st Prize Rs.50000/- 923849 |
| 2nd Prize Rs.7000/- 50757 | 2nd Prize Rs.7000/- 28494 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 32118 44914 50928 51011 59826 | 06138 14024 29794 35674 73724 |
| 64883 75394 75739 86322 99207 | 75176 75503 85814 90015 93519 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0882 1646 1808 2259 2272 4669 6380 | 0125 1424 2864 3545 4187 4230 4680 |
| 8639 9576 9928 | 5830 7572 9720 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2688 3045 4831 5518 6525 6762 7613 | 2465 2548 3830 4490 5402 5616 8541 |
| 9069 9379 9851 | 9044 9918 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1375 2893 4392 6040 7999 9097 | 0060 1930 3957 5787 6988 7875 8783 |
| 0118 1381 3162 4718 6187 8093 9345 | 0144 1943 3976 5809 7099 8010 8800 |
| 0125 1383 3163 4762 6674 8120 9394 | 0151 2075 4196 6280 7149 8025 8852 |
| 0298 1616 3173 4948 6792 8165 9451 | 0419 2317 4485 6359 7164 8042 8939 |
| 0337 1661 3261 5057 6884 8252 9505 | 0485 2368 4785 6406 7183 8184 9329 |
| 0372 1710 3271 5058 6955 8398 9517 | 0522 2446 4823 6537 7287 8189 9401 |
| 0397 1908 3414 5068 7136 8431 9661 | 0932 2492 4844 6630 7551 8219 9625 |
| 0598 1924 3553 5129 7537 8433 9677 | 1199 2624 4911 6650 7555 8299 9650 |
| 0670 1988 3576 5163 7626 8520 9681 | 1314 2669 4920 6660 7667 8326 9782 |
| 0911 2104 3774 5268 7686 8574 9716 | 1429 3087 4951 6755 7749 8422 9906 |
| 1012 2222 3853 5393 7740 8745 | 1470 3259 5013 6771 7767 8467 |
| 1070 2418 4037 5398 7783 8828 | 1476 3319 5030 6796 7771 8501 |
| 1115 2532 4073 5555 7860 8963 | 1566 3618 5069 6845 7777 8527 |
| 1174 2773 4258 5616 7875 9074 | 1609 3712 5157 6926 7847 8549 |
| 1213 2850 4355 6035 7900 9079 | 1779 3897 5570 6985 7851 8627 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:28/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 627186 | 1st Prize Rs.50000/- 538709 |
| 2nd Prize Rs.7000/- 87290 | 2nd Prize Rs.7000/- 20323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03019 25816 27643 39210 40559 | 17295 19232 32863 60523 65469 |
| 47630 77558 85910 93131 97246 | 71281 82766 90304 91012 96488 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1442 1912 2473 3295 4695 4880 7732 | 0781 0985 0999 1698 2516 2644 3475 |
| 7920 9381 9578 | 3775 6367 9834 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0249 0869 2232 3233 4676 5006 | 0794 1077 1487 1910 2279 3998 4792 |
| 7921 8317 9733 | 5128 6346 7895 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1049 3091 4785 6077 7537 9046 | 0027 0957 3073 4812 6204 7824 9048 |
| 0105 1132 3160 4810 6263 7628 9108 | 0037 1090 3245 4813 6630 7826 9212 |
| 0123 1726 3196 5015 6308 7942 9275 | 0064 1157 3296 4907 7012 7911 9229 |
| 0152 1771 3236 5037 6316 7983 9379 | 0080 1234 3725 4964 7014 7996 9270 |
| 0192 1795 3438 5241 6337 8022 9422 | 0146 1284 3776 4978 7056 8031 9400 |
| 0286 1858 3508 5366 6413 8123 9440 | 0186 1310 3867 5097 7207 8046 9660 |
| 0310 1981 3555 5601 6417 8167 9752 | 0272 1374 3917 5222 7220 8083 9672 |
| 0455 2389 3653 5626 6617 8190 9805 | 0330 1441 3923 5364 7246 8244 9673 |
| 0538 2391 3985 5723 6629 8272 9854 | 0437 1552 4251 5545 7403 8285 9694 |
| 0574 2429 4071 5759 6690 8388 9989 | 0752 1553 4257 5662 7492 8481 9802 |
| 0651 2545 4090 5808 6733 8567 | 0798 1633 4356 5707 7585 8729 |
| 0680 2630 4138 5924 6761 8579 | 0799 1704 4380 5767 7649 8848 |
| 0848 2641 4172 5975 6841 8580 | 0830 2003 4443 6028 7706 8913 |
| 0860 2677 4619 6007 7026 8832 | 0874 2222 4497 6035 7720 8957 |
| 1027 2913 4704 6012 7359 8940 | 0929 2381 4741 6175 7752 8958 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:28/01/23

| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.50000/- 829328 | 1st Prize Rs.50000/- 178321 |
| 2nd Prize Rs.7000/- 46749 | 2nd Prize Rs.7000/- 63660 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25469 38991 39668 43194 60608 | 10991 13973 24788 46761 51636 |
| 63647 66015 66103 68662 73190 | 74953 78646 79314 98404 98461 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1555 1639 1692 2867 3862 3864 6312 | 1731 2005 2282 2871 3529 3975 5074 |
| 6846 9500 9572 | 6895 7081 8110 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1932 2217 2385 5553 5662 6046 6963 | 0087 2145 2254 4051 5896 6592 7392 |
| 8287 8668 9746 | 7628 8194 8472 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1197 2525 4436 5713 7260 8970 | 0065 1285 3020 4127 4937 6735 9150 |
| 0265 1331 2881 4472 5726 7345 8999 | 0110 1445 3058 4135 4956 6760 9316 |
| 0281 1393 3043 4530 5751 7370 9138 | 0141 1472 3060 4180 5031 6908 9498 |
| 0283 1412 3225 4562 5926 7542 9207 | 0244 1529 3167 4281 5253 7174 9530 |
| 0305 1455 3229 4639 6044 7641 9349 | 0246 1587 3204 4287 5391 7296 9630 |
| 0395 1576 3287 4752 6109 7665 9350 | 0342 2071 3334 4297 5400 7400 9714 |
| 0517 1672 3376 4876 6135 7691 9467 | 0492 2235 3366 4317 5652 7771 9724 |
| 0659 1678 3459 5029 6156 7844 9578 | 0518 2420 3377 4414 5845 8348 9759 |
| 0867 1931 3473 5108 6428 8062 9692 | 0621 2423 3790 4517 6094 8597 9902 |
| 0944 2139 3519 5315 6473 8098 9897 | 0701 2442 3879 4628 6348 8608 9919 |
| 0947 2176 3602 5407 6624 8155 | 0950 2481 3904 4743 6376 8824 |
| 0993 2305 3906 5464 6873 8335 | 1039 2517 4014 4745 6408 8890 |
| 1046 2311 3916 5531 7001 8489 | 1117 2578 4050 4810 6521 8989 |
| 1109 2443 4021 5558 7131 8745 | 1158 2674 4072 4891 6560 9011 |
| 1142 2448 4040 5678 7228 8861 | 1180 3010 4125 4932 6618 9140 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:28/01/23

| SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859408 | 1st Prize Rs.50000/- 469206 |
| 2nd Prize Rs.7000/- 94810 | 2nd Prize Rs.7000/- 71538 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15315 26406 37501 48639 59780 | 14157 25402 36491 47501 58510 |
| 61849 72871 82107 83595 94248 | 69720 71931 82429 82984 93657 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0290 1770 3019 6149 6250 7063 7717 | 0026 4692 4711 5137 5740 6344 6378 |
| 8451 9434 9889 | 6441 9590 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1508 3925 4592 5293 5333 6056 7271 | 0430 3259 6229 6534 6652 7453 8330 |
| 8311 8931 9365 | 8420 8884 9491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 1783 2700 4354 5927 7443 9064 | 0077 1445 2928 4998 6494 7667 9103 |
| 0272 1883 2813 4392 5966 7625 9084 | 0085 1499 3181 5058 6549 7745 9129 |
| 0302 2002 3120 4399 6001 7734 9168 | 0350 1526 3408 5131 6658 7875 9216 |
| 0310 2139 3124 4619 6066 7763 9247 | 0404 1645 3412 5223 6709 7895 9254 |
| 0404 2198 3140 4665 6097 7810 9506 | 0557 1808 3479 5375 6915 8105 9311 |
| 0428 2292 3461 4855 6154 7968 9544 | 0683 1824 3550 5382 6933 8115 9576 |
| 0548 2295 3473 4894 6231 8161 9659 | 0713 1863 3836 5718 7089 8153 9586 |
| 0873 2344 3624 4979 6237 8629 9711 | 0720 1915 3925 5815 7128 8165 9609 |
| 1012 2506 3765 5035 6283 8660 9853 | 1000 2037 4081 5906 7145 8380 9789 |
| 1137 2515 3803 5181 6377 8695 9991 | 1114 2249 4321 6076 7159 8425 9878 |
| 1147 2518 4038 5195 6438 8791 | 1246 2331 4356 6191 7231 8820 |
| 1261 2533 4107 5281 6633 8920 | 1308 2463 4690 6343 7294 8821 |
| 1306 2541 4137 5526 6653 8928 | 1327 2464 4798 6354 7400 8966 |
| 1315 2549 4307 5558 6692 8966 | 1364 2813 4848 6428 7513 9037 |
| 1349 2620 4328 5893 7122 8968 | 1422 2865 4855 6492 7523 9080 |

# సుదీర్ఘ విచారణ

≫ రులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో తనకు తెలిసిన అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తాను కోరానని, అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు వెల్లడించారని, దానికి తాను సిద్దంగా వున్నట్లు చెప్పానని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. ఈ కేసులో తన విచారణకు సంబంధించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలనే కారణంగా ఆడియో, వీడియో అనుమతిని కోరారని, అందుకు సిబిఐ అధికారులు అనుమతించలేదని ఆయన తెలిపారు. కాగా వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. విచారణకు సంబంధించిన అంశాలను తాను బహిర్గతం చేయలేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు అవినాష్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని లోటస్ పాండ్‌లో వున్న వై.ఎస్ సతీమణి విజయమ్మను కలిశారు. విజయమ్మతో భేటీ అయిన తరువాతే అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు.

ఈకేసులో ఇప్పటికే 248 మంది వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు సేకరించడం విదితమే. ఈ వాంగ్మూలం ఆధారంగా సిబిఐ అధికారులు తాజాగా అవినాష్ రెడ్డిని విచారించారని తెలిసింది. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కే సులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను ఇప్పటి వరకు విచారణకు పిలువలేదు. తొలిసారిగా సిబిఐ ఆయన్ను విచారించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసు లను మొహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మొహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

**మరో ఐదుగురిరి సిబిఐ తాఖీదులు, ఫిబ్రవరి 10న విచారణకు రావాలని ఆదేశం:** ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో ఐదుగురికి సిబిఐ అధికారులు తాజాగా తాఖీదులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, శివశంకర్ రెడ్డిలకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది. వీరిని ఫిబ్రవరి 10వ తేదీన కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించారు.

## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

≫ ఇకపై సరికొత్త నామధేయంతో కొనసాగనున్న ఈ ఉద్యానవనాన్ని ద్రౌపది ముర్ము రేపు ప్రారంభించనున్నారు. కాగా ప్రజల సందర్శన నిమిత్తం ఈ అమృత్ ఉద్యాన్‌ను జనవరి 31 నుంచి మార్చి 26 వరకు తెరిచి ఉంచుతారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ఉద్యానవనం పూర్తిగా వికసించిన రంగురంగుల పువ్వులతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగానే ఈ గార్డెన్స్‌ను అమృత్ ఉద్యాన్‌గా నామకరణంచేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రెస్ అకాడమీ డిప్యూటి కార్యదర్శి నవికా గుప్తా తెలిపారు. శీతాకాలంలో ప్రతి ఏటా ఈగార్డెన్స్‌ను సందర్శకులకోసం తెరిచి ఉంచుతారు.

ఈ గార్డెన్‌ను ఎడ్విన్ ల్యూత్యేన్స్ డిజైన్‌చేసారు. 15 ఏకరాల్లో ఈ గార్డెన్‌ను విస్తరించారు. ముఘల్, ఇంగ్లీష్ పద్దతుల్లో వీటిని పెంచుతున్నారు. ప్రధాన గార్డెన్ రెండు ఛానళ్లుగా ఉంటుంది. నలుగుమూలల గార్డెన్ వచ్చేవిధంగా ముఘల్ ల్యాండ్‌స్కేప్‌తో రూపొందింది. మొత్తం ఆరు లోటస్‌ఆకారంలోని ఫౌంటేన్లు నిరంతరం పనిచేస్తుంటాయి. ఈ ఉద్యానవనంలో 2500 రకాల దహిలియాస్, 120 రకాల గులాబీలు ఉంటాయి. ఆర్కిటెక్ట్ కెటి రవీంద్రన్ మాట్లాడుతూ ఈ ఉద్యానవం పేరు మార్చడం సహేతుకం కానేకాదని గార్డెన్‌ను పర్షియన్ స్టైల్‌లోరూపొందించామని అందుకే ముఘల్ గార్డెన్స్ అని పేరుపెట్టారన్నారు. ఎడ్వర్డ్ ల్యూథియేన్స్ వైస్‌రాయ్ హౌస్‌ను డిజైన్‌చేసారని, ఇపుడు ఆభవనాన్ని మనం రాష్ట్రపతిభవన్ అని పిలుస్తున్నా మన్నారు. ఈ భవనం మొత్తం ముఘల్ శైలి ఉట్టిపడుతుందని, ఆయన చెప్పారు.ఎపిజె కలాం, రామ్‌నాథ్‌కోవింద్‌కాలంలో మరిన్ని గార్డెన్స్‌ను అభివృద్ధిచేసారు. వీటిలో రెండు ఔషధ వనమూలికల గార్డెన్స్ ఉన్నాయి. బోన్సాయి గార్డెన్‌కూడాఉంది. రాష్ట్రపతి కలాం మణిపురితరహా మేధోకుటీరాన్ని నిర్మించారు.

## యువ నాయకత్వాన్ని తయారు చేస్తా

≫ బాధపడిందన్నారు. వారి సంగతి రాముడు (చంద్రబాబునాయుడు) చూస్తాడని పేర్కొన్నారు.

**వైఎస్సార్సీది సామాజిక అన్యాయం :** వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక సామాజిక అన్యాయం చేస్తోందని నారా లోకేష్ విమర్శించారు. గత ంలో దివంగత ఎన్టీఆర్ బిసిలకు 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తే చంద్రబాబునాయుడు 34శాతంకు పెంచారన్నారు. అయితే సిఎం జగన్‌రెడ్డి కేవలం 24శాతం మాత్రం అమలు చేస్తుండడంతో 15వేల మందికి ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం లేకుండా పోయిందన్నారు.చంద్రబాబుపై ఉన్న కోపం బిసిలపై చూపుతారా అని ప్రశ్నించారు. బిసిల్లో 140 కులాలు ఉంటే కేవలం 4కులాలకు మాత్రమే ఆర్థికసాయం అరకొరగా ఇచ్చారని మిగతా కులాలను పట్టించుకోలేదన్నారు. గతంలో తాము అమలు చేసిన ఆదరణ పథకాన్ని ఎత్తేశారన్నారు. రాష్ట్రంలో పన్నులు విపరీతంగా పెంచేశారన్నారు. సామాన్యులు బ్రతికే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. ఓ చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కుంటున్నారన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు ఉరితాళ్లుగా మారుతున్నాయని మీటర్ల కొనుగోలులో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి నెలకొందన్నారు. కాగా పాదయా త్రలో భాగంగా నారా లోకేష్ మార్గమధ్యంలో రైతులు, విద్యార్థులు, ప్రజలను కలిసి వారి సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అర్థాంతరంగా ఆగిపోయిన వాల్మీకి, కురబ సంక్షేమ భవనాన్ని పరిశీలించారు. అనంతరం వాల్మీకి సంఘం, వన్నియకులక్షత్రియ సంఘం నేతలు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. నారా లోకేష్ వెంట పాదయాత్రలో ఎంపి రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ సిపాయి సుబ్రమణ్యం, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

29-1-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
అష్టమి మ.01-49; భరణి రా.12-34
వర్జ్యం ఉ.09-57 ల 11-34
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** ప్రముఖులను సందర్శిస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక గృహ ప్రాప్తి.

**సింహం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల అప్రమత్తత అవసరం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** అకారణంగా ఆందోళన చెందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్












# నేత్ర పర్వం.. అరసవిల్లి సూర్యనారాయణ నిజరూప దర్శనం

## ఘనంగా రథసప్తమి వేడుకలు

## స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

## ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు

**శ్రీకాకుళం, జనవరి 28 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి జయంతి సందర్భంగా నిర్వహించిన రథసప్తమి వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. సూర్య జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హరిజవహర్ లాల్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తొలిపూజలు ప్రారంభించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ దేవాలయ అర్చకులు కమిషనర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ రథసప్తమి పర్వదినాన స్వామికి తొలిపూజలో పాల్గొనడం అదృష్టంగా భాస్తున్నామన్నారు. శ్రీ సూర్యనారాయణస్వామి నిజరూప దర్శనం ఆనందం కలిగించిందని, స్వామి వారి దర్శనానికి ఆంధ్ర భక్తులే కాకుండా ఒడిశా, చత్తీస్‌ఘడ్‌తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు పాల్గొనడం విశేషమన్నారు. జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. తద్వారా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, భక్తులు నిబంధనలు పాటిస్తూ దర్శనాలు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

**స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు:** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్‌సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్లు పిరియా విజయసాయిరాజ్, చిన్న శ్రీను, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న అధికారులు:** ప్రిన్సిపల్ సెక్రటరీ ఫర్ హోం, డిఐజి విజయకుమార్, విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.సన్యాసినాయుడు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిఆర్.రాధిక, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతిదంపతులు, ఇతర అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## రాష్ట్రప్రజలపై స్వామివారి ఆశీస్సులుండాలి

### తిరుమలేశుని దర్శించుకున్న సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్రప్రజలకు కలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. మాఘమాసంలో సూర్యజయంతి వేళ దేవదేవుడిని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవంగా శనివారం ఉదయం నుండి రాత్రి వరకు జరిగే తిరుమలేశుని వాహనసేవలకు విచ్చేసిన భక్తజనానికి టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు, సేవలు అందిస్తున్నారని సిఎస్ అభిందించారు. డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు శనివారం వేకువజామున ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి అధికారులు జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జవహర్‌రెడ్డి దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని సన్నిధిలో మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. అనంతరం రథసప్తమి వేడుకల సందర్భంగా జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో డాక్టర్ జవహర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

# సప్తగిరుల్లో శాస్త్రోక్తంగా సప్తవాహన సేవలు

## సూర్యప్రభతో మొదలై చంద్రప్రభతో సమాప్తం







**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమిఘడియల్లో శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఒకేరోజు సప్తవాహనాలపై శ్రీమలయప్పస్వామి భక్తులకు కటాక్షమిచ్చారు. సూర్యజయంతి పర్వదినాన శనివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా బంగారు అశ్వాలతో పూన్చిన బంగారుసూర్యప్రభవాహనాన్ని మలయప్పస్వామి వాహనమండపం వద్ద వేంచేపుచేశారు. ఆలయ అర్చకులు, అధికారుల కర్పూర హారతులతో,అశేష భక్తజనం గోవింద నామస్మరణల మధ్య ఏడుకొండల స్వామి ఉత్సవమూర్తి మలయప్ప ఏడుగుర్రాలున్న సూర్యప్రభ అధిరోహించి మాఢవీధుల్లో ఊరేగారు. రథ సప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీస్తుశకం 1564నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోద యం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కోవిడ్‌తో రెండేళ్ళ తరువాత మాఢవీధుల్లో రథసప్తమి వాహనసేవలు శని వారం జరగడంతో ఏడు వాహనసేవలను వీక్షించి ఏడుకొం డలవాడి ఆశీస్సులందుకునేందుకు అశేషసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం,ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా టీ,పాలు, కాఫీ, అల్పాహారం, అన్నప్రసాదాలు,తాగునీరు అందించారు. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైంది సూర్యప్రభవాహనం. మలయప్పస్వామివారు సూర్యప్రభవాహనంపై ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చాడు. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.50గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయ త్పూర్వం నుండి ఎంతోమంది భక్తులు ఆసక్తితో నిరీక్షించి భక్తితో పారవశ్యంచెందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, జిఓలు బాలిరెడ్డి, గిరిధర్, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

**వేడుకగా గరుడ,చక్రస్నానం:** రథసప్తమి పర్వదినాన ఒకేరోజు వివిధ సమయాల్లో వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్యప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై దేవదేవుడు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి భక్తకోటిని కటాక్షించారు. చివర వాహనంగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై చల్లని దేవుడు మలయప్ప స్వామి దర్శనమివ్వడంతో భక్తులు మెల్లగా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోంచి ఇంటిముఖం పట్టారు. సకలసేవలు భక్తులకు సంతృప్తికరంగా అందించడంతో స్వామివారిని వీక్షించి భక్తులు పులకించారు. వాహనసే వల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవ, చక్రస్నానం మహోత్సవాన భక్తులు పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలాచరించి మోక్షం పొందారు. రథసప్తమి పర్వది నం సందర్భంగా శనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దుచేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసి, పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. ఒకరోజు మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు సుమారు 1.50లక్షల మంది వరకు భక్తులు తిరుమలలో ఉండటం విశేషం.



## ఒబెరాయ్ హోటల్‌కు తిరుపతిలో 20 ఎకరాలు స్థలం

### కేటాయింపులపై పర్యాటకశాఖ ఎండి కన్నబాబు పరిశీలన

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం. పర్యాటకకేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిలో భాగంగా తిరుపతినగరంలో అలిపిరి రోడ్డులో పర్యాటక స్థలం 20 ఎకరాలను లీజ్ కం రెంట్ విధానంతో ఒప్పందపత్రాలను మార్చుకోవడం జరిగిందని రాష్ట్రపర్యాటకశాఖ ఎండి కన్నాబాబు తెలిపారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి అలిపిరిరోడ్డులోని దేవలోక్ వద్ద ఉన్న స్థలాన్ని లీజ్ కం రెంట్ ఒప్పందపత్రాలను ఒబేరాయ్ హోటల్‌లోని ప్రతినిధి రాజారామన్‌శంకర్, పర్యాటక ఎండి కన్నాబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒబెరాయ్ హోటల్స్ ప్రతినిధులకు పూర్ణకుం భం స్వాగతం పలికి భూ కేటాయింపులు వివరించారు. దాదాపు 100 కోట్ల రూపాయలతో ఈప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యాటకశాఖకు ఆదాయం సమకూర్చడం, వసతుల వంటివి కలగనున్నాయనిచెప్పారు. అలిపిరి వద్ద పర్యాటకశాఖ స్థలం 50 ఎకరాలు ఉండగా ఇందులో జూపార్కుబఫర్‌జోన్‌గా 7.37 ఎకరాలు, 10.32 ఎకరాలలో దేవలోక్‌నిర్మాణాలు, 20 ఎకరాలలో ఒబేరాయ్ హోటల్ నిర్మాణాలు సాగనున్నాయన్నారు. శనివారం ఈ సందర్భంగా అలిపిరి వద్ద ఒబేరాయ్ హోటల్ ప్రతినిధులకు కేటాయించిన స్థలం హద్దులను చూపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఒబేరాయ్‌హోటల్ సిఇఓ ,ఎండి విక్రమ్ ఒబేరాయ్, కార్పొరేట్ అఫైర్స్ ప్రెసిడెంట్ రాజారామన్‌శంకర్, ఆఫీసర్ కల్లోల కుందా, పర్యాటకశాఖ ఆర్‌డి రమణప్రసాద్, డివిఎం గిరిధర్‌రెడ్డి ,డిటిఓ రూపేంద్రనాథ్‌రెడ్డి ,ఇఇ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

**శ్రీకాళహస్తి, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణ ఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శనివారం పూజల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఈ అభిషేకాల్లో ఇఓ వికెసాగర్‌బాబు దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. ఆలయ ఇఓ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు. **సూర్యపుష్కరిణి జలాలతో ..**ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్యపుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. **ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశనివారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఉత్సవంతో పాటు ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్స్పెక్టర్ నాగభూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్సవానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ఐ జనార్థన్‌నాయుడు పర్యవేక్షించారు.

# భోళాశంకరుని సన్నిధి భక్తులకు పెన్నిధి

## తగ్గని రద్దీ: 20 వేల మంది దర్శనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు పూజల దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. శనివారం అధికారులు అందించిన సమాచారం మేరకు 20 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 65 అభిషేకాలు,36 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు. శనిశ్వరాభిషేకాలు 71 జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పొమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలోఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు దర్శనం టిక్కెట్లు 2403 అమ్ముడుపోయాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి ప్రసాదాల అమ్మకాలు కూడా సుమారు 20 వేలు దాటాయి.

**ప్యాకేజీలతో భక్తుల నెత్తిన టోపి:** భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతునన్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జిలతో పాటు ప్యాకేజిల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చుశాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే 'మీకు సగం మాకు సగం' అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పు మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు. అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాటా తీసుకుంటున్నారు. ఇక వారి తిప్పలు వారివే. ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్ళు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది. ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కారణం ఆటోల వారి నుంచి మామూళ్ళు. ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నొచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.



## ఎస్వీబిసిట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీబిసిట్రస్ట్‌కు ఓ దాత 10 లక్షల రూపాయలు విరాళమందించారు. ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 10లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి శనివారం ఉదయం అందజేశారు. ఈ సంస్థ ఇప్పటికే టిటిడికి 20లక్షలు విరాళంగా అందజేసింది.



## ఆకట్టుకున్న 'ఆదిత్యహృదయం' సూర్యాష్టకం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం తిరుమలలో జరిగిన తొలివాహనం సూర్యప్రభవాహన సేవలో టిటిడి తిరుపతి శ్రీవేంకటేశ్వర బాలమందిరంలో చదువుకుంటున్న వందమందికిపైగా విద్యార్థులు ఆలపించిన 'ఆదిత్యహృదయం','సూర్యాష్టకం' సంస్కృతశ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. గతంలోనూ ఏడాదికోసారి జరిగే వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలు,ఇతర ఉత్సవాల్లోనూ బాలమందిరం విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర శ్లోకాలను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. సూర్యుడు సకల రోగనివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధిపొందుతున్నాడు. ఈ ఆదిత్య హృదయం, సూర్యాష్టకమ్‌లో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహ ర్‌రెడ్డి దంపతులు, బోర్డుసభ్యుడు పోకల అశోక్‌కుమార్,టిటిడి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి,సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎప్ఎసిఎఓ బాలాజీ, సిఇనాగేశ్వరరావు,ఆలయ డిప్యూటీ ఇఓరమేష్‌బాబు, బాలమందిరం విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మచిలీపట్టణంలో భారీగా దోపిడీ

# 150కాసుల బంగారం, రూ. లక్ష నగదు చోరీ

**మచిలీపట్టణం,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణంలో రాజుపేట లో భారీ గృహదోపిడి జరిగింది. సుమారు రూ.6లక్షలు విలువ చేసే 150 కాసుల బంగారం, రూ.లక్ష నగదును దొంగలు చోరీ చేసారు. ఈ ఘటనను ఆలస్యంగా గుర్తించారు. మచిలీపట్టణంలోని రాజుపేటలో నివాశముంటున్న పద్మనాభుని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి గృహ ప్రవేశానికి వెళ్ళారు. ఆయన శనివారం ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి దగ్గరకు వేసి ఉన్నట్లు గుర్తించారు. ఇల్లంతా చెల్లాచెదురుగా ఉంది. దాంతో భయంతో ఇంట్లో బీరువాలను చూడగా వాటిలో ఉంచిన 150 కాసుల బంగారు నగలు,రూ.లక్ష నగదు దొంగిలించుకుని వెళ్ళినట్లు గుర్తించారు. ఆ వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జనంరద్దీగా ఉండే ప్రాంతంలో చోరీ జరగడం స్దానికుల్లో భయాందోళనలను కలిగిస్తోంది. పోలీసులు ఈ కేసుకు సంబందించి కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని నేరశోధన చేస్తున్నారు. పాత నేరస్తులపై వారు దృష్టిపెట్టారు.

# పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి

## ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి



**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త :** పట్టాభి ఒక పనికిమాలిన వ్యక్తి. పట్టాబి ఎంతో సేపు ఒకరిపై బురదజల్లే కార్యక్రమం తప్ప ఆయనకు, ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం ఆయన ఉద్దేశ్యం ఈ పనికిమాలిన బోర్డులు, ఛైర్మన్లు అంటున్నారని రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం హయాంలో కుల కార్పొరేషన్‌లు ఇవ్వలేకపోయారు కావున పదవులు అనుభవించే వారందరు ప్రజలు సేవలు చేస్తున్నారని అన్నారు వారి చేసే సేవా కార్యక్రమాలకు అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి పదవులు ఎందుకు పూర్వ టీడీపీ ప్రభుత్వం ఎందుకు కార్పొరేషన్‌లు పెట్టలేకపోయిందని అన్నారు. బావనపాడుపోర్టు, మచిలీపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు, ఎందుకు వారి హయాంలో నిర్మించలేక పోయారని ప్రశ్నిం చారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని ఛైర్మన్లు, డెరెక్టర్లు పెట్టడం జరిగింది. ఇవన్నీ టిడిపి హాయాంలో ఎందుకు చేయలేకపోయారు. ఎదుటివారి మీద బురద జల్లాలి అనేదే పట్టాబి ప్రధాన ఉద్దేశ్యం. ఇన్ని సంవత్సరాలు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు మన ప్రభుత్వ నిర్మించి అక్కడి ప్రజల చిరకాలం కోరిక మన రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుస్తున్నారని అన్నారు.

## సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు




సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమకు అవార్డు బహూకరిస్తున్న దృశ్యం

**తడ, జనవరి 28 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటి పారిశ్రామికవాడలో సిద్ధార్థ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అతిపెద్ద దిగుమతిదారు అవార్డు లభించింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ అవార్డు లభించినట్లు శ్రీసిటి ప్రతినిధులు తెలిపారు. అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం 2023 సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉన్నతాధికారులు ఈ అవార్డును కంపెనీ ఎండి నిశ్చల్‌పాధ్యకి అందజేశారు. ఏడాది కాలంలో సిద్ధార్థ లాజిస్టిక్స్ 1.47 లక్షల కోట్ల దిగుమతులతో పాటు 16293 కోట్ల దిగుమతి సుంకం చెల్లించిందన్నారు. పరిశ్రమ సిబ్బంది అత్యుత్తమ పనితీరు, సమష్టి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కినట్లు నిశ్చల్‌పాధ్య తెలిపారు. ఇది తమకెంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. శ్రీసిటి ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా సిద్ధార్థ లాజిస్టిక్స్ వారికి అభినందనలు తెలిపారు. అతిపెద్ద దిగుమతిదారుతో పాటు దిగుమతి సుంకం చెల్లింపుదారుగాను ర్యాంకు సాధించడం పట్ల శ్రీసిటికి కూడా గర్వకారణంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఫ్రీ ట్రేడ్ మరియు వేర్ హౌసింగ్ జోన్ ఒక అవకాశంగా భావించి సిద్ధార్థ లాజిస్టిక్స్ 2014లో ఇక్కడ తన యూనిట్‌ను ప్రారంభించింది. ఇది వివిధ విదేశీ, స్వదేశీ కంపెనీలకు చెందిన డిఫెన్స్ ఏరోస్పేస్, బంగారు లోహాలు తదితర ఉత్పత్తులకు గిడ్డంగి సదుపాయాలను కల్పిస్తూ కస్టమర్లకు ఎంతో ప్రయోజనకరంగా, లాభదాయకంగా ఉంటూ అభివృద్ధి పురోగమన బాటలో పయనిస్తోంది.

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆటలాడుతోంది. ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. ఈమారు వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్లు, తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కెట్‌లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినపంట అమ్మబోయేసరికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికకౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీయంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగాను, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారతదేశంలో 226.65లక్షల ఎకరాలకు సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోఉన్నా, ఉత్పత్తిలో చాలాదిగువస్థాయిలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం, పాకిస్థాన్ నాల్గవ స్థానంలోఉన్నాయి. భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది. ఈ పరిస్థితుల్లోఅంతర్జాతీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది. అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్‌లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశవాళి విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందు వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగుమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి. అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది. పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్‌లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్ట భూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు, మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది. అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దాని కంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్ల దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది. ఒక బేలుకు 5.50క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

# 'గ్రేటర్' పరీక్ష!

**ఎ.వి.వి ప్రసాద్**

త్రిపుర

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది. 2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికి, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ, అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీయంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రాలలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి.



కమలం

త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం. సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికి, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది. ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి 'జన విశ్వాస్ యాత్ర'కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడేవారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి. ●

# 'ఉరి'కొయ్యపై ఉద్యమకారులు!

**గన్ని మోహన్**

ఇరాన్

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరి శిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి.



ఇరాన్

మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలిపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లికిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్వామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్‌మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్టతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్తంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే. ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు. తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మధనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమా




దాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సిందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి, మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం. సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననంతోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి. ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి. సరైన డ్రైవింగ్ లైసెన్సులతో పాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే. మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహలో ఉన్నారు. కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు. దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఓలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమై ఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే, ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# గుంటూరు వార్త

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, జనవరి 28, ప్రభాతవార్త : అవగాహన సంస్థ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం మన ఆరోగ్యం మన ఆహారంతోనే,ఆహారమే ఔషధం అన్న అంశంపై సభ నిర్వహించబడుతుందని కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు గుంటూరు మెడికల్ కాలేజి ఫార్మకాలజీ ప్రొఫెసర్,హెల్త్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.శంకర్,ప్రముఖ డైటీషియన్ ఆర్.బిక్షపతి ప్రసంగిస్తారన్నారు.

**'సుప్రీంకోర్టు తీర్పులన్నీ భారతీయ భాషల్లో'**

సుప్రీంకోర్టు తీర్పులను అని ్న భారతీయ భాషల్లోకి అనువదింపచేసి అందరికీ అందించే ఘనసంకల్పంతో కక్షిదారులకు స్వాంతన చేకూరుతుందని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ చొరవతో న్యాయమూర్తులు స్థానిక భాషల్లో తీర్పులివ్వాలనే డిమాండ్లు ప్రయత్నం ముందుకు సాగటాన్ని స్వాగతించారు. జస్టిస్ నిర్ణయంలో భాగంగా 1200కు పైగా సుప్రీంజడ్జిమెంట్లను తాజాగా తెలుగుతోపాటు 13భాషల్లో అందుబాటులోనికి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొనా్నను.



శనివారం లాం అర్బన్ పరిధిలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, స్పెషల్‌సెక్రటరీ హౌసింగ్ బిఎం దివాన్ మైడెన్ తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



## యూనివర్సిటీ పురోభివృద్ధికి తోడ్పాటునందించాలి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, జనవరి28, ప్రభాతవార్త: వర్సిటీలో చదువుకున్న విద్యార్థులు వర్సిటీ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని వైస్-ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. సంఘం మొదటి సమావేశం శనివారం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్‌లుగా నిలుస్తారన్నారు. పూర్వ విద్యార్థులందరు వారివారి సంస్థలలో విధులను సక్రమంగా నిర్వహించి సంస్థతో పాటు యూనివర్సిటీకి కూడా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య ఆంజనేయులు కళాశాలకు అనుసంధానంగా ఉండాలన్నారు. మీరు పనిచేసే సంస్థలలో వచ్చే అవకాశాలను కళాశాల విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేయాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య మాట్లాడుతూ వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధిని వివరించారు. పూర్వ విద్యార్థులు తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకుని వాటిద్వారా ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎదగాలన్నారు. కళాశాలలో ఇంకుబేషన్ సెంటర్స్, ఇంటలెక్చువల్ ప్రాపర్టిరైట్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్స్, బిగ్‌డేటా ఎనాలసిస్, శాటిలైట్ డాటా అనాలిసిస్, విఎల్ఎస్ఐ, డస్సాల్ట్ సిస్టమ్స్ అభివృద్ధి గురించి వివరించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, కళాశాల డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డిలు మాట్లాడారు. ఈ సమావేశంలో పూర్వవిద్యార్థుల సంఘం కోఆర్డినేటర్లు ఎండి తౌసిఫ్ అహ్మద్, డా॥సి.హెచ్ పుణ్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధులకు ఉచిత రవాణా సేవలు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, జనవరి28, ప్రభాతవార్త: వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీకి వచ్చే వికలాంగ విద్యార్థులకు, వృద్దులకు సౌకర్యవంతంగా ఉండేలా వర్సిటీ రెండు బ్యాటరీ కారులను (ఎకోఫ్రెండ్లీ) ఏర్పాటుచేసింది. ఈ కారులను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంభించారు. వర్సిటీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఎకోఫ్రెండ్లీ కార్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్లు ఉదయం 10గం. నుంచి వర్సిటీ మెయిన్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. వృద్దులు, వికలాంగులు వర్సిటీలోకి వచ్చేటప్పుడు వాటిని వినియోగించుకోవచ్చు. మెయిన్ గేట్ నుంచి పరిక్షాభవన్, వసతిగృహాలు, దూరవిద్యా కేంద్రం, ప్రిన్సిపాల్స్ కార్యాలయాలు వంటి ప్రాంతాలకు వెళ్ళేందుకు వెసులుబాటు ఉంటుంది. కాగా వర్సిటీలో ఇప్పటికే సాయంత్రం సమయంలో వర్సిటీ నుంచి గుంటూరు, విజయవాడలకు విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యాన్ని వర్సిటీ కల్పించింది. అలాగే విద్యార్థులకు ఆరోగ్యానికి ఆల్కలైన్ వాటర్ సౌకర్యాన్ని నిన్ననే ప్రారంభించింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే యూనివర్సిటీల్లో నాగార్జున యూనివర్సిటీ ముందుంటుందని పలువురు అధికారులు, ఉద్యోగులు వీసి ఆచార్య రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజు అయ్యార్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, ఆచార్య త్రిమూర్తిరావు, ఇంజనీర్ కుమార్‌రాజు, డి.ఇ.ఇలు వెంకటేశ్వరరావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ధరలు పైపైకి!
## లబోదిబో మంటున్న రైతులు

వట్టిచెరుకూరు, జనవరి 28, ప్రభాతవార్త : "దేశానిక వెన్నెముక రైతు" అన్న నానుడి నిజం చేయడానికి కేంద్ర ప్రభుత్వాలు శాయశక్తులా ప్రయతి ్నస్తూ రైతులు సేద్యం చేసే పంట పొలాలకు వాడే యూరియాను తయారు చేసే కంపెనీల ధర కట్టకు రూ.2,715.19ఉండగా,కేంద్ర ప్రభుత్వం రైతులపై భారం పడకుండా రూ.2448.69సబ్సిడీ ఇస్తూ,యూరియా కట్టను రైతులకు రూ.266.50లకే కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.యూరియా కట్టను రైతులకు అమ్మజూపే ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యం గానీ,రైతు భరోసా కేంద్రం అధికారులు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకే రైతుకు 50యూరియా కట్టలు ఇవ్వకూడదన్న నిబంధన అమల్లో ఉంది.ఈ నిబంధనను పట్టించుకోకుండా వట్టిచెరుకూరు మండల వ్యాప్తంగా కొందరు ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యం 25మంది రైతులకు ఒక్కొక్కరికి 50కి పైగా యూరియా కట్టలను అమ్మడం జరిగింది.

--ప్రభుత్వ ఆదేశాల మేరకు 2022నవంబర్ 18న మండల వ్యవసాయ శాఖ అధికారి,పొనూ ్నరు వ్యవసాయ శాఖ అధికారి వచ్చి మండల వ్యాప్తంగా ఫెర్టిలైజర్ షాపులకు,రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళారు.అక్కడ యూరియా కొనుగోలు చేసిన రైతులను చరవాణిల ద్వారా సంప్రదించారు.

--ఒకే రైతుకు 50యూరియా కట్టలు ఇవ్వకూడదన్న కఠిన నిబంధన తెలిసి కూడా నిర్వాహకులు మితిమించి యూరియా కట్టలు అమ్మడం పట్ల సదరు అధికారులు ఫెర్టిలైజర్ షాపులపై ఫైన్ వేయటమా? లైసెన్స్ రద్దుచేయడమా? చేస్తామని అప్పట్లో తెలియజేశారు.అలా చెప్పిన అధికారులు నేటికి సంబంధిత ఫెర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని సంబంధిత శాఖల ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.

ప్రైవేటు ఎరువుల షాపులను నమ్ముకుని అప్పులపాలవ్వాల్సి వస్తుందని రైతులు చెప్పుకుంటున్నారు.కొన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువులు తీసుకోవాలన్నా లోకల్ చోటా మోటా నాయకులు చెప్పే పేర్లకు తప్ప ఇతరులకు ఎరువులు ఇవ్వడం లేదని మండల ప్రజలు తెలుపుతున్నారు. -రూ.266.50లకు యూరియా కట్ట విలువ బిల్లులో మాత్రమే ఉంటుందని,మండలం వ్యాప్తంగా ఫెర్టిలైజర్ షాపుల్లో రూ.320,330,340,350/- వసూళ్లు చేస్తున్నారని రైతులు వాపోయారు.

## ప్రేక్షకుల గుండెల్లో జమున చెరగని ముద్ర

గుంటూరు కల ్చరల్, జనవరి 28, ప్రభాతవార్త : జమున మరణంతో ఒకనాటి మేటి తారలతరం ముగిసినట్లయిందని అనేక సినిమాల్లో అపురూపమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల గుండెల్లో జమున చెరగనిముద్ర వేశారని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జమున సంస్మరణ జరిగింది.కార్యక్రమంలో సంగీత విధ్వాంసుడు గాయకుడు పి.మొగిలి మాట్లాడుతూ రెండు దశాబ్ధాలపాటు వెండితెరను ఏలిన అభినయతార జమున అని అన్నారు. ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ వెండితెరపై విభిన్న పాత్రలు పోషించిన జమున తెలుగు ప్రేక్షకులకు సత్యభామగానే గుర్తుండి పోతున్నారన్నారు. గాయనీగాయకులు డిటి సాయిబాబు,రాజశేఖర్,రామకృష్ణారెడ్డి,తదితరులు జమున నటనను,ఆమె వ్యక్తిత్వాని ్న కొనియాడుతూ నివాళులర్పించారు.

## జగనన్న లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం

### -జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం

గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 28, ప్రభాతవార్త : జగనన్న లేఅవుట్స్‌లో ఇళ్ళనిర్మాణాలు వేగవంతం చేయాలని,లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్స్ ఓపెనింగ్ త్వరగా పూర్తి చేయాలని నగర కమీషనర్ కీరి ్త చేకూరి ఇంజనీరింగ్,హౌసింగ్ అధికారులు,ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు.శనివారం కమీషనర్ పేరేచర్లలోని జగనన్న లే అవుట్‌లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్,హౌసింగ్ అధికారులతో కలసి ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం పై తగు ఆదేశాలు జారీ చేశారు.కమీషనర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్స్‌లో లబ్దిదారులు ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం



చేసుకోవాలని,అందుకు తగిన తోడ్పాటును నగరపాలక సంస్థ నుండి అందిస్తామని తెలిపారు.ప్రతి లబ్దిదారులు బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ చేసుకోవాలని,ఇప్పటికే బ్యాంక్ ప్రతినిధులు అకౌంట్ ఓపెనింగ్‌కు అందుబాటులో ఉన్నారన్నారు.ఎమినిటి కార యదర్శులకు లబ్దిదారుల మ్యాపింగ్,వివరాల సేకరణ,ఆన్‌లైన్ కోసం అడ్మిన్,వెల్ఫేర్,ఎడు ్యకేషన్ కార్యదర్శులు మరియు సచివాలయ వాలంటీర్లు సహకరించాలని స్పష్టంచేశారు.కమీషనర్ లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్కరికి సొంతిళ్ళు ఉండాలనే బృహత్ ఆశయంతో ఇళ్ళ స్థలాల పంపిణీ చేసిందని,అందుకు అనుగుణంగా ఇంటి స్థలం పొందిన లబ్దిదారులు తప్పనిసరిగా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు.ఇళ్ళ నిర్మాణ సమయంలోనే మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పర్యటనలో నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కర్,ఈఈ సుందర్రామిరెడ్డి,డిఈఈ రమేష్‌బాబు,హౌసింగ్ ఈఈ శంకర్రావు,డిఈఈలు,ఏఈలు పాల్గొన్నారు.

## 43 ఏళ్లుగా విద్యాసేవలు ప్రశంసనీయం

### --అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ

గుంటూరు కల్చరల్, జనవరి 28, ప్రభాతవార్త : 43 సంవత్సరాల క్రితం అత్యంత వెనుకబాటు ప్రాంతంలో పేద ప్రజలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు విద్యాబోధన అందించడంతోపాటు వారిని నగరం గర్వించే పౌరులుగా తీర్చిదిద్దిన నవీన పాఠశాల వ్యవస్థాపకులు ఏరువ చిన్నపరెడ్డి కరస్పాండెంట్ చిన్నమ్మ ఎంతైనా అభినందనీయులని



అభ్యుదయ రచయితల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నా రు.శనివారం స్థానిక అమరావతిరోడ్డు నగరాలు నవీన విద్యాసంస్థ 43వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.దీప ప్రజ్వలన చేసిన అనంతరం ముఖ్యఅతిధిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠశాలలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు మానసిక వికాసానికి మంచి పుస్తకాలు చదివే అలవాటు చేయాలని చెప్పారు. పాఠశాల వ్యవస్థాపకులు ఏరువ చిన్నపరెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రులను,విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు చెపా ్పరు.లేబరేటరీ,లైబ్రరీ,విశాలమైన ఇండోర్,ఔట్‌డోర్ క్రీడా ప్రాంగాణాలు ఉన్న ఏకైక పాఠశాల నవీన అని చెప్పారు.గత 10సంవత్సరాలుగా 10వ తరగతి పరీక్షల్లో 95శాతానికి పైగా రిజల్ట్ ్స సాధిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గత ఏడాది 500కి పైగా మారు ్కలు సాధించిన 70మంది విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన వెండి పతకాలు,ప్రశంసాపత్రాలు అతిధుల చేత అందజేశారు.సాంస్క ృతిక కార్యక్రమాలతో బాలబాలికలు సందడి చేశారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ టి.కృష్ణారెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ ఏరువ చిన్నమ్మ,ప్రధానోపాధ్యాయులు వై.నవీన్‌రెడ్డి,డైరెక్టర్లు వై.ఆనందరెడ్డి,మాధవి,సునీత,క్యాంపస్ ఇన్‌చార్జీలు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో స్వామివార్ల కళ్యాణం

గుంటూరు కల్చరల్, జనవరి 28, ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత ఓంకారక్షేత్రంలో శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తనా సంఘం,శ్రీ సిద్దేశ్వరానంద భారతిస్వామి ఆధ్వర్యంలో కార్యదర్శి నంబూరి శ్రీవేంకట నారాయణమూర్తి పర్యవేక్షణలో జనవరి 26నుంచి ఫిబ్రవరి 2వ తేది వరకు శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు-93వ సంఘ వార్షికోత్సవాలు



విశేషంగా నిర్వహిస్తున్న క్రమంలో శనివారం ఉదయం తొలుతగా పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి అభిషేకార్చనలు నిర ్వహించారు.స్వామివార్ల కళ్యాణంలో భాగంగా ఆలయ అర్చకులు బుజ్జి బృందం వేదమంత్రాల నడుమ శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం,శ్రీ సువర్చలా సమేత ఆంజనేయస్వామి వార్ల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.కళ్యాణంలో పాల్గొన్న దంపతుల ముత్యాల తలంబ్రాలతో వేడుకగా కళ్యాణాలను జరిపించారు.అర్చకుల మంత్రపుష్పం,ఆశీర్వాదంతో భక్తులు తీర్థప్రసాదాలను అందుకున్నారు.వార్షికోత్సవాల్లో సాయంత్రం మంచికంటి సత్యవతిచే నిర్వహిస్తున్న శ్రీమద్రామాయణం ప్రవచనంలో భాగంగా శ్రీరాముడు శివధనుస్సు విరవటం,సీతాదేవి శ్రీరాముని వరమాలతో అలంకరించడం వంటి సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ ఉదయం రథసప్తమి సందర్భంగా ప్రాంగణంలోని శ్రీ సూర్యనారాయణ మూర్తికి విశేష పూజలు నిర్వహించారు.



## నేత్రపర్వం... శ్రీ ప్రసన్నాంజనేయుని రథోత్సవం

పిడుగురాళ్ల, జనవరి 28 ప్రభాతవార్తః ఒకరికి ఒకరు.. వారికి మరొకరు.. ఇలా పదులు, వందులు, వేలయ్యారు.. జై ప్రసన్నాంజనేయ అంటూ స్వామి రథాన్ని లాగారు.. అడుగడుగునా పూల వర్షం కురుస్తుండగా వేలాధి మంది జనం స్వామి వారిని దర్శించుకున్నారు.. అత్యంత వైభవోపేతం.. శ్రీ ప్రసన్నాంజనేయుని రథోత్సవం అన్న చందంలా అణువణువునా భక్తి పారవశ్యం తొణికిసలాడింది.. పట్టణంలోని ప్రజాశక్తి నగర్‌లో వేంచేసియున్న శ్రీసువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి 16వ వార్షికోత్సవం సందర్భంగా రథోత్సవం, తిరునాళ్ల మహోత్సవాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. పల్నాడు ప్రాంతం నుంచే కాకా ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వారంతా కలిసి స్వామి రథాన్ని లాగుతుంటే స్వామి వారు భువికి దిగివచ్చారా అనేతంటది భక్తి





పారవశ్యం అందరిలోనూ కనిపించింది. ఉత్సవ మూర్తులు రథంపై వస్తుంటే స్వామి వారిని దర్శించుకోవడమే మహాభాగ్యంగా ప్రజలు పులకించిపోయారు. శ్రీ కోటిలింగ మహా క్షేత్ర పీఠాధిపతులు, భారత ధర్మ దేవత బిరుదాంకితులు శ్రీ శివస్వామి, దేవస్థాన సిద్ధాంతి వంగివరపు వీరబ్రహ్మ, అర్చకులు వేదాంతం రామో ్మహనరావు, అనిల్‌కుమార్ ప్రత్యేక పూజలను జరిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కోలాటం, భజనా కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎస్‌హెచ్‌వో మధుసూదనరావు తన సిబ్బందితో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

**రథోత్సవంలో ప్రముఖులు**

స్వామి వారి రథోత్సవంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కొత్తా వెంకట సుబ్బారావులు స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే దేవస్థాన కమిటి అధ్యక్షుడు కాకుమాను మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి కరాలపాడు సుబ్బారావు, కార్యదర్శి బొలిశెట్టి రామ్మోహనరావు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మారం రామకృష్ణారావు, కొల్లి వెంకటేశ్వర్లు, హనుమంతురావు, సింగరయ్య, విప్పర్ల నాగాచారి తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ నూతి నారాయణ, సత్యనారాయణ, వైవి సురేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎల్ఐసి శివ, కృష్ణ, శ్రీరామమూర్తి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ రక్షణ కవచం



**బాపట్లరూరల్, జనవరి28, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారు రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్‌ను ధరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచం అన్నారు. సేఫ్టీ ఫస్ట్...హెల్మెట్‌మస్ట్ అను నినాదంతో అనేక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లాలో అనేకమంది ద్విచక్రవాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించటం వలన అనేక రోడ్డు ప్రమాదాలకు గురైతే మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ లేకుండా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై అనేక జరిమానాలు విధిస్తున్నా జరిమానాలు కడుతున్నారే కాని హెల్మెట్‌ను కొని ధరించటం లేదన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించి ప్రయాణించినప్పుడు అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరగకుండా కొద్దిపాటి గాయాలతో బయటపడతారన్నారు. హెల్మెట్ ధరించటం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దుమ్ముధూళి, ఎండనుంచి రక్షణ, ప్రాణహాని లేకుండా ప్రయాణం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్‌ను విధిగా ధరించి ప్రయాణం చేయాలన్నారు.

## టెస్ట్‌యువర్‌చైల్డ్ కార్యక్రమం



**రేపల్లె, జనవరి28, ప్రభాతవార్త :** స్థానిక భాష్యం పాఠశాల్లో టెస్ట్ యువర్ చైల్డ్ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొని ఆనందం వ్యక్తం చేశారని పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక భాష్యం పాఠశాల్లో ప్రైమరీ, ఎల్‌కెజి విద్యార్థులకు టెస్ట్‌యువర్‌చైల్డ్ కార్యక్రమంలో భాగంగా వారు విద్యను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మిప్రసన్న, జోనల్ అధికారి హృదయరాజు, సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసమే సచివాలయ వ్యవస్థ



**రేపల్లె, జనవరి28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని 8,10 వార్డులలో నూతనంగా నిర్మించి సచివాలయ భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రానున్న ఎన్నికల్లో వైసిపికి మరళా పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు ర్యాలీలు చేసినా, పాదయాత్రలు చేసినా పొర్లుదండాలు పెట్టినా టిడిపి అధికారంలోకి రావడం కల్లేనని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగానుబ్బారావు, వైస్ చైర్మన్లు జి. ప్రశాంతికుమార్, టిడిపి గుప్త, పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి శంకర్, బేతపూడి కోటేశ్వరరావు, చదలవాడ శ్రీనివాసరావు, కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొసలిపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

**కొల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని మొసలిపాడులో ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని మొసలిపాడు సర్పంచ్ కట్టుపల్లి అనిత సోమయ్య తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభసభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, జడ్‌పి చైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా, వైసిపి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు తదితరులు పాల్గొంటారన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సహృదయ ఫౌండేషన్ భరోసా

**కొల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని తోకలవానిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో గత బుధవారం ఇటుకరాయి వలస కూలీల పూరి గుడిసెలు అగ్నిప్రమాదంలో దగ్ధమవ్వగా వారికి సహృదయ ఫౌండేషన్ సహకారంతో వంటపాత్రలు, బియ్యం, నిత్యావసర సరుకులు, పంపిణీ చేయటం జరిగింది. అలాగే వెల్లటూరు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో కూరగాయ లు పంపిణీ చేయటం జరిగింది. ముఖ్యఅతిథులుగా



బాపట్ల జిల్లా ఇంచార్జి లేబర్ కమిషనర్ డి శివప్రసాద్, మండల తహశీల్దార్ ఎ శ్రీనివాసరావు, తోకలవానిపాలెం, పోతార్లంక గ్రామ సర్పంచ్‌లు టి కృష్ణమోహన్, పి రంగారావు, సిపిఎం పార్టీ కొల్లూరు, భట్టిప్రోలు మండల కార్యదర్శి టి సురేష్, జి సుధాకర్, సహృదయ ఫౌండేషన్ ప్రతినిధులు కానుగంటి రామకృష్ణ, విజయలక్ష్మీ, ఇటుకరాయి యజమానులు కృష్ణారెడ్డి, పరంధామరెడ్డిలు తదితరులున్నారు. ఈ సందర్భంగా బాపట్లజిల్లా లేబర్ ఇన్‌చార్జి కమిషనర్ డి శివప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మానవతాదృక్పదంతో ఎక్కడో అమెరికాలో ఉండి సొంత రాష్ట్రప్రజలను ఆదుకోవాలనే ఆలోచనలతో ఇటువంటి కార్యక్రమాలు చేయటం శుభపరిణామన్నారు.


## మంచి దస్తూరితో మంచి మార్కులు

**- నియోజకవర్గ వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**



**పొన్నూరు, జనవరి 28, ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి దస్తూరిని అలవాటు చేసుకొంటే మంచి మార్కులు సాధించవచ్చని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. నిడుబ్రోలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ అవ్స యాన్ (ప్రథమస్థానం), అజిత్‌బాబు(తృతీయస్థానం) ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాలో మేటి విద్యార్థులుగా నిలిచారు. వీరిని శనివారం పాఠశాలలో జక్కాతోపాటు పలువురు అభినందించారు. వీరి హ్యాండ్ రైటింగ్‌కు కారణమైన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.వసుంధరాదేవి, బొద్దులూరి రంగారావు, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, రవిబాబు, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుని అరెస్టు



**పొన్నూరు, జనవరి 28, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో నింతుడిని అరెస్టు చేసినట్లు చేబ్రోలు ఎస్సై కె.ఆనంద్ చెప్పారు. చేబ్రోలు మండలం వీరానాయకుని పాలెం గ్రామానికి చెందిన తోట సాంబయ్యపై అదే గ్రామానికి చెందిన తోట గోపీనాథ్ పాత కక్షల నేపథ్యంలో వీరానాయకునిపాలెం సపోటా తోటల దగ్గర కత్తితో దాడి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గాయపడిన తోట సాంబయ్యను చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యశాలలో సాంబయ్య చికిత్స పొందుతున్నాడు. నిందితుడిని గాలించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలించారు. ఈ నెల 27వ తేదీన వడ్లమూడి అడ్డరోడ్డు వద్ద ముద్దాయిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తి స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి రిమాండ్ విధించింది.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల



వైద్యకళాశాల, వైద్యశాల నిర్మాన మ్యాప్‌నుపరిశీలిస్తున్న కోనా రఘుపతి

# మెడికల్ కళాశాల నిర్మాణంతో బాపట్ల ముఖచిత్రం మారుతుంది

**బాపట్ల, జనవరి28, ప్రభాతవార్త :** బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కోనా కుటుంబంతోనే ముడిపడి ఉంది. నాడు మాజి మంత్రి, డిసిసి అధ్యక్షులు, మాజి గవర్నర్ కోనా ప్రభాకరరావు బాపట్ల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. బాపట్లకు సాగునీరు, తాగునీరు సంవృద్ధిగా ఏర్పాటు చేసిన ఘనత కూడా కోనా ప్రభాకరరావుదే, ప్రస్తుతం కాలంలో కూడా బాపట్లపట్టణ ప్రజలు మంచినీటి కోరత లేకుండా ప్రజల దాహార్తినీ తీరుస్తుందంటే అనాటి కోనా ప్రభాకరరావు ముందు చూపే దీనికి కారణం, అనాడే బాపట్లను రాష్ట్రంలో

**-ఏప్రియల్ రెండవ వారంలో వైద్యశాల మొదటి శ్లాబ్ పూర్తి**

**-తండ్రి కాలంలో ఇంజనీరింగ్.....తనయుడు కాలంలో జిల్లా కేంద్రంతో పాటు మెడికల్ కళాశాల**

**- కోనా కుటుంబంతోనే బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి-వైద్య కళాశాలకు అర్ధిక అనుమతులు అన్ని పూర్తి**

మంచి గుర్తింపు తీసుకురావడమే కాకుండా బాపట్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నల్లమడ జిల్లాకు ప్రతిపాధనలు రూపొందించిన వ్యక్తి కోనా ప్రభకారరావు, అదే విధంగా బాపట్లను విద్యారంగా తీర్చిదిద్దాలనే తలంపుతో గత 40 సంవత్సరాల క్రితమే బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు రూపకల్పన చేసిన పక్కనే ఉన్న చీరాలకు వెళ్ళాల్సిన ఇంజనీరింగ్ కళాశాలను బాపట్లకు కేటాయించే విధంగా కృషి చేసి విజయం సాధించిన వ్యక్తి ప్రభాకరరావు, తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన వారసత్వాన్ని పునికిపుచ్చుకుని తనయుడు కోనా రఘుపతి బాపట్లను ప్రస్తుత కాలానుగుణంగా అభివృద్ధి చేస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. తండ్రి ఆశయాలను నేరవేర్చటం కొద్దిమందికే సాధ్యం అటువంటి తండ్రి ఆశాయాలతో పాటు మరోన్నో సంక్షేమ కార్యక్రమాలను బాపట్ల ప్రజలకు అందిస్తున్న కోనా రఘుపతిని బాపట్ల ప్రజలుఎప్పటికి మర్చిపోలేరు. బాపట్ల వాసుల చిరకాల కోరిక నల్లమడ జిల్లా అటువంటి కోరికను కోనా రఘుపతి తన అంకిఠిత దీక్షతో బాపట్ల జిల్లాను సాధించారు. అదే విధంగా బాపట్ల ప్రజలకు జిల్లా కేంద్రంతో పాటుగా 500 పడలక వైద్యశాలను, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల ఏర్పాటులో కోనా రఘుపతి కృషి చెప్పనలవికానిది. ఈ మెడికల్ కళాశాల మంజూరు అయినప్పటినుంచి కోనా రఘుపతి ఎంపిక చేసిన స్థలం కళాశాల నిర్మాణానికి పనికిరాదని, అసలు మెడికల్ కళాశాల నిర్మాణమే జరగదని, మరికొందరు అక్కడ కళాశాలను నిర్మించడానికి వీలులేదని అనేక పిర్యాదులు చేసినప్పటికి అనుకన్న లక్ష్యాన్ని చేరుకొవడంలో వెనకడుగువేయని కోనా తన కార్యరూపాన్ని చేతల రూపంలో చూపించి కళాశాల నిర్మాణానికి శంఖుస్ధాపన చేసి వారి నోర్లు మూయించాడు. అదే విధంగా బాపట్ల పట్టణాన్ని తన అలోచనా విధానం, ముందుచూపుతో జిల్లా కేంద్రానికి అనుగుణంగా సరా ్వంగ సుందరంగా రోబోయే తరాల వారికి కూడా ఎటువంటి ఇబ్బ ందులు లేకుండా తన దూరదృష్టితో రోడ్ల విస్తరణ చేసి సుందరంగా తీర్చిదిద్దారు.

**వైద్యశాల నిర్మాణంతో 8లక్షల మందికి ఉపయోగకరం:**

బాపట్ల జమ్ములపాలెం రహదారిలో బాపట్ల పట్టణానికి చేరువలో నూతంగా నిర్మిస్తున్న 500 పడకల వైద్యశాల, వైద్యకళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిదిలోని సుమారు 8 లక్షల మందికి మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ వైద్యానికి గుంటూరుకు వెళ్ళాల్సి పరిస్ధితినుంచి మన ప్రాంతంలోనే వైద్యం అందుతుంది. కళాశాల ఏర్పాటు చేయడం వలన బాపట్ల ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలతో పాటు కార్పోరేట్ వైద్యసేవలు కూడా అందుబాటులోకి వస్తాయి. వైద్యకళాశాలకు రూపాయి ఖర్చులేకుండా 57 ఏకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి నిర్మాణానికి శంఖుస్ధాపన చేశారు. అన్ని అండ్డంకులకు ఎదురోడ్డి బాపట్ల మెడికల్ కళాశాల, వైద్యశాల నిర్మానానికి మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి దంపతులు నిరా ్మణ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంబించటం శుభపరిణామం.

**వైద్యకళాశాల, వైద్యశాల నిర్మాణా పనులను ప్రారంబించిన కోనా రఘుపతి:**

బాపట్ల పట్టణం ప్రాంతంలో రూ. 510 కోట్లతో 57 ఏకరాల్లో నిర్మిస్తున్న 500 పడకల వైద్యశాలకు, అదేవిధంగా వైద్యకళాశాల, నర్సింగ్ కళాశాలకు శనివారం మాజి డిప్యూటీ స్పీకర్, శాసన



మెడికల్ కళాశాల నిర్మాణ పనులకు ప్రత్యేక పజలు నిర్వహిస్తున్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి దంపతులు

సభ్యులు కోనా రఘుపతి, రమాదేవి దంపతులు పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ వైద ్యకళాశాల నిర్మాణం జరగదని కొంతమంది పనిగట్టుకుని పుకార్లు చేసిన వారికి ఈ నిర్మాణ పనుల ప్రారంభ పూజే సమాధానమన్నారు. బాపట్ల జిల్లా అయితే బాపట్లకు మంచి పెద్ద వైద్యశాల వస్తుందని బావించానని కాని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాతో పాటు 500 పడకలవైద్యశాల, మెడికల్ కళాశాలకు అనుమతినిచ్చినందుకు వైఎస్ జగన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ వైద్యకళాశాల పూర్తయితే ప్రజలందరికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఏ ప్రియల్ రెండవ వారంలోపు వైద్యశాలకు సంబందించి మొదటి శ్లాబు పూర్తవుతుందన్నారు. వైద్యశాల నిరా ్మణానికి అన్ని ఆర్ధిక అనుమతులు పూర్తయ్యాయన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ పాలసీ అన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ తన అలోచనా విధానంతో మరింత ముందుకు వెళ్ళి రాష్ట్ర ంలో 26 మెడికల్ కళాశాలలకు అనుమతినిచ్చారన్నారు. అన్ని ఒకే సారి ప్రారంబిచటం కుదరదనే ఉద్ధేశ ్యంతో విడతలవారిగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లాలో వైద్యకళాశాల నిర్మాణానికి నాబార్డు నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తాను బాపట్ల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చేందాలని అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నానే కాని నాకే లబ్ధి చేకూరాలని, నాకే పేరు రావాలనే ఉద్ధేశ్యంతో కాదన్నారు. భావన్నారాయణస్వామి అశ్సీస్సులతో, నియోజకవర్గ ప్రజల అభిమానంతో అభివృద్ధి కార ్యక్రమాలను నిరంతరాయంగా చెపడుతున్నానన్నారు. వైద్యకళాశాల నిర్మాణ పనుల పారంబంతో మనం పెద్ద అడుగు వేశామన్నారు. దీంతో బాపట్ల ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఈ నిర్మాణ పూజా కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, కర్లపాలెం మండలాధ్యక్షులు సీతారామిరెడ్డి, ఎంపిడివో రాధాకృష్ణ, పట్టణ విద్యుత్‌శాఖ ఏఈ పెరుగు శ్రీనివాసరావు, పట్టణ సిఐ కృష్ణయ ్య, నాయకులు దగ్గుమల్లి జోసఫ్ కేనడీ, పెరికల జోసఫ్, మాల్యాద్రి, అబ్జల్, నర్రా వెంకటరావు, మూలపాలెం సర ్పంచ్ బోలిమేర అనీల్‌కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భాండాగారం కత్తి గ్రంథాలయం



**పొన్నూరు, జనవరి 28, ప్రభాతవార్త:** డాక్టర్ కత్తి పద్మారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ భారతదేశంలోనే అతి పెద్దదని ఏపి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం డాక్టర్ కత్తి పద్మారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లుంబినీవనంలోని కత్తి పద్మారావు గ్రంథాలయాన్ని పరిశీలించారు. డాక్టర్ కత్తి పద్మారావు ఏర్పాటు చేసిన గ్రంథాలయం పెద్ద విజ్ఞాన భాంఢాగారమన్నారు. ఈ గ్రంథాలయం ఎంతో మందికి విజ్ఞానాన్ని అందిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. విజ్ఞానాన్ని సముపార్జించాలనుకొన్నవారికి ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు కూడా ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని సఫలీకృతులు కావచ్చన్నారు. గ్రంథాలయంలో ఎంత విలువైన గ్రంథాయాలు ఉన్నాయో అదే విధంగా డాక్టర్ కత్తి పద్మారావుతో గడిపిన క్షణాలు కూడా విలువైనవన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు ప్రసంగాలు విజ్ఞానదాయకాలన్నారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు మాట్లాడుతూ ఈ గ్రంథాలయాన్ని ఎంతో మంది ఉపయోగించుకొని వారి వారి లక్ష్యాలను చేరుకొన్నారన్నారు. లక్ష్యాలను చేరుకొన్నవారు వచ్చి ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగపడిందని, ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని వారు చెప్పినప్పుడు నాకు చాలా ఆనందం, సంతోషం కలుగుతుందన్నారు. నిరంతరం గ్రంథ పఠనం ద్వారా పరిపూర్ణమైన జ్ఞానాన్ని సంపాదించవచ్చని చెప్పారు. కొమ్మినేని శ్రీనివాసరావుకు డాక్టర్ కత్తి పద్మారావు పుస్తకాన్ని బహూకరించారు.

## భక్తిశ్రద్ధలతో కలశ శోభాయాత్రం



**పొన్నూరు, జనవరి 28, ప్రభాతవార్త:** జై బోలో గాయత్రీ మాతాకీ.....జై బోలో గాయత్రీమాతాకీ.....జై బోలో భారత్ మాతాకీ...జై బోలో భారతమాతాకీ జై అనే నినాదాలతో శనివారం స్వర్ణపురి పట్టణ పురవీధులు మార్మోగిపోయాయి. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో గాయత్రీ పరివార్, పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే 21వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున కలశ శోభాయాత్ర నిర్వహించారు. దేవాలయం ప్రాంగణం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీబొమ్మసెంటర్, కూరగాయల మార్కెట్, ఐలాండ్‌సెంటర్, రేపల్లె బస్టాండ్ సెంటర్ మీదుగా ఎస్సీపీపీ రోడ్డు గుండా దేవాలయం వరకు సాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాయత్రీ మాత అనుగ్రహం పొందారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వినియోగంతోపాటు పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం 2400దీపాలతో గాయత్రీ దీప మహాయజ్ఞం నిర్వహించారు. గాయత్రీ పరివార్ పొన్నూరుశాఖ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## అశ్వ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు



**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :** స్థానిక వైకుంఠపురం దేవస్థానంలో శనివారం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారు రథసప్తమి సందర్భంగా దేవస్థానం ఏర్పాటు చేసిన అశ్వవాహన రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారని దర్శించుకునేందుకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## యువగళంపై పాటల సీడీలను ఆవిష్కరించిన చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేపథ్యంలో కృష్ణాయపాలెం టిడిపి నాయకులు అవల రవికిరణ్




సహకారంతో పాటల సిడిని టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నందం అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, ఆకుల జయసత్య, కాంద్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుని సూర్యప్రభ వాహనం

**-కైంకర్యపరులుగా గంజి రవీంద్రనాథ్ గంజి చిరంజీవి**



**మంగళగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలో వెంచేసి యున్న శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి దేవస్థానంలో శనివారం రథసప్తమి సందర్భంగా మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో స్వామివారు సప్త వాహనాలపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటి వాహనం సూర్యప్రభ వాహనంపై స్వామివారు పూజలు అందుకున్నారు. ఈ వాహనానికి కైంకర్యపరులుగా గంజి రవీంద్రనాథ్ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి రాధ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహాస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

## ఆలయం తొలగింపు హేయమైన చర్య

**తాడేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని కాళీమాత ఆలయం కూల్చివేతకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల సొంత ప్రయోజనం కోసం పూనుకోవడం హేయమైన చర్య అని బిజేపి నేతలు విమర్శించారు. ఈ మేరకు మంగళగిరి నగరంలోని కాళీమాత ఆలయాన్ని శనివారం జిల్లా బిజేపి అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణతో పాటు జిల్లా, స్థానిక నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ కేవలం నగరపాలక సంస్థలో పనిచేసే ఓ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధి ఇలాంటి పనులను మానుకోవాలని హిందూ మతంను కాకుండా ఇతర మతాలకు ప్రాధాన్యత ఇచ్చేలా వారి ప్రవర్తన ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బుల్‌డోజర్‌లు తీసుకొని వస్తే ముందుగా తమపై నుంచి పోవాలంటూ స్పష్టం చేశారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

## పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చిన ఉప విద్యాశాఖాధికారి

**చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త:** పసుమర్రు శ్రీ మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి వివెంకటేశ్వర రావు శనివారం విచారణ నిమిత్తం వచ్చారు. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసిన శ్రీమతి పి జ్ఞాన ప్రసూన విషయంలో విచారణ చేయటం జరిగిందని, ఆమె సస్పెండ్ అయి తిరిగి రేపల్లె మండలంలోని పిరాట్ లంకలో పునర్నియమకం అయినట్లు తెలిసింద న్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని తిని సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పచ్చ దనంగా ఉందని మెచ్చుకొని ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. అనంతరం ఉపవిద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావును ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ షేక్ మమహ్మద్ యాసిన్, ఎస్వి అప్పారావు, డి పద్మావతి, శంకర్రావు, జి అనసూయ, ఆర్ వెంకటేశ్వర్లు, ఏసన్ననాయక్, చాగంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వృషభ రాజముల పోటీలు

### - హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రముఖులు

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** వృషభ రాజముల పోటీలు జాతీయస్థాయిలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను శనివారం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. జాతీయస్థాయిలో వృషభ రాజముల పోటీలు నిర్వహించడం సంతోషమన్నారు. జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పోటీలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా



వృషభ రాజముల పోటీలలో పాల్గొన్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పట్టణ ప్రముఖులు, పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం, విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉన్నాయన్నారు. వేలాది మంది అన్నదాతలు ఈ పోటీలను తిలకించేందుకు రావడం, అదే విధంగా వివిధ రాష్ట్రాల నుండి వృషభ రాజములు పదుల సంఖ్యలో పోటీలకు రావడం ఎంతో సంతోషమన్నారు. అన్నదాతలకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పోటీలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, కమిటీ సభ్యులను అభినందించారు. సబ్ జూనియర్స్ విభాగంలో తాడేపల్లికి చెందిన త్రిషఘ్నరెడ్డి, జశ్వతారెడ్డి ఎద్దుల జతలు, గుంటూరుకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు, పెనమలూరుకు చెందిన దార్మిక్‌రామ్ చౌదరి, బాపట్లకు చెందిన పి.వీరాస్వామి చౌదరి, పర్చూరుకు చెందిన శిరీష, కుమార్‌స్వామి ఎడ్ల జతలు, పాపాయపాలెంకు చెందిన ఎం.అచ్చిరెడ్డి, పురుషోత్తమపట్నంకు చెందిన హైమావతి, లింగారావుపాలెంకు చెందిన ఫణీంద్రయాదవ్ ఎడ్ల జతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగు, ఐదు, ఆరు, ఏడవ స్థానాలలో గెలుపొందాయి.

## రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**వినుకొండ,జనవరి28,ప్రభాతవార్త:** మండలంలోని విఠంరాజుల్లి వద్ద గల సాయి బృందావనంలో రథసప్తమి సందర్భంగా హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యహోమం, సూర్య భగవానుని పూజ తదితర పూజలు చేసి రథసప్తమి విశిష్టతను భక్తులకు వివరించారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రాక ఏర్పాట్లు పరిశీలిన

**వినుకొండ,జనవరి28,ప్రభాతవార్త:** ఈ నెల 30న వినుకొండకు ముఖ్యమంత్రి రాక సందర్భంగా సభాస్థలిని, హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని జిల్లా వైకాపా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా, ఎమ్మెల్సీ తులసిరాం, జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



## వినుకొండ రేంజ్ కార్యాలయం నందు ఫారెస్ట్ ప్రొటెక్షన్ సమావేశం

**వినుకొండ,జనవరి28,ప్రభాతవార్త:** వినుకొండ రేంజ్ కార్యాలయం నందు ఫారెస్టు ప్రొటెక్షన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 2022-23 ఏడాదిలో వినుకొండ రేంజ్ పరిధిలో నిర్వహించిన పనులు చర్చించారు. ఫారెస్టు ప్రొటెక్షన్‌కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. సమావేశంలో పల్నాడు జిల్లా అటవీశాఖాధికారి ఎన్. రామచంద్రరావు, గుంటూరు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ అటవీశాఖాధికారి పి. మారుతీప్రసాదరావు, గుంటూరు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ అటవీక్షేత్రాధికారి ఎస్. హరి, వినుకొండ రేంజ్ అధికారి సయ్యద్ హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్ర అట్టర్‌ఫ్లాప్

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :**

లోకేష్ పాదయాత్ర అట్టర్‌ఫ్లాప్‌అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాదయాత్ర తీరు చూస్తే ఇదే స్పష్టమవుతుందన్నారు. తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. కనీస జ్ఞానం లేకుండా లోకేష్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుభాష సైతం సక్రమంగా మాట్లాడలేని వ్యక్తి తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. చంద్రబాబు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని పాదయాత్ర చేయిస్తున్నారన్నారు. పాదయాత్ర చేసిన ప్రతి ఒక్కరూ సిఎం కాలేరని తెలిపారు. జీవో నెంబర్ అని పలకాల్సిన మాటను జియో నెంబర్ అని మాట్లాడటాన్ని బట్టే ఆయనకు ఎటువంటి అవగాహన ఉందో అర్థమవుతుందన్నారు. లోకేష్ రాజకీయాలకు పనికిరాడని ఎప్పుడో స్పష్టమైందన్నారు. పాదయాత్ర దేని కోసం చేస్తున్నారో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. సంక్షేమ పథకాలను ఆపి వేయాలని పాదయాత్ర చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఏ ప్రయోజనం కోసం పాదయాత్ర చేస్తున్నారో కూడా తెలియని అయోమయం మాలోకంగా నారా లోకేష్ ఉన్నారని, ప్రతిపక్షంగా విలువైన సూచనలు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు.



## వేదా హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :**

వేదా హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. డాక్టర్ పి.వి.నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కార్డియాలజీ క్యాంప్‌ను 29వతేదీ ఆదివారం ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అపోలో హాస్పటల్ కార్డియాలజీ విభాగం నందు డాక్టర్ నరేష్‌కుమార్ వైద్యసేవలు అందిస్తున్నారని తెలియజేశారు. దీర్ఘకాలిక గుండె సమస్యలు, పుట్టుకతో వచ్చిన గుండె సమస్యల పరిష్కారానికి సంప్రదించాలన్నారు. రోగులకు ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్డియాలజీ కన్సల్టేషన్‌తో పాటు ఇసిజి, 2డిఎకో ఉచితంగా అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## లోకేష్‌బాబుతో పాదయాత్రలో పాల్గొన్న జీ.వీ

**వినుకొండ,జనవరి28,ప్రభాతవార్త:**

పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో శనివారం పాల్గొన్నారు. అలాగే పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పల్నాడు, వినుకొండ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైకాపా అరాచక పాలనకు యువగళం పాదయాత్ర అంతం పలుకుతుందని జీ.వీ అన్నారు. ప్రజల ఆశీస్సులు తెదేపాకు మెండుగా ఉన్నాయన్నారు.



## రైతులకు మెరుగైన సేవలందించాలి

### జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సాయిమార్కొండారెడ్డి

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః** రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని రాయవరం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రాన్ని మాచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డితో కలిసి పరిశీలించారు. రైతులకు అందుతున్న సేవలపై తెలుసుకున్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటల్లో వచ్చే చీడ, పీడల నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరలీల, ఏవో లక్ష్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## ఉచిత వాస్క్యులార్ వైద్య శిబిరం

**దాచేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:** నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్క్యులర్ హస్పటల్ బృందం వారిచే ఉచిత వాస్క్యులార్ వైద్య శిబిరం ఏర్పాటు చేయుచున్నట్లు హస్పటల్ నిర్వాహకలు తెలిపారు. ఈ శిబిరంలో నరాలు వుబ్బుట,నొప్పి రావటం,రక్తనాళాలు కనిపించడం,నయంకాని పుండ్లు వంటి లక్షణాలకు సంబంధించిన వారు ఉచితంగా కన్సోలేషన్‌తో పాటు 4500 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీద్వారా ఉచితంగా చేయబడునని నిర్వాహకులు తెలిపారు. కావున మండలంలోని పై సమస్యలతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలని కోరారు.

## టిడ్కో లబ్దిదారులకు కేటాయించిన గృహాలలో వెంటనే నివాసం ఉండండి

**చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త:** టిడ్కో లబ్దిదారులు వారికి కేటాయించిన గృహాలలో వెంటనే నివాసం ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలియచేసిన ఆదేశాలను లబ్దిదారులకు శనివారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో లబ్దిదారులకు వివరించారు. టిడ్కో గృహాలకు కావలసిన అన్ని వసతులను విద్యుత్ సరఫరా, మంచినీటి వసతి వెంటనే ఎర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఛైర్మన్ తెలిపారు. కావున లబ్దిదారులంతా మిగితా వారికి కూడా ఈ సమాచారం అందించి వీలైనంత తొందరగా ఆ గృహాలలో నివాసం ఉండే విధంగా తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ అధికారులు, మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నోడల్ అధికారి సంజీవరావుకు సత్కారం

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** నవోదయ ఉత్తమ నోడల్ అధికారి సంజీవరావును శనివారం మదర్‌థెరిస్సా ఆదరణ సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ ఆయనకు ప్రశంసాపత్రం, అవార్డును అందజేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా చిలకా జాన్సన్ మాట్లాడుతూ ఆర్ధికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతుల వారికి చేయూతనందిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో సలహాదారులు ఈశ్వరరావు, రమణయ్య, ఏలయ్య, మహేష్, ప్రతాప్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః** ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని మాచర్ల రూరల్ సీఐ సమివుల్లా సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం మాచర్ల పట్టణంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు ఆయన పలు సూచనలు చేశారు. వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను డ్రైవర్లు విధిగా తమ వెంట ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లు తప ్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అతివేగంగా వాహనాలను నడపవద్దని సూచించారు. ఈసందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



## రోడ్ భద్రతా వారోత్సవాలపై అవగాహన

**చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త:** పట్టణంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తదితర అంశాలపై రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు ఆద్వర్యంలో ప్రదర్శన నిర్వహిం చారు. శనివారం పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్‌నుండి సబ్ రిజిష్టర్ ఆఫీస్ వరకు ఈ ర్యాలిని నిర్వహించారు. ఈ ర్యాలీలో ట్రాఫిక్ ఎస్ఐ లోకేశ్వరరావు, ఎస్ఐ మోహన్, తదిదతర ట్రాఫిక్ ఎఎస్ఐ ప్రసాద్, పోలీసులు పాల్గొని వాహనదారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన పార్కింగ్ స్థలాలలోనే తమ వాహనాలు పార్కింగ్ చేసుకోవాలన్నారు. వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, బండి సీబుక్ తప్పనిసరిగా కలిగిఉండాలన్నారు. అదేవిధంగా బండి నడిపేటప్పుడు కారులో ప్రయాణించేవారు, డ్రైవర్ విధిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, మోటారు వాహన దారులు హెల్మెట్ ధరించి నడపాలన్నారు. ప్రమాదాలు జరగకముందే తగు జాగ్రత్తలు తీసుకోవటం మంచిదన్నారు. పట్టణంలో ఆటోడ్రైవర్లు తమ ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపగూడదని, వారికి కేటాయించిన స్థలాలలోనే ఆటోలు పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురప్రజలు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





## న్యాయవాది శేషయ్యకు నోటరీ పొడిగింపు

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది జూపల్లి శేషయ్యకు రెండవ సారి నోటరీని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా స్థానిక కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నట్లు తెలిపారు. 2012లో మొదటి సారిగా ప్రభుత్వం నోటరీ చేసుకునే అవకాశం ఇచ్చిందన్నారు. రెండవసారి దరఖాస్తు చేసుకోగా ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్‌కు కృతజ్ఞతలను న్యాయవాది శేషయ్య తెలియజేశారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః** మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన శనివారం పట్టణంలోని శివప్రియనగర్‌లో గల మండల ప్రాథమిక పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు తన తండ్రి బాలవెంకయ్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కలివెల కిషోర్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, కిరీటిరెడ్డి, నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లి మాజీ సర్పంచ్ శాస్త్రీకి ఘన నివాళి

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రీకి శనివారం ఘనంగా నివాళులర్పించారు. రాజకీయ పార్టీల నాయకులు, ఆయన కుటుంబసభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ తన వైద్యం ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందించేవారని తెలిపారు. పేద ప్రజలకు అనేక కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. సిపిఐ జిల్లా నాయకులు నరిశేటి వేణుగోపాల్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ సయ్యద్ పెద్ద కరిముల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్‌బాషా, ఏపిపిలు బి.నరసింహారావు, ప్రసాద్‌నాయక్, న్యాయవాదులు వెంకటకోటయ్య, శివ నాగేశ్వరరావు, మణిబాబు, శ్రీనివాస్, ధరణి, విమల, మహేష్, పురుషోత్తం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఒ

**దుర్గి, జనవరి 28, ప్రభాతవార్త :** ధర్మవరం సచివాలయాన్ని మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి గౌసియాబేగం శనివారం తనిఖీ చేశారు. వివిధ శాఖల రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తానని, ధరఖాస్తుదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఎవో శివ ప్రసాద్ ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**నాదెండ్ల,జనవరి28,ప్రభాతవార్త** మండల కేంద్రమై నాదెండ్లలో మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి తలతోటి రాణి అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్యఅతిధులుగా జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్, తహసిల్దార్ ఎవి రమణలు పాల్గొని మండంలోని వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సర్పంచులు, మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ఆర్ భీమా చెక్కు పంపిణీ

**దుర్గి, జనవరి 28, ప్రభాతవార్త :**

వైయస్ఆర్ భీమా చెక్కును మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం పంపిణీ చేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన ఎ ర్రం అనూష ఇటీవల మృతి చెందారు. కుటుంబ సభ్యులకు వైయస్ఆర్ భీమా క్రింద మంజూరైన లక్ష రూపాయల చెకు ను కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగవరపు లక్ష్మీవెంకటరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన

**నరసరావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా వారోత్సవాలపై శనివారం పలు కళాశాలలో సి.ఐ.అశోక్‌కుమార్, ఎస్.ఐ.వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో సి.ఐ.అశోక్‌కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సందర్భంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపే వారు తప్పక లైసెన్స్, వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా వాహనాలను ఇచ్చి రోడ్లపైకి పంపితే అట్టి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.నిమ్మకూరి వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్‌ఇయర్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జయకృష్ణ శనివారం వివరాలను తెలియజేశారు. టాప్ అకాడమి ప్రతినిధులు బి.ఎస్.నవీన్‌కుమార్, భరత్ విద్యార్థులకు మూడు దశల్లో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కళాశాల ఛైర్మన్ అల్లూరి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ అట్లూరి శాంతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జయకృష్ణ తదితరులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# అభివృద్ధి అంటే సంపదను పంచడం కాదు పెంచడం

**: ప్రజా సంఘాల ఐక్యవేదిక**

**నరసరావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :** అభివృద్ధి అంటే సంపదను పంచడం కాదని పెంచడమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం ప్రజా సంఘాల నాయకులు చిలకా చంద్రశేఖర్, గోదా జాన్‌పాల్, షేక్.మస్తాన్‌వలి, నల్లపాటి రామారావు, వై.వెంకటేశ్వర రావు, షేక్.మౌలాలి, షేక్.అద్రూఫ్, పులిమి రామిరెడ్డి, వెంకటస్వామి, కంభ్రాతి సాంబయ్య, ఏడుకొండలు, సత్యం, కాసా రాంబాబు, ఎస్.కె.జిలానీమాలిక్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. చాకిరాటమిట్టపై ఉన్న రజక సంఘం కార్యాలయాన్ని ఆక్రమించుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అంజుమాన్ కమిటీ నిర్వహణ సక్రమంగా ఉండాలంటే హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మార్కెట్ వద్ద ఏళ్ళ తరబడి ఉన్న వారిని ఖాళీ చేయించి స్థలాన్ని ఆక్రమిస్తున్నారని తెలిపారు. స్థానిక బస్టాండ్ వద్ద షాపులను కూల్చివేయడం అక్రమమని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.



# జెఎన్‌టియులో రూ.36 కోట్ల పనులకు భూమిపూజ

**- పాల్గొన్న హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే**

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి శనివారం రూ.36 కోట్లతో నిర్వహించనున్న పనులకు భూమిపూజను హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఎమ్మెల్యే



డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్స్‌లర్ జి.వి.ఆర్.ప్రసాదరాజు, కమిటీ మెంబర్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, రెక్టార్ కె.వి.రమణ, సి.హెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, హేమచంద్రారెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడారు. రెండవ విడత కళాశాల అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.36 కోట్లతో చేపట్టిన పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, స్పోర్ట్స్ క్యాంపస్ , గెస్టహౌస్, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, ల్యాబ్‌లు, గెస్టహౌస్ వంటి వాటిని నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. 87 ఎకరాల ఆవరణ కలిగిన కళాశాలను యూనివర్శిటీగా మార్చాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ ఏడాదే మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతుల నిర్వహణ ఇక్కడ నిర్వహిస్తున్నామన్నారు. జూన్, జులై నాటికి నాలుగు సంవత్సరాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో తరగతులను నిర్వహించేందుకు కళాశాల భవనాలను సిద్ధం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపిఎం కళాశాలలో విద్యార్థులకు సదస్సు

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఈ నెల 26,27,28 తేదీలలో నిర్వహించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్, మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో విద్యార్థులకు లైఫ్ అండ్ ఎంప్లాయ్ బులిటీ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు హాజరై మాట్లాడారు. బస్సు ఫౌండేషన్ సీనియర్ ఎన్.కిరణ్‌కుమార్ విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, డెసిషన్ మేకింగ్, గ్రూప్ డిస్కషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై, సెల్ఫ్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, దారువూరి శ్రావ్య, పి.లక్ష్మణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టణంలో ఆక్రమణల తొలగింపు

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** పట్టణంలో ఆక్రమణల తొలగింపును మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అందిన ఫిర్యాదుల మేరకు మున్సిపల్ సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా పోలీసుల సహకారంతో ప్రణాళికా విభాగం సిబ్బంది షాపులను అక్కడి నుండి తీసి వేశారు. కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ బస్టాండ్ ఎదుట ఉన్న ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా వారు స్పందించలేదన్నారు. అందువలనే తొలగించామని తెలిపారు. దీంతో పాటు హర్డ్ మహిళా కళాశాల ఎదుట ఉన్న ఆక్రమణలు తొలగిస్తామన్నారు. సెల్లార్ల యజమానులు తప్పనిసరిగా పార్కింగ్‌కు వాటిని వినియోగించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని కమిషనర్ డి.రవీంద్ర హెచ్చరించారు.



# ప్లాస్టిక్ కవర్లపై కఠినచర్యలు : కమిషనర్

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా ప్లాస్టిక్ కవర్లకు సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పలుమార్లు వ్యాపారులను హెచ్చరించామన్నారు. అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను తెలియజేశామన్నారు. పలు ప్రాంతాల్లో శనివారం తమ సిబ్బంది దాడులు నిర్వహించి 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లపై ఫెనాల్టి వేయడం జరిగిందని, తిరిగి పునరావృతమైతే వారి లైసెన్స్ రద్దు చేస్తామని కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.



# 35వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**చిలకలూరిపేట, జనవరి28, ప్రభాతవార్త:** పట్టణంలోని 35వ వార్డులోని సుగాలీ కాలనీలో శనివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఆమెకు వార్డులోని యువకులు, మహిళలు, వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ గత మూడున్నర సంవత్సరాలుగా సంక్షేమ పదకాల వివరాలను, ప్రజలకు చేకూరిన లబ్దిని కరపత్రం ద్వారా ఇంటింటికి పంచి తెలియపరిచారు. ఈ సందర్భంగా వార్డులో పార్టీ కార్యకర్తలు వేసిన నవరత్నాలు తెలియచేసే ముగ్గుల చ క్రాన్ని మం త్రి విడదల రజిని పరిశీలించి వేసిన వారిని అభినందించారు. వార్డులలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి, బిసి, మైనారిటిల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, రైతుభరోసా, విలేజి క్లినిక్‌లు తదితర సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకుడు విడదల గోపి, వైసిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాదెండ్లలో ఎండుగుంపాలెంకు ఆర్టీసీ బస్ సౌకర్యం కొరకు వినతిపత్రం

**చిలకలూరిపేట, జనవరి28, ప్రభాతవార్త:**

నాదెండ్ల మండలంలోని ఎండుగుంపాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం గ్రామాలకు బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్దానిక ఆర్‌టిసి డిపోలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లతాముంగేష్కర్‌కు వినతిప త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణంనుండి ఎండుగుంబాలెం, బుక్కాపురం, రాజుగారిపాలెం వెళ్లే కళాశాల విద్యార్దులు, ప్రైవేటు కంపెనీలలో పనిచేసే మహిళా కార్మికులు, వివిధ పనులరీత్యా చిలకలూరిపేట,నరసరావుపేట పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు బస్ సౌకర్యం లేక అనేక రకాలుగా ఇబ్బంది,పడుతున్నా రన్నారు. ఆటో ప్రయాణాల ద్వారా ఆసౌకర్యానికి గురిఅవుతున్నారని, చిలకలూరిపేట నుండి కోమటినేనివారిపాలెం మీదుగా ఎండుగుంపాలెం, బుక్కాపురం రాజుగారి పాలెం గ్రామాలకు ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం వేళలలో బస్ సౌకర్యం ఎర్పాటు చేయవలసినదిగా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన దావల మరియదాసు పాలెపోగు డేనియల్, అల్లం సుబ్బారావు, సంకూరి భిక్షాలు, ఎం శివ ప్రసన్నబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ప్రసన్న నాదెండ్ల మండల కాంగ్రెస్ నాయకులు బాజీ, జీ జీవన్, ఎసురత్నం పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి28, ప్రభాతవార్త:** పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉన్న శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్దానంలో శనివారం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆవరణలో శ్రీ వేంకటేశ్వరస్వామివారిని, అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తుల సందర్శనార్దం గరుడువాహనంపై సూర్యభగవానునికి అభిముఖంగా ఉంచి సూర్యకిరణాలు రాగానే ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణగారు ప్రత్యేకపూజలు నిర్వహించి పంచహరతులు స్వామివారికి సమర్పించారు. భక్తులు వేదపండితులు రామకృష్ణగారి ఆధ్వర్యంలో గరుడసేవ, ఆదిత్యహృదయం పారాయణం చేశారు. ఆలయకమిటి సభ్యులు, భక్తజనం స్వామివారిని దర్శించుకొని గోవింద నామస్మరణం చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్దప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిరా వ్వాహక వర్గం పొట్టి శ్రీరాములు, కెవిఎస్ కృష్ణుడు, మాజేటి నరేంద్ర, కోట ప్రతాప్, డాక్టర్ కొల్లా రామారావు, చిలకల రామలింగేశ్వరరావు, రావికింది శ్రీనివాసరావు, ఆలపాటి వెంకట్రావు, రాచుమల్లు సూరా ్యరావు, కొలిశెట్టి సతీష్, కొప్పురావూరి నాగేశ్వరరావు పాల్గొని పూజలు జరిపించారు.



# విద్యార్ధులు శాశ్వత ధృవీకరణ పత్రాలను అందుకోవటానికి ముందుకు రండి

**యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త :** జగనన్న విద్యాదీవెన పధకం పొందు విద్యార్దులకు పెండింగ్ సెక్రటేరియట్ పరిశీలన లిస్ట్ 2022-23వ సంవత్సరంకు గాను పరిశీలన నిమిత్తం చూపు అయిదు రకాల పరిశీలన తప్పనిసరిగా పూర్తి చేయవలసి ఉంటుందని, ఇందులో భాగంగా మండలంలోని 1130మంది విద్యార్దులు వెంటనే సూచించిన విధంగా పరిశీలన చేయించుకొని ప్రభుత్వం శాశ్వతంగా అందజేస్తున్న ధృవీకరణ పత్రాలను పొందాలని తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ధృవీకరణ పత్రాలకు కావలసినవి విద్యార్ది కుటుంబములో అంటే వాలంటీర్ మ్యాపింగ్‌లో మరియు రైస్ కార్డ్‌లో ఉన్న ప్రతి ఒక్కరి యొక్క అధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు, రైస్ కార్డ్ జిరాక్స్ కాపీ, అధార్ నెంబర్ లింక్ అయి ఉండి, యస్‌పిసిఐకి మ్యాప్ అయి ఉండి జీరో అకౌంట్ కాని, యాక్టివ్‌లో ఉన్న తల్లి బాంక్ అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీ, సచివాలయం ద్వారా జారీ చేసిన విద్యార్దియొక్క క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, విద్యార్ది యొక్క తల్లిద ండ్రుల ఇన్‌కమ్ సర్టిఫికెట్ కాపీ , విద్యార్ది యొక్క ఐడీ కార్డ్ జిరాక్స్ కాపీలు సిద్దం చేసుకోమని లిస్ట్‌లో ఉన్న విద్యార్దులకు మరియు వారి తల్లిదండ్రులకు వాలంటీర్ల ద్వారా తెలియజేయటం జరిగిందన్నారు. వాలంటీర్లు విద్యార్దులకు సంబంధించిన ధృవీ కరణ పత్రాలను పరిశీలించి వెంటనే స్వయముగా పూర్తిచేసి విద్యార్ది లేదా తల్లి సంతకము తీసుకొని వెంటనే సచివాలయం ద్వారా కార్యాలయంకు పంపటం జరుగుతుందని, వెంటనే వాటిని పరిశీలించి విద్యార్దులకు ధృవీకరణ పత్రాలను ఎటువంటి రుసుము లేకుండా అందజేయటం జరుగుతుందని, కావున విద్యార్దులు త్వరితగతిన తమ పత్రాలను సిద్దంచేసుకొని వాలంటీర్‌నుకాని స్దానిక విఆర్‌వోను కాని సం ప్రదించాలని కోరుతున్నామని తెలిపారు.



# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

**జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్టినేటర్ విజయలక్ష్మి**

**కొల్లిపర, జనవరి 28 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు మధ్యాహ్నా భోజన విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్టినేటర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తూములూరు ప్రాథమిక పాఠశాలను, కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేసారు. భోజన పధకాన్ని పరిశీలిస్తూ..వంట తయారు చేసే తీరుపై విద్యార్థులను ఆరాతీసారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. ఈ తనిఖీ లో ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ సంస్కరణలు అందరూ ఆచరిస్తున్నారు

**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :**

శకపురుషుడు ఎన్టీఆర్ సినీ రంగంతో పాటు రాజకీయాలలో ప్రవేశపెట్టిన సంస్కరణలను నేటికీ అనేక మంది ఆచరిస్తున్నారని ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ సాయి మాదవ్ బుర్రా అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్దానిక కొత్తపేటలోని ఎన్జీవో కళ్యాణ మండపంలో శనివారం ఉదయం జరిగిన ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థలం పురస్కార ప్రధాన మహోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. సభకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. చీరాలకు చెందిన అజోవిభో మరియు కందాళం ఫౌండేషన్ ఛైర్మన్ అప్పాజ్యోస్యుల సత్యనారాయణ మరో ప్రముఖ రంగస్థలం నటీమణి బండారు సుశీలాదేవికి ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థలం పురస్కారాలను అంగలకుదురు మాజీ పంచాయితీ ప్రెసిడెంట్ ఉరిటి భవాని చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి అప్పాజ్యోస్యుల సత్యనారాయణ జీవిత విశేషాలను తెలియజేశారు. దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ తాను బాల్యంలో బండారు సుశీల భర్త రామయ్య నటించిన నాటకాలను చూసిన విషయాన్ని వివరిస్తూ సుశీల జీవిత విశేసాలను తెలియజేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రయోక్త దర్శకుడు డాక్టర్ డిఎన్ఎన్‌మూర్తి మాట్లాడుతూ అప్పాజ్యోస్యుల వారితో తనకున్న సాహిత్యాన్ని సవివరంగా తెలియజేశారు.



**ఆంధ్ర మహా విష్ణువు ఎన్టీఆర్ :=** పురస్కాం అందుకున్న సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్ర మహావిష్ణువు అని అభివర్ణించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ముందుకు తీసుకుని వెళ్ళిన వ్యక్తి అన్నారు. వేదికపై ఉన్న డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి గురించి అప్పాజ్యోస్యుల సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ ఎవరి వద్ద విరాళాలు సేకరించదని, అవాజ్యమైన ప్రేమతో డాక్టర్‌బాబు వంటి వారు ఇచ్చిన మొత్తాన్ని వారు మనస్సు నొప్పించకుండా తీసుకుంటామని, గతంలో తమకు ఆర్ధికంగా చేయూతనిచ్చిన డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ఈ రోజు కూడా తమ సంస్థకు రూ.50వేలు చెక్కు ఇచ్చినట్లు తెలియజేశారు. మరో పురస్కార గ్రహీత 90ఏళ్ళు పైబడిన రంగస్థలం నటీమణి బండారు సుశీల అనేక పద్యాలను పాడారు. సుశీల కుమార్తె పద్మావతి మాట్లాడుతూ తన తల్లికి ఎన్టీఆర్ రంగస్థలం పురస్కారం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తూములుకూరుకు చెందిన మాజీ ఎంపీటీసీ యేమినేని శివపార్వతి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమంలో బుర్రా జయలక్ష్మి, సోమవరపు నాగేశ్వరరావు, తాడిబోయిన హరిప్రసాద్, మాదల కోటేశ్వరరావు, వేమూరు విజయభాస్కర్, ప్రభృతులు పాల్గొన్నారు. అయినాల మల్లేశ్వరరావు స్వాగతం పలికిన ఈ సభలోరంగనాయకి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేశారు.

# ఘాట్ రోడ్డు ప్రారంభం

**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :** పేరేచర్ల కైలాసగిరి ముఖ ద్వారం, ఘాట్ రోడ్డును గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల జడ్‌పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శనివారం ప్రారంభించారు. తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పాల్గొన్నారు. అదే విధంగా కైలాస గిరి కొండమీద ఉన్న శివాలయం నందు రథసప్తమి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శివాలయం నందు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని క్రిస్టినా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్‌పిటిసి కందుల సిద్దయ్య, ఎంపీపీ స్వప్న, శివాలయం ధర్మకర్తలు, వైఎస్ఆర్‌సిపి తాడికొండ నియోజకవర్గం కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించిన నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులు

**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :**

రథసప్తమి సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల మాజీ స్పీకర్ జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులు వైకుంఠపురం దేవస్దానంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు ఆలయ మంటపంలో వేద ఆశీర్వచనాలు అందించారు. తొలుత శ్రీవరహా స్వామివారిని దర్శించుకున్న అనంతరం శ్రీ శ్రీనివాసుని, అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతక ముందు వైకుంఠపురం ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో మనోహర్‌కు స్వాగతం పలికారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అంటే రోగులు భయపడుతున్నారు

**జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలు భయపడుతూ వచ్చే పరిస్థితులు ఉండకూదని, పేదవారికే పరిమితం కాకూడదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న వారి మీద ఉంటుందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నా సరిదిద్దుకోవాల్సిన అంశాలపై పాలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శనివారం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. షుమారు మూడు గంటల పాటు ప్రతి విభాగాన్ని పరిశీలించారు. ఓపి సేవలు, అత్యవసర విభాగం, సిటీ స్కాన్, తల్లిపిల్లల వార్డులను సందర్శించారు. ప్రతి రోగిని పలకరించి ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీశారు. ఏడాది క్రితం సిటీ స్కాన్ యంత్రం చెడిపోయిన విషయాన్ని సిబ్బంది ద్వారా మనోహర్ తెలిపారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు తక్కువగా ఉన్న అంశాన్ని గుర్తించారు. గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మనోహర్ మీడియాతో మాట్లాడుతూ తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో సర్దుబాటు చేయాల్సిన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.. సుదూర ప్రాంతాల నుంచి పేషెంట్లు వస్తూనే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. క్షేత్రస్థాయిలో వసతులు ఏర్పాటు చేస్తే ఇంత దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదు. సాధారణ కాన్పులకు కూడా ఆయా ప్రాంతాల్లో సౌకర్యాల మీద నమ్మకం లేక ఇంత దూరం వస్తున్నారని, ఇక్కడి వైద్యుల మీద ఎక్కువగానే ఒత్తిడిగా ఉందని, ఆసుపత్రికి గైనకాలజిస్టు అవసరం ఉందని, రోగులకు భరోసా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రోగులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, పసుపులేటి మురళి, తోటకూర వెంకట రమణరావు, జాకీర్ హుస్సేన్, వెంకయ్యనాయుడు, మధుబాబు, గుంటూరు కృష్ణమోహన్, కొల్లిపర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# 38వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జనవరి 28, ప్రభాత వార్త :** తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం 38వ వార్డులో 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వార్డు కౌన్సిలర్ వి.విజయలక్ష్మి, వాలంటీర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత కలిగిన వారికి అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయని, లబ్ధిదారులు చెబుతున్నారని, ఇంకా ఎవరైనా అర్హత కలిగిన వారికి రాకపోతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వైఎస్ఆర్ పెన్షన్ పెంపుకానుక, ఆసరా, చేదోడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయంబర్స్‌మెంట్, వైఎస్ఆర్ నేతన్న నేస్తం తదితర పథకాలను లబ్ధిదారులకు గుర్తు చేస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తుంటే చూసి ఓర్వలేని కొందరు విమర్శ చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమెరికాలో పోలీసుల హింసకు ఓ యువకుడు మృతి

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో పోలీసుల తీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. కొన్నిరోజుల క్రితం ఓ యువకుడిపై జరిపిన హింసాత్మక దాడి ఘటన వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. పోలీసుల దౌర్జన్యం వల్ల తీవ్ర గాయాలపాలైన యువకుడు మూడు రోజుల తర్వాత మరణించాడు. పోలీసులు ఆ యువకుడి పట్ల ప్రవర్తించిన తీరుకు సంబంధించిన ఫుటేజ్‌ను అధికారులు బహిర్గతం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడి పేరు టైర్ నికోల్స్(29).. ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఫెడ్‌ఎక్స్‌లో పని చేసేవాడు. మెంఫిస్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడనే కారణంతో ఈ నెల 7న అతడిని పోలీసులు ఆపారు. తాను ఏ తప్పూ చేయలేదని యువకుడు చెబుతున్నా పోలీసులు అతడని వాహనంలో నుంచి నేలపైకి లాగారు. నికోల్స్ చేతులు విరగ్గొట్టమని ఓ పోలీస్ అధికారి ఆదేశించడం వీడియో ఫుటేజ్‌లో వినిపిస్తోంది. అతడు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఎలక్ట్రిక్ షాక్ వెపన్ వాడారు. చాలాసేపు అతడిని కొట్టారు. అతడు బాధతో విలవిల లాడుతున్నా కనికరం చూప కుండా హింసించారు. జనవరి 7న ఈ ఘటన జరగ్గా.. చికిత్స పొందుతూ నికోల్స్ 10న మృతి చెందాడు. నికోల్స్ మరణంతో ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనపై అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వీడియో ఫుటేజ్ ప్రజల్ని ఆగ్రహానికి గురి చేస్తుంద్ని అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నల్లజాతి పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వారిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన నికోల్స్ కూడా నల్లజాతీయుడే కావడంతో జాతి వివక్ష సమస్య లేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,530

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,530కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,949మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,103కి చేరగా,79,88,601 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,605కి చేరింది.అందులో 67,56,850మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,826 చేరింది.అందులో 40,32,352మంది కోలుకున్నారు.

## బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదు?

**తిరువనంతపురం, జనవరి 28:** ప్రధాని నరేంద్ర మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశ విదేశాల్లో పెను దుమారమే రేపింది. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌ని ఆదేశిం చింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఈ డాక్యుమెంటరీని ప్రతిపక్షాలు, వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రదర్శి స్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల గొడవలు జరుగుత న్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదని బిబిసిని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాగా రాణిస్తోందని, దీంతో విదేశీ డాక్యుమెంటరీ నిర్మాతలునిరాశకు గురయ్యారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థ తీర్పుల కన్నా ఆ డాక్యుమెంటరీని నమ్ముతున్న వారిని చూసి తాను చింతిస్తున్నానని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆరిఫ్‌ఖాన్ ఇది భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టిన సమయం. ఈ డాక్యుమెంటరీని తీసుకురావడానికి ఈ నిర్దిష్ట సమయాన్నే ఎందుకు ఎంచుకున్నారు? ప్రత్యేకించి భారతదేశం తన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేదని, దేశం ముక్కలవుతుందని స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అంచనావేసిన వారి నుంచి వచ్చిన డాక్యుమెంటరీ ఇది అని అన్నారు.



బిబిసిని ప్రశ్నించిన కేరళ గవర్నర్

# బ్రిటన్‌ప్రధానికి సొంతపార్టీనుంచే అసమ్మతి

**లండన్, జనవరి 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్ సొంతపార్టీ సభ్యులనుంచే మరోసారి తిరుగుబాటును ఎదుర్కొంటున్నారు. పోర్నోగ్రఫీ వెబ్‌సైట్‌లను పిల్లలు యాక్సెస్ చేయకుండా నిరోధించే చట్టాన్ని మరింత కఠిన తరంచేయడానికి ప్రయత్నిస్తోంది. దీనితో అశ్లీల విడియోలు పొందేందుకు స్పష్టమైన వయసును నిర్ధారించాల్సి ఉంది. ఆన్‌లైన్‌భద్రతా బిల్లు సవరణల ప్రకారం చట్టంగా మారిన ఆరు నెలల్లోపు అన్ని పోర్న్ వెబ్‌సైట్‌లు వయసు ధృవీకరణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలుచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైతే టెక్‌సంస్థల యాజమాన్యాలు జైలుశిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభంలో టోరీ ఎంపిల తిరుగుబాటు అనంతరం చట్టసభల నుంచి వచ్చిన డిమాండ్లను ప్రధాని సునాక్ ఆమోదించారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగునంగా చట్టాలు సాధారణం కావాలని ప్రభుత్వం వాదిస్తుండగా పోర్నోగ్రఫీ చిన్నారులకు హానికరమని తక్షణ చట్టం అవసరమని కన్సర్వేటివ్‌సభ్యులు వాదిస్తున్నారు. ఇంటర్నెట్‌ను పిల్లలు వినియోగిస్తున్న సమయంలో ఈవెబ్‌సైట్‌ల బారిన పడకుండా వారినినిరోధించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ సేఫ్టీ బిల్లును ఎగువసభ ఆమో దించింది. కొత్తసవరణలు ఫిబ్రవరిలో చర్చకువచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌జూదంకోసం విని యోగించిన కఠినమైన వయసు ధృవీకరణ పద్దతులను ఉపయో గించడం ద్వారా 18 ఏళ్లపైబడి ఉన్నారని నిరూపించాలని డిమాండ్ చేసారు. ఐడికార్డు లేదా క్రెడిట్‌కార్డు వివరాలను ఉపయోగించడం అయితే పెద్దలకు మాత్రమే సైట్‌లకోసం టెక్‌సంస్థలు వయసు తనిఖీలనుప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం ఇదేమీ తొలిసారికాదు. 2017 డిజిటల్‌ఎకానమి చట్టం వయసుధృవీకరణ నిబంధనలను కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆమోదించలేదు. తప్పనిసరిగా వయసుధృవీకరణకు స్పష్టమైన టైమ్‌టేబుల్ నిబద్ధత అవసరం అనిసవరణలను పర్యవేక్షిస్తున్న కన్సర్వేటివ్ పీర్‌జేమ్స్ బెథెల్ వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల్లో చాలా లొసుగులున్నాయి. వాటి అమలు టైమ్‌టేబుల్‌కూడా సరిగాలేదన్నారు. వెబ్‌కామ్‌లేదా ఫోన్‌కెమేరాతో వారి ముఖాన్ని విశ్లేషించి వయసును అంచనావేసే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంతో సహా ధృవీకరణకు సంబంధించిన ఇతర విదానాలకు ఎలాంటి గుర్తింపుపత్రాలు అవసరంలేదని యోతి రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించినవారు ఈ విదానాన్ని ఇప్పటికే వినియోగిస్తున్నట్లు తేలింది. భారత సంతతికిచెందిన రిషి సునాక్ గత ఏడాది అక్టోబరులోబ్రిటన్‌ప్రధానిగా ఎంపికయి చరిత్రసృష్టించారు. అంతకుముందుప్రధానిగా ఎంపికయని లిజ్‌ట్రస్ నెలరోజులకే రాజీనామాచేసారు.



## సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చు - అంచనా వేసిన భారత్

**న్యూఢిల్లీ, జనవరి 28:** వాస్తవాధీన రేఖ వెంబడి చైనా కొన్నేళ్లుగా ఆక్రమణలకు పాల్పడుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఇటీవల డిజిపిల సదస్సులో సమర్పించిన ఓ నివేదికలో ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతంలో చైనా తన సైనిక స్థావరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారత్, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చని భారత్ అంచనా వేస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ నివేదికను విశ్లేషిస్తూ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనాన్ని వెలువరించింది. కొన్నేళ్లుగా భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రతా దళాల నుంచి నిఘా సంస్థలు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాంతంలో తమ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా చైనా సైన్యం మౌలిక సదుపాయాలను ముమ్మరంగా చేపడుతోంది. కొన్నేళ్లుగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతలను విశ్లేషిస్తే 2013,14 తర్వాత ప్రతి రెండు, మూడేళ్లకు వీటి తీవ్రత మరింత పెరిగింది. ఇలా ఇరు దేశాల సైనిక శక్తుల మధ్య ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి అని తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలోనే తూర్పు లద్దాఖ్‌లో చాలా గస్తీ పాయింట్లను భారత్ కోల్పోయిందని తెలిపింది. తూరు లద్దాఖ్‌లో 2020లో జరిగిన ఘర్షణల్లో 24 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇరు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే సైనికాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరగడంతో అవి కొలిక్కి వస్తున్నట్లే కనిపించాయి. కానీ ఇదే సమయంలో రెండు వర్గాల మధ్య మరోసారి ఘర్షణ చోటుచేసుకోవడంతోపాటు భారత భూభాగాన్ని చైనా ఆక్రమిస్తోందని తెలియడంతో అవి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.



## భారీగా పతనమైన పాక్ రూపాయి విలువ

## ఒక్కరోజే రూ.34 క్షీణత



**కరాచీ, జనవరి 28:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. ఆ దేశ రూపాయి విలువ భారీగా పతనమైంది. తాజాగా డాలర్‌తో పోలిస్టే పాక్ రూపాయి విలువ రూ.262.60గా నమోదైంది. 1999 తర్వాత మొదటిసారి ఒక్కరోజే రూ.34 క్షీణించింది. మార్కెట్ ప్రారంభంలో రూ.265కు పడిపోయిన రూపాయి విలువ..ఒక దశలో రూ.266కు దిగిపోయి చివరకు రూ.262.60 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సూచనతో ద్రవ్య మారకపు రేటుపై నిబంధనలను తాజాగా పాకిస్థాన్ సడలించింది. ఆ తర్వాత రూపాయి విలువ భారీగా పతనం కావడం గమనార్హం. రూపాయి విలువ పతనం కావడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరుగుతాయన్నది తెలిసిందే. ఇప్పటికే ఇంధనం, ఆహారం ధరలు పెరగడంతో సతమతమవుతున్న పాక్ ప్రజలు మరింత ఇబ్బందులపాలు కానున్నారు. ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నిధులు విడుదల చేస్తుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి శ్రీలంకకన్నా దిగజారిన దుస్థితి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పాక్..అంతర్జాతీయ సాయం కోసం ఎదురు చూస్తోంది.

## సామాజిక మాధ్యమాలపై ఫిర్యాదుల పరిశీలనకు మూడు ప్రత్యేక కమిటీలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** సామాజిక మాధ్యమాలు, ఇతర ఇంటర్నెట్ ఆధారిత వేదికల్లోని సమాచారం, ఇతర అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు గ్రివాన్సెస్ అప్పిలేట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి కమిటీలో ఒక చైర్‌పర్సన్, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఇద్దరు పూర్తికాల సభ్యులు, పరిశ్రమకు సంబంధించిన విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉంటారని, వీరి పదవీకాలం మూడేళ్లని పేర్కొంది. ఫిర్యాదులపై తొలుత ఆయా సామాజిక మాధ్యమాలు చేపట్టిన చర్యలపై వినియోగదారులు సంతృప్తి చెందకపోతే ఈ కమిటీలను సంప్రదించవచ్చు. నోటిఫికేషన్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం తొలి కమిటీ అధ్యక్షుడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలోని భారత సైబర్ నేరాల నిరోధక సమన్వయ కేంద్రం సిఇఒ. సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి అశుతోష్ శుక్లా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సునీల్ సోని. రెండో కమిటీ అధ్యక్షుడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పాలసీ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంఛార్జి జాయింట్ సెక్రటరీ. సభ్యులు ఇండియన్ నేవీ రిటైర్డ్ కమొడొర్ సునీల్‌కుమార్ గుప్త, ఎల్ అండ్ టి ఇన్ఫోటెక్ మాజీ ఉపాధ్యక్షుడు కవీంద్రశర్మ. మూడో కమిటీ అధ్యక్షుడు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వశాఖలో సీనియర్ సైంటిస్ట్ కవితా భాటియా. సభ్యులు భారతీయ రైల్వే మాజీ ట్రాఫిక్ సర్వీస్ అధికారి సంజయ్ గోయెల్, ఐడిబిఐ ఇంటెక్ మాజీ ఎండి, సిఇఒ క్రిష్ణగిరి రఘోత్తమరావు.

# చివరి దశకు చేరుకున్న రాహుల్ జోడోయాత్ర

## అవంతి పోరా నుంచి భారీగా సాగిన పాదయాత్ర

### రేపు శ్రీనగర్‌లో భారీ బహిరంగసభ



**శ్రీనగర్, జనవరి 28:** భద్రతాలోపాలకారణంగా నిలిపివేసిన జోడోయాత్రను రాహుల్‌గాంధీ జమ్ములో మళ్లీ పునరుద్ధరించారు. జమ్ము ప్రాంతంలోని అవంతిపోరానుంచి ప్రారంభించారు. దక్షిణకాశ్మీర్‌లోని ఖ్వాజిగండ్‌ప్రాంతంలో భద్రతా లోపాల కారణంగానే తనను యాత్రను నిలిపి వేయాలని ఒత్తిడిచేసారని రాహుల్ ఈసందర్భంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా భద్రతా లోపాలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఈమేరకు హోంమంత్రి అమిత్‌షా కు సైతం లేఖరాని వెంటనే జోక్యంచేసుకోవాలని కోరారు. రానున్న రెండురోజుల్లో భారీ ఎత్తున జనం వచ్చే అవకాశం ఉందని అందువల్ల తమ నాయకుడికి భద్రతను పెంచాలని కోరారు. 30వ తేదీ శ్రీనగర్‌లో తుదివిడత కార్యక్రమం జరుగుతుందని, అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరికొందరు కీలక రాజకీయ పార్టీల నుంచి ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతను పెంచాలని ఖర్గే తన లేఖలో పేర్కొ న్నారు. అవంతిపోర, పుల్వామా ప్రాంతా ల్లోని గులామ్ అహ్మద్ మీర్ మాట్లాడుతూ భద్రతా లోపాలవల్లనే యాత్ర రద్దయిందని, వేలాదిగా ప్రజలు జోడోయాత్రలో చేరేందుకు ముందుకు వచ్చారని, తొమ్మిది కిలోమీటర్ల పొడవున ఉన్న టన్నెల్‌లో భద్రత లేమి కనిపించిందని ఆరోపించారు. జోడోయాత్ర ముగింపుసభకు అన్ని కీలక రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధ్యక్షులకు లేఖలు రాసారు. వీరిలో కొందరు వస్తున్నట్లు చెప్పారు. మరికొందరురాలేమని కూడా చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికే తాను రాలేకపోతున్నట్లు స్పష్టంచేసారు. సుదీర్ఘ పాదయాత్రనునిర్వహించిన రాహుల్ గాంధీని పార్టీశ్రేణులు అభినందిస్తున్నాయి. 3500 కిలోమీటర్లమేర 145 రోజులపాటుజరిగిన ఈయాత్ర దేశవ్యాప్తంగా పార్టీశ్రేణులను ఆకర్షించింది.

## 69.66 కోట్ల ఆస్తులు జప్తుచేసిన ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు 69.66 కోట్ల ఆస్తులను జప్తుచేసారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో నమోదయిన కేసులకు సంబంధించి మనీలాండరింగ్ నిరోధక చట్టం దర్యాప్తులోభాగంగా ఈ జప్తునిర్వహించినట్లు ఇడి ప్రకటన విడుదలచేసింది. టిడిఎస్, రీఫండ్ 263 కోట్లరూపాయలు అక్రమ పద్దతుల్లో పొందినట్లు రుజువుకావడంతో ఈజప్తుజరిగింది. ఆదాయపు పన్నులోని ఒక సీనియర్ టాక్స్ అసిస్టెంట్ మరికొందరి ప్రమేయంతోనే ఈ కుంభకోణం జరిగింది. జప్తుచేసిన ఆస్తుల్లో భూమి, ఫ్లాట్లు, లగ్జరీ కార్లు ఉన్నాయి. భూషన్ అనంత్‌పాటిల్ రాజేష్ శెట్టి, సారికా శెట్టి, కృతి వర్మ ఇతరులు ఉన్నారు. ఏజెన్సీ ఇప్పటివరకూ స్తంభన ఉత్తర్వులు జారీచేసిందని ప్రకటించింది. అలాగే 33 బ్యాంకు ఖాతాలు కూడా స్తంభింపచేసింది. మొత్తం 96.23 కోట్లరూపాయల స్తంభింప చేసింది. అలాగే 2.85 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకుంది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈకేసునమోదుచేసారు. సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ తనాజి మండల్ అధికారి ఆర్‌ఎస్‌ఎ ధృవీకరణ టోకెన్లు సాధించి సూపర్‌వైజర్‌స్థాయి అధికారులు లాగిన్‌క్రెడెన్షియల్స్ పొంది అక్రమాలకు పాల్పడ్డారు. బోగస్ టిడిఎస్ రీఫండ్లను చేసినట్లు తేలింది. వివిధ బ్యాంకు ఎకౌంట్లకు జమచేసారు. పాటిల్‌కు చెందిన ఎస్‌బి ఎంటర్‌ప్రైజెస్‌కు జమచేసినట్లు తేలింది. సిబిఐ ఇప్పటికే ఈ ఇన్‌స్పెక్టర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసింది.

## కేంద్రమంత్రి రిజిజుకు జస్టిస్ నారిమన్ కౌంటర్!

## కొలీజియం వ్యాఖ్యలను తప్పపట్టిన న్యాయమూర్తి



**ముంబయి, జనవరి 28:** న్యాయకోవిదుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రోహింగ్టన్ ఫాలీ నారిమన్ చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థలో విస్తృత చర్చకు దారితీసాయి. కొల్లిజియం వ్యవస్థకు వ్యతిరేకంగా కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. న్యాయమూర్తుల నియామకప్రక్రియ ఆలశ్యమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినట్లేనన్నారు. కొలిజియం వ్యవస్థ పరంగా కేంద్రం వర్సెస్ న్యాయవ్యవస్థమధ్య వైరుద్యం కొనసాగుతోందని, న్యాయవ్యవస్థ అసలు పారదర్శకంగా లేదని, న్యాయమూర్తుల నియామక ప్రక్రియకూడా పాతపద్దతిలోనే కొనసాగాలంటూ వ్యాఖ్యలుచేసారు. అయితే ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. కోర్టు ఇచ్చే తీర్పులు తప్పో ఒప్పో ఏమైనాసరే వాటిని అంగీకరించాల్సి ఉంటుందని, మీవిధులకు మీరు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ఉందని న్యాయశాఖమంత్రిని ఉద్దేవించి వ్యాఖ్యలుచేసారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత అవసరం అని విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఒకపౌరుడిగా మీరు విమర్శించవచ్చని,అయితే మీరు ఒక యంత్రాంగం. కోర్టులు ఎలాంటి తీర్పులు ఇచ్చినా కట్టుబడాల్సిందే. అంగీకరించాల్సిందేనని అన్నారు. స్వతంత్రంగా ఏమాత్రం బెదరక తీర్పులిచ్చే న్యాయమూర్తులుదేశానికి అవసరమని వాళ్లే లేకపోతే న్యాయవ్యవస్థ కుప్పకూలిపోతుందని దేశం కొత్త చీకటియుగంలోకి వెళిపోతుందని నారీమన్ అన్నారు. కొలిజియం ప్రతిపాదనలను నిర్వీర్యం చేసే ఆలోచన ఎంతమాత్రం మంచిదికాదన్నారు. కొల్లిజియం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వ స్పందన 30 రోజుల గడువు ఉండాలని, స్పందన లేకుంటే సిఫారసులు వాటంతట అవే ఆమోదించే చట్టం రావాలని సుప్రీంకోర్టుకు సూచించారు. కొల్లిజియం స్వతంత్రంగా లేకపోతే దాని నిర్ణయాలు ఒకరిద్దరికే అనుకూలంగా వస్తాయన్నారు. కొల్లిజియం వ్యవస్థనుపటిష్టంచేసేందుకు చర్యలు తీసుకోకుండా దాన్ని తొలగించాలనిచూడకూడదని చెప్పారు.

## రష్యా దాడిలో 10మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**కీవ్, జనవరి 28:** రష్యా జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో తమ దేశానికి చెందిన 10మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. మరో 20 మంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరణించినవారిలో ఖేర్సన్‌కు చెందిన ఇద్దరు, డోనెట్స్క్‌కు చెందిన ఇద్దరున్నారని తెలిపింది. శుక్రవారం ఈ ఘటన జరగ్గా..గురువారం రష్యా జరిపిన దాడిలో 11మంది ఉక్రెయిన్‌వాసులు మరణించారు.

తమ దేశానికి అత్యాధునిక యుద్ధ ట్యాంకులను సరఫరా చేస్తామని అమెరికా, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో రష్యా దాడులను ఉధృతం చేసిందని ఉక్రెయిన్ పేర్కొంది. మరోవైపు తమ దేశంలో కలిపేసుకున్నామని చెబుతున్న డోనెట్స్క్, లుహన్స్క్, జపోరిజియా, ఖేర్సన్‌లను మాస్కో టైమ్ జోన్‌లోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఇప్పటివరకూ అవి కీవ్ టైమ్‌జోన్‌లో ఉండేవి.



# కూలిన 3 యుద్ధ విమానాలు

## మధ్యప్రదేశ్‌లో సుఖోయ్..మిరాజ్ ఢీ - ఓ పైలట్ మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు - రాజస్థాన్‌లో కూలిన మరో యుద్ధ విమానం

**మొరెనా,భరత్‌పూర్, జనవరి 28:** భారత్ వాయుసేనకు శనివారం భారీ నష్టం జరిగింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మూడు యుద్ధ విమానాలు అగ్నికి ఆహుతయ్యాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు కూలిపోయాయి. యుద్ధ విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అటు రాజస్థాన్‌లోనూ ఓ యుద్ధ విమానం కూలింది. మధ్యప్రదేశ్ ఘటనలో మొత్తం ముగ్గురు పైలట్లు ప్రమాదంలో చిక్కుకోగా, వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్..30, మిరాజ్..2000 విమనాలు కాసేటికే ఒకదానికొకటి ఢీకొని కుప్పకూలాయి. మొరెనా ప్రాంతంలో శకలాలు పడినట్లు సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సుఖోయ్‌లో ఇద్దరు, మిరాజ్‌లో ఒక పైలట్ ఉన్నట్లు వాయుసేన అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు పైలట్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై భారత వాయుసేన దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనపై వాయుసేన చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి..రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నివేదించారు. పైలట్ల పరిస్థితిపై రాజ్‌నాథ్ ఆరా తీశారు. ఇటు రాజస్థాన్ భరత్‌పూర్‌లో ఓ విమానం నేలకూలింది. తొలుత అది ఛార్టర్డ్ విమానం అనుకున్నారు. తర్వాత అది కూడా వాయుసేనకు చెందిన యుద్ధ విమానమేనని తేలింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## జార్ఖండ్‌లోని ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం - డాక్టర్ దంపతులుసహా ఆరుగురు మృతి

**ధన్‌బాద్, జనవరి 28:** జార్ఖండ్‌లోని ఓ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు డాక్టర్ దంపతులున్నారు. శుక్రవారం రాత్రి ధన్‌బాద్ నగరం పురానాబజార్‌లోని హాజ్రా ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు మొదటి అంతస్తుకు వ్యాపించాయి. అగ్ని కీలలతో దట్టమైన పొగ కమ్ముకుంది. మొదటి అంతస్తులోని వారంతా ఆ సమయంలో నిద్రలో ఉండటం వల్ల ఈ ప్రమాదం నుంచి బయటపడలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో, ఇద్దరు డాక్టర్లుసహా మొత్తం ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. మరణించిన డాక్టర్ దంపతుల పేర్లు వికాస్ హాజ్రా, ప్రేమ హాజ్రా. ప్రమాదం జరిగినపుడు ఆస్పత్రిలో చిక్కుకున్న మరో 9మందిని స్థానికులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ప్రమాదం గురించి తెలియగానే రెండు ఫైర్ ఇంజిన్లను అధికారులు అక్కడికి పంపారు. ఆ 9మంది స్వల్పంగా గాయపడగా సమీపంలోని పాటలీపుత్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



ఆస్పత్రిలో మంటలు ఆర్పే యంత్రాలుగానీ, సెక్యూరిటీ సిబ్బందిగానీ లేకపోవడాన్ని అధికారులు గర్తించారు.

# గ్రామ పంచాయితీలను దోచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం!

## దారి మళ్లించిన సర్పంచ్‌ల నిధులు తక్షణం తిరిగివ్వాలి

## సర్పంచ్‌లు, ఎంపిటిసి, జెడ్పీటిసిలకు వేతనం పెంచాలి

## యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ డిమాండ్




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలను ఈ వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా దోచేస్తోందని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షుడు యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు, విధులు, అధికారాలను ఇవ్వకపోగా, కేంద్రం ఇచ్చిన నిధులు, అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం హైజాక్ చేసిందని దుయ్యబట్టారు. గ్రామ పంచాయితీ నిధులు 8660 కోట్ల రూ॥లను అడ్డదారిలో దొంగిలించి ప్రభుత్వం తన సొంత పథకాలకు వాడుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా గ్రామ పంచాయితీ నిధులను వాడుకోవడం రాజ్యాంగ, చట్ట వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం దొంగిలించిన పంచాయితీ నిధులను తక్షణం తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1984లో అప్పటి సిఎం ఎన్టీఆర్ నుండి ఆ తరువాత వచ్చిన అందరు సిఎంలు పంచాయితీలు వాడుకున్న విద్యుత్‌కు ఛార్జీలు వసూలు చేయలేదు. కానీ ఈ వైసిపి ప్రభుత్వం మాత్రం ఆనాటి నుండి నేటి వరకు వాడిన విద్యుత్‌కు ఛార్జీల పేరుతో నిధులు మొత్తం వెనక్కు తీసుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల విద్యుత్ బిల్లులు, అలాగే క్లాప్ మిత్రల జీతాలు సర్పంచులెవరూ కట్టవద్దని, ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న 20 లక్షల రూ॥లు పంచాయితీలకిచ్చి సర్పంచుల ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. గ్రామ పంచాయితీలు, సర్పంచుల ఆధీనంలోకి వాలంటీర్లను తీసుకురావాలన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయితీ సర్పంచులకు వాలంటీర్లకు ఇచ్చే 5 వేల వేతనం కంటే తక్కువని, కావున వీరికి నెలకు 10 వేల వేతనం, అదేవిధంగా ఎంపిటిసి, జడ్పీటిసిలకు 30 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దారి మళ్లించిన 14,15 ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్లను పంచాయితీ అకౌంట్లకు జమ చేయకపోతే.. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# చంద్రబాబు కావాలో.. జగన్ కావాలో తేల్చుకోండి

## - అయిదేళ్ల టిడిపి పాలనతో పిల్లర్లకే పరిమితమైన పరిస్థితి - వైఎస్సార్సీ వచ్చాకే అదనపు నిధులు తెచ్చి పూర్తి చేశాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో గత ప్రజా ప్రతినిధుల మాదిరి మేం మాయమాటలు చెప్పేవాళ్లు కాదు. దత్తత తీసుకుంటామని చెప్పేవాళ్లమూ కాదు. చేయగలిగితేనే చెబుతాం.. చెప్పక తప్పకుంటే చేస్తాం..



జగనన్న వారధి, సిసి రోడ్లు, డ్రైనేజీల ప్రారంభిస్తున్న దృశ్యం

రాజీవ్ కాలనీలో ఎన్నికల ముందు మేం వస్తే బ్రిడ్జి లేక పడుతున్న అవస్థలు మా దృష్టికి తెచ్చారు. ఒక అవకాశ: ఇస్తే సమస్య పరిష్కరిస్తామని చెప్పాం. చెప్పిన విధంగానే ఈ రోజు జగన్న వారధి (రాజీవ్ కాలనీ బ్రిడ్జి) పూర్తి చేశామని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాజీవ్ కాలనీలో రూ.3.36 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి (జగనన్న వారధి)తోపాటు రూ.2.35 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలను శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచు ఆశాబీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ సంక్షేమం, అభివృద్ధి చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రాజీవ్ కాలనీలో చాలా మంది పేదలు నివశిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే 400 మందికి పైగా పేదలకు పట్టాలు అందించామని తెలిపారు. ఒక్క రాజీవ్ కాలనీ పంచాయితీలోనే రూ.15.69 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేశామన్నారు.

నేను ఎంపిగా ఉండగానే బ్రిడ్జి మంజూరు :

.ప్రధాన మంత్రి గ్రామీన సడక్ యోజన కింద 2010లోనే రాజీవ్ కాలనీ బ్రిడ్జి మంజూరైందని, అప్పుడు తాను ఎంపిగా ఉన్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. పనులు ప్రారంభం కాకముందే సమక్యాంధ్ర ఉద్యమం, ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగాయన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, అప్పట్లో ప్రజా ప్రతినిధులు రూ.1.56 కోట్లకు రివైజ్డ్ ఎస్టిమేట్లు వేసుకున్నారన్నారు. 2015 నుంచి 2019 వరకు రాజీవ్ కాలనీ బ్రిడ్జిని పిల్లర్లకు పరిమితం చేసి మొండిగా వదిలేశారని తెలిపారు. అప్పట్లో బ్రిడ్జి దిష్టి బొమ్మలా మాత్రమే దర్శనం ఇచ్చేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రూ.3.36 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో బ్రిడ్జిని పూర్తి చేశామని, ఆ జగనన్న వారధినే ఇప్పుడు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే అనంతపురం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల్లో రూ.80కోట్లతో పనులు చేపట్టామని, నగరంలో రూ.1100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

మీ రుణం తీర్చుకుంటున్నాం.. :

ఎన్నికల సమయంలో తమకు ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజల రుణాన్ని తాము తీర్చుకుంటున్నామని ఎంపి రంగయ్య తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండగా ఏం చేసింది..? వైసీపీ ఇప్పుడు ఏం చేస్తోంది..? అని మాత్రమే ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు చంద్రకుమార్, ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసి సంధ్య, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షులుచింతా సోమశేఖర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిద్దెల హరికి నామినేటెడ్ పదవి తాయిలం

## పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి పంచాయతీ - సిఎంతో భేటి

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి చెందిన బిసి నాయకుడు మిద్దెల హరికి నామినేటెడ్ పదవి తాయిలం అందిస్తామని బుజ్జగించారు. ఈ మేరకు మంత్రి పెద్దిరామచంద్రారెడ్డి, ఎంపి మిధున్‌రెడ్డిలు మిద్దెల హరిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో బేటి ఏర్పాటు చేసారు. ఆయనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఏదో ఒక నామినేటెడ్ పదవి అందిస్తామని భరోసా ఇచ్చినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి సంబంధిత శాఖాధికారులకు ఆదేశించినట్లు ప్రకటించారు. మిద్దెల హరికి నామినేటెడ్ పదవి కల్పనకు మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నట్లు సమాచారం. పార్టీ కష్టకాలంతో అండగా శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో 2014లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ అభ్యర్థిగా మిద్దెల హరి పోటీ చేసారు. అయితే ఆ ఎన్నికల్లో వైకాపాకు కేవలం 11 మంది కౌన్సిలర్లు మాత్రమే గెలిచారు. దాంతో మిద్దెల హరి ఫ్లోర్ లీడర్‌గా ఐదేళ్ళ పాటు వ్యవహరించారు. పార్టీ కష్ట కాలంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు వైకాపా కార్యకర్తలు, ఎ ఫ్లోర్‌లీడర్ వార్డుల్లో పనులు జరగకుండా అడ్డుకున్నారు. అయినా పార్టీకి అండగా నిలిచారు.



వైకాపాకు నాయకత్వం ఉందని నిరూపించారు. ఆ ఎన్నికల్లో గెలిచి చైర్మెన్ కావాలనే లక్ష్యంతో సుమారు రూకోటి వెచ్చించుకున్నారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ పార్టీ విజయబేరి మోగించింది. కానీ ఇక్కడ మున్సిపాలిటికి ఎన్నికలు జరగలేదు. అంతేకాక ఏం జరిగిందో ఏమో కాని మిద్దెల హరి పార్టీ కార్యక్రమాలకు క్రమేపి దూరమయ్యారు. అయితే ఆయన్ను పార్టీకి దగ్గర చేయాలని పలు మార్లు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు. కానీ మిద్దెల హరి తాను పార్టీ కష్టకాలంలో తోడుగా ఉన్నానని కాబట్టి తనకు ఏదైనా రాష్ట్ర స్థాయి పదవి కల్పించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో మిద్దెల హరి మరి కొందరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆశ్రయించారు. ఆయన ఏడాది క్రితం మిద్దెల హరికి దేవస్థానం పగ్గాలు అప్పగిస్తామని భరోసా ఇచ్చినట్లు అప్పటిలో ప్రచారం జరిగింది. అయితేఇక్కడి సమీకరణలో ఎంఎల్‌ఏ పట్టణంలో అత్యధికంగా ఉన్నా కాపు సామాజిక వర్గానికి ఈ పదవిని కట్టబెట్టి వారిని సంతృప్తి పరచారు. తరువాత రాష్ట్ర ఆప్కో బోర్డు చైర్మెన్ కావాలని కోరారు. ఈ మేరకు మిధున్‌రెడ్డి భరోసా ఇచ్చి మిద్దెల హరిని పార్టీ కార్యాలయం విజయవాడకు రప్పించుకున్నారు. అయితే అ పదవి కాస్త మంగళగిరికి చెందిన గంజి చిరంజీవికి ఇవ్వటంతో మిద్దెల హరి తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ తమ సేవలను గుర్తించనపుడు పార్టీలో ఉండి ఏం ప్రయోజనం అంటూ గుడ్‌బై చెప్పటానికి అంతర్మథనంలో ఉండగా మంత్రి ఎపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్‌రెడ్డిలు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని విజయవాడకు రప్పించారు. ముగ్దురు కలసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమస్య వివరించారు. బిసిలను సంతృప్తిపరచుటకు మిద్దెల హరికి ఏదో ఒక పదవి ఇవ్వాలని వివరించారు. దాంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారులకు పదవి కల్పించాలని సూచించినట్లు సమాచారం. మిద్దెల హరి ని శాంతింపజేసారు.

## శారదా పీఠం వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త** విశాఖలో శ్రీ శారదా పీఠంలో శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ స్వరూపానందేంద్ర మహాస్వామి పీఠం ఉత్తరాధికారి శ్రీ స్మాత్మ్యానందేంద్ర సరస్వతి మహాస్వామి వారికి ఫలపుష్పాలు సమర్పించి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పీఠంలో వేంచేసి ఉన్న రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యపీఠపూజ, శారదా స్వరూప రాజశ్యామల మహా మంగళ హారతిలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి శిద్దా రాఘవరావును ఆశీర్వదించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, పీఠం జ్ఞాపిక అందజేశారు.



# తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ త్వరలోనే ప్రారంభం

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉపాధి కల్పించాలనే కల నెరవేరబోతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండలం లోని ఆలమూరు జగనన్న కాలనీ సమీపంలోని తోపుదుర్తి మహిళా సహకార డెయిరీలో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10వేల మందికి ఉపాధి కల్పించే తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ కోసం రాప్తాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన భూమిని అడిగితే ఎమ్మెల్యే కాజేసేందుకేనని కొందరు మాట్లాడారు. సహకార డెయిరీలో సభ్యత్వం కోసం చెలి ంచిన డబ్బు ఆయా గ్రామ సంఘాల ఖాతాల్లో ఉన్నా.. ఆ డబ్బులు వాడుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడంటూ మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కొడుకు తప్పుడు ప్రచారం చేశారు. బాధ్యత లేకుండా మాట్లాడారు. ఆలమూరు పక్కన జగనన్న లే అవుట్ సమీపంలో డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటిదాకా 17 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. ఎన్ని విమర్శలు వచ్చినా కేవలం నా నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మల జీవితాలు బాగుండాలనే ఉద్దేశ్యంతో డెయిరీ ఏర్పాటు విషయంలో వెనక్కు తగ్గలేదన్నారు. రాష్ట్రంలో సహకార డెయిరీ వ్యవస్థను మళ్లీ జీవం పోసేలా రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో విస్తరిస్తాయి. జిల్లాలో పాడిపై ఆధారపడి జీవిస్తున్న మహిళా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సహకార డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మా కుటుంబ సభ్యులంతా బాధ్యతగా తీసుకుని శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. సభ్యులంతా బాధ్యతగా తీసుకోవాలన్నారు. తోపుదుర్తి సహకార డెయిరీ చైర్మన్ తోపుదుర్తి నయనతారెడ్డి మ ఆట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటు విషయంలో గత నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అతి త్వరలోనే ప్రారంభం కానుంది. భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలకు గట్టుబాటు ధర కల్పించడంతోపాటు పాడి రైతులందరూ బాగపడాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుట్టారన్నారు.

మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని సంకల్పంతో డెయిరీని ప్రారంభిస్తున్నారన్నారు. డిఆర్‌డిఏపిడి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటుతో మహిళా రైతులు లాభాలబాటలో పయనిస్తారన్నారు. కరోనా మహమ్మారికారణంగా తోపుదుర్తి సహకార డెయిరీ నిర్మాణం కాస్త ఆలస్యమైందన్నారు. ఇప్పటి దాకా 95 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో అతి పెద్ద డెయిరీ ఇదేనన్నారు. ఎమ్మెల్యే దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఉపాధి కోసం డెయిరీ ఏర్పాటు చేస్తున్నారన్నారు.



# నారా లోకేష్ యువగళం పాదయాత్ర

## పోలీసులపై అచ్చెన్నాయుడు అనుచిత వాఖ్యలు

## కుప్పం పోలీస్ స్టేషన్‌లో 153 సెక్షన్ కింద కేసు నమోదు

**చిత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ప్రారంభరోజు కుప్పంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు పోలీసులపై చేసిన అనుచిత వాఖ్యలు ప్రస్తుతం దుమారం లేపుతున్నాయి. మాజీ మంత్రి అచ్చెన్నాయుడు పోలీసులపై చేసిన వాఖ్యలపై ఎస్పి రిశాంత్‌రెడ్డి సీరియస్ కాగా, జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘం, జిల్లా మాజీ పోలీసు అధికారుల సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో 153 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికలకు సమీపిస్తుండటంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురాడమే లక్ష్యంగా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం కుప్పం నుండి 400 రోజులు 4 వేల కిమీ మేరకు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన అచ్చెన్నాయుడు పోలీసులపై చేసిన వాఖ్యలు రాష్ట్ర వ్యాప్యంగా ప్రస్తుతం దుమారం లేపుతున్నాయి. జిల్లా పోలీసు అధికారుల సంక్షేమ సంఘ నాయకులు ఎస్పీ రిశాంత్‌రెడ్డిని కలిసి పోలీసులపై అనుచిత వాఖ్యలు చేసిన మాజీ మంత్రి, రాష్ట్ర దేశం అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్‌కు పునర్ వైభవం తథ్యం

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో** ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం వస్తుందని, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికరాంలోకి వస్తుందన్న నమ్మకం కలుగుతోందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇండియా టుడే-సి ఓటర్స్ సర్వే ఇందుకు ఉదాహరణ అని తులసిరెడ్డి అన్నారు. 2019లో జరిగిన గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ ఇండియా టుడే-సీ ఓటర్స్ మూడ్ ఆఫ్ ది నేషన్ తాజా సర్వే అంచనా ప్రకారం ఇప్పటికిప్పుడు లోక్ సభ ఎన్నికలు జరనిగితే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని తేలిందన్నారు. అంటే గత ఎన్నికల కంటే 139 లోక్ సభ సీట్లు పెరుగుతాయన్న మాట. దీన్ని బట్టి దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి భారీగా పుంజుకున్నట్లు అర్థమవుతోందని తులసిరెడ్డి అన్నారు. బిజెపి పాలనతో ప్రజలు విసిగిపోయారని, నిరుద్యోగం విళయ తాండవం చేస్తోందని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఎరువులు నిత్యావసరసరుకుల ధరలు, సామాన్యుడినికి అందుబాటులో లేవన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు బిజెపి పట్ల మరింత వ్యతిరేకత, అసంతృప్తి పెరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని దాదాపు 300 లోక్ సభ సీట్లు గెలుచుకుని కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని, జగన్‌పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక ఆంధ్రప్రదేశ్‌గా అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా తయారైందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగితే వైకాపా ఓడిపోవడం తథ్యమని జగన్‌కు అర్థమైందని, అందువల్లనే ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు గొంతెత్తకుండా అప్రజాస్వామిక, నియంతృత్వ చీకటి జీవో నెంబర్ 1ను జారీ చేశారన్నారు. ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని ఐ-పాక్ సర్వేలో ప్రస్తుతమున్న 25 మంది మంత్రుల్లో 20 మంది ఓడిపోతారని, మాజీ మంత్రులు 13 మందిలో 11 మంది ఓడిపోతారని తేలడం గమనార్హం. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా అమలు కావాలని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుంగేళ్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కావాలని, పోలవరం పూర్తి కావాలని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంటు తదితర విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. వీటిని సాధించే శక్తి ప్రాంతీయ పార్టీలకు లేదని, ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాధించగలదని ప్రజలు నమ్ముతున్నారన్నారు. కాబట్టి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న నమ్మకాన్ని తులసిరెడ్డి వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ దాదాఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎం గారూ! ప్రయాణికులకు రక్షణ ఎక్కడ సారూ?

## రైళ్లలో దోపిడీపై ప్రయాణికుడి లేఖ

**గుంతకల్లు రైల్వే, జనవరి 28 ప్రభాతవార్త:** ప్రయాణికుల రక్షన నిమిత్తం రైల్వే రక్షక దళ సిబ్బంది చురుగ్గా, మెలుకువగా విధులు నిర్వర్తిస్తున్నారని దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ కితాబు ఇచ్చిన ఇరవై నాలుగు గంటలలోపే రైళ్లలో దోపిడీలు, దొంగతనాలకు పాల్పడే దుండగులు సాక్షాత్తు రైల్వే డివిజనల్ కేంద్రమైన గుంతకల్లు రైల్వే జంక్షన్‌లోనే రెండు రైళ్లపై దాడి చేసి అడ్డువచ్చిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసి ప్రయాణికులకు చెందిన దాదాపు రూ.15.75 లక్షల రూపాయల విలువగల సుమారు 30 తులాల బంగారు ఆభరణాలను, మరో 30 వేల రూపాయల నగదును, విలువైన ఓ స్మార్ట్ ఫోన్‌లు గల బ్యాగును దోచుకెళ్లి రైల్వేకు గట్టి సవాల్ విసిరారు. భారతదేశం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వే సిబ్బందికి పంపిన తన సందేశంలో జోన్ అంతటా 146 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కీలకమైన ప్రయాణ సమయంలో ప్రయాణించే ప్రయాణికులకు తోడుగారక్షణ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నార. రైల్వే రక్షక దళం చురుగ్గా, మెలుకువగా విధులు నిర్వహిస్తుందని, తద్వారా ప్రయాణికులు నిశితంగా నిద్రపోతారనే వాస్తవాన్ని తాను నొక్కి చెబుతున్నానని ఆయన తన సందేశంలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం జరిగిన రోజు రాత్రే (శుక్రవారం తెల్లవారు జామున) దోపిడి దొంగలు బెగుళూరు నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571 బీదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై విరుచుకుపడి ప్రయాణికులకు చెందిన బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.

ఈ విషయమై బాధిత ప్రయాణికులు సంబంధిత రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ రైలు దోపిడీలు సాక్షాత్తు రైల్వే డివిజనల్ కేంద్రంలో జరగడం గమనార్హం. దోపిడి జరుగుతున్న సమయంలోప్రయాణికులు ఎంతగాకేకలు వేసినా, అర్ధనాధాలు చేసినా రైల్వే స్టేషన్‌లో గస్తీ నిర్వహించే జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది రాకపోవడం, టికెట్ చెకింగ్ సిబ్బంది సకాలంలో ఘటన స్థలానికి చేరకపోవడంతో ప్రయాణికులకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఏది ఏమైనా ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్, రైల్వేకాలనీలలో అసాంఘీక శక్తులు కార్యకలాపాలు పేట్రేగి పోతూన్నయని స్థానికులు వాపోతున్నారు.

# సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురుకుల గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాలెంటీర్లకుచెబితే దరఖాస్తు చేస్తారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ఇంటింటికి వెళజ్ల ప్రజలను పలకరిస్తూప్రభుత్వం మూడేళ్లలో మంజూరు చేసిన సంక్షేమ పథకాల లబ్దిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాటిపరిష్కారానికే సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధయక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, గురుగుంట్ల అంజన్‌రెడ్డి, గ్రామ సర్పంచు వెంకటనారాయణ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మల కుమారి, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఎంఈఓ నరసింహరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పిభ్రవరి 3వ తేదిన ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 7 ఎంపీపీ అధ్యక్షులు, 11 ఎంపీపీ ఉపాధ్య క్షులు, ఆరు కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 3వ తేదిన ఎన్నికను నిర్వహి స్తారు. మండల పరిషత్ ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నికను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి జనవరి 30న నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. అనకాపల్లి జిల్లాలోని కొటవురట్ల, ఎన్టీఆర్ జిల్లాలోని మడికెర కోఆప్టెడ్ సభ్యులు ఎన్నిక చేపట్ట నున్నారు. ఎస్. రాయవరం, పిడుగురాళ్ళ, సంతమాగు లూరు, ఆలూర్, విడపనకల్లు, చెన్నేకొత పల్లి మండ లాల అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ జరుగనున్నది. రాష్ట్రం లో వివిధ కారణాల వలన మండల పరిషత్ చైర్మను .వైఎస్ చైర్మన్ ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పిబ్రవరి 3వ తేది ఉదయం ఆయా పరిషత్‌ల్లో ఉద యం 11గంటలకు సమావేశాల్లో ఎన్ను కుంటారు.

# ఆణిముత్యాల్లా ఉమ్మడి అనంత

## - వైభవంగా అనంత ఆణిముత్యాల పురస్కార ప్రదానోత్సవం



మాట్లాడుతున్న సినీ నటుడు బాబుమోహన్

**పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త:** ఉమ్మడి అనంతపురం జిల్లా ఆణిముత్యాల ల్లా అని పలువురు వక్తలు అభివర్ణించారు. వివిధ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మేధావులను అనంత ఆణిముత్యాల పేరుతో పురాస్కారాలు అందించే కార్యక్రమం సాహితీ గగన్ మహల్ట్రస్టు ఆధ్వర్యంలో లాయర్ ప్రతాప్‌రెడ్డి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి బాబా విన్సెంట్ ఫెర్రర్ వంటి వారితోపాటు ప్రపంచ దేశాల్లో ఇతర రంగాల్లో ఉన్నత పదవుల్లోఎందరో ప్రముఖులు ఉన్నారన్నారు. సాహితీ గగన్ మహల్ ట్రస్టు పేరున వారిని గుర్తించి పురస్కారాలు అందించడం గొప్పదనం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే కరువు కాటకాలు, ఫ్యాక్షనే కాదు, మంచి మనసున్న మనుషులు, మేధావులకు నిలయమన్నారు. వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన వారు ఉన్నారన్నారు. ఈ విషయాన్ని బయటి ప్రపంచానికి కూడా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పెనుకొండకు చెందిన ప్రతాప్‌రెడ్డి సాహితీ గగన్ మహల్ పేరుతో ఓ ట్రస్టును స్థాపించి మూడేళ్లకో మారు దేశ విదేశాల్లో ఉన్న ఉమ్మడి జిల్లాకు చెందిన వారిని గుర్తించి వారికి అనంత ఆణిముత్యాలు పేరుతో పురస్కారాలు అందించడం ఆయన గొప్పతనం అన్నారు. 2021లో కోవిడ్ వల్ల వాయిదా వేసి నేడు ఈ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ జిల్లాలో పుట్టిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత పదవుల్లో ఉన్నారు. అనంత ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా అలాంటి వారి చరిత్రను తెలుసుకునే అవకాశం మనందరికీ లభించడం అదృష్టమన్నారు. ఈ ఏడాది 23 మందికి అనంత ఆణిముత్యాల పురస్కారాలు ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. పురస్కారం అందుకున్న వారు.. : జస్టిస్‌ప్రవీణ్‌కుమార్, వాణికోల, వైవికె మోహన్, డా.ప్రసాద్ కైపా, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బ్రిగేడియర్ డా.ఆర్ఎస్.మూర్తి, మాజీ హెచ్ఓడి రేడియాలజీ, డా.శ్రీకాంతం ప్రముఖ సంగీత విద్వాంసుడు బ్రదీనారాయణ మూర్తి డైరెక్టర్ ఆఫ్ఇస్రో, ఐపిఆర్‌సి నాయక్, ఐఆర్ఎస్ మఠం వెంకటరావు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలే హరిలాల్ జీఆర్ రాధిక, ఏకే ఖాన్, విశాల ఫెర్రర్, నారాయణస్వామి, జింక రంగా జనార్ధన్, రాళ్ల అనంతయ్య, రాహుల్, రామకృష్ణ, ప్రియాంక, సి.ప్రభాకర్‌రెడ్డి, కళాసాగర్, విజయ్‌కుమార్, ఖండే చిన్న, అంజనమ్మ, ఏలిక రాధిక, నాగరాజులు పురస్కారాలు అందుకున్నారు.

# బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అధ్యయన సమావేశం



**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో** స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బోయ/వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఐ.ఆనంద్ శామ్యూల్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ సంబంధిత వర్గాల ప్రజలతో అధ్యయన సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్‌పర్సన్ ఆనంద్ శామ్యూల్ కుమార్, ఎంపి తలారి రంగయ్యలు సంబంధిత వర్గాల అభిప్రాయాలు, ప్రతిపాదనలు స్వీకరించారు. బోయ/వాల్మీకి సంఘాల నేతలు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేశారు. బిసి(ఏ) జాబితాలో ఉండటం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడుతున్నామని బోయలు ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఏరా ్పటుపై బోయ/వాల్మీకి సంఘాల నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్టీ సంఘాల నేతలు తమ వాదన వినిపించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సాధికార, సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నా దొర, సంబంధిత వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంక్ గ్యారంటీల చీటింగ్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ కాంట్రాక్టులు పొందే బడా కంపెనీలకు అవసర మయ్యే బ్యాంక్ గ్యారంటీలు నకిలీవి ఇస్తూ ఓవైపు కంపెనీల నుంచి డ బ్బులు గుంజుతూ మరోవైపు సర్కారును మోసం చేస్తున్న ఓ ముఠాను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంక్ గ్యారంటీల పత్రాలతో పాటు చెక్ పుస్తకాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ శనివారం మీడియాకు వెల్లడి ంచారు. నగరంలోని హర్షితా గ్రూప్ ఇన్‌ఫ్రా అనే కంపెనీ మైనింగ్ కాంట్రాక్టులు నిర్వహిస్తుంటుంది. ఈ కంపెనీ తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల మైనింగ్ కాంట్రాక్టులు చేస్తోంది. అయితే ఈ కంపెనీ అధికారులకు వరంగల్‌కు చెందిన గొడిశాల నాగరాజు (45) అనే న్యాయవాది పరిచయమయ్యాడు. రుణాలు ఇప్పించే ఏజెంట్ కూడా అయిన ఇతను హర్షిత గ్రూప్ అధికారులకు ఒక సమావేశంలో పరిచయమై తాను బ్యాంక్ గ్యారంటీలను సమకూర్చే పనులు కూడా చేస్తానని, ఇందుకు కమీషన్ తీసుకుంటానని నమ్మబలికాడు. నాగరాజు మాటలు నమ్మిన హర్షిత గ్రూప్ అధికారులు ఈ విషయాన్ని కంపెనీ నిర్వాహకులకు చెప్పారు. వారు కూడా వెనుక ముందు చూడకుండా ఇది నిజమని నమ్మారు. అనంతరం కరీంనగర్‌లో హర్షిత గ్రూప్ చేబట్టిన మైనింగ్ కాంట్రాక్టు పనులకు సంబంధిత సర్కారీ విభాగాల అధికారులు బ్యాంకు గ్యారంటీలు అడగగా ఇదే సమయంలో నాగరాజు తన అనుచరులైన రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన నరేష్ శర్మ (52), కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్ (56), సుబ్రజిత్ ఘోషల్ (31)లతో కలిసి కోల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ పేరిట వున్నట్లుగా 2.25 కోట్ల రూపాయల నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలు సమకూర్చాడు. కాగా ఈ నకిలీ బ్యాంక్ గ్యా రంటీ పత్రాల తయారీ వెనుక కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లు కీలకంగా వ్యవహరించారు. కాగా నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాల విషయం హర్షిత గ్రూప్ నిర్వాహకులకు తెలియదు. వారు వీటిని అసలైనవిగా నమ్మి నాగరాజుతో పాటు అతని అనుచరులకు 14 శాతం కమీషన్ అంటే 47 లక్షల రూపాయలు ముట్టచెప్పారు. అయితే హర్షిత గ్రూప్ ఇచ్చిన బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ పరిశీలన చేయగా ఇవి నకిలీవని తేలింది. దీనిపై కో ల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ అధికారులను సంప్రదించగా ఇదంతా నకిలీవని వారు కూడా తేల్చారు. దీంతో బ్యాంక్ అధికారులతో పాటు హర్షిత గ్రూప్ నిర్వాహకుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ఈ గోల్‌మాల్‌కు పాల్పడ్డ నాగరాజుతో పాటు అతని అనుచరులు నరేష్ శర్మ, నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లను శనివారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 60 నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలతో పాటు ఐదు సెల్‌ఫోన్లు, రెండు చెక్ బుక్కులను జప్తు చేశారు. సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం అదనపు డిసిపి మహేందర్, ఎసిపి మోహన్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ నేరగాళ్లను అరెస్టు చేసింది. నిందితులను రిమాండుకు తరలించారు.

## ఎగ్జిబిషన్‌లో మహిళలను వేధించిన ఘటనల్లో 41 మంది అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** నగరంలో జరుగుతున్న ఎగ్జిబిషన్‌ను చూసేందుకు వస్తున్న సందర్శకుల్లో మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్న 41 మంది ఈ వ్‌టీజర్లను షీ బృందాల పోలీసులు అరెస్టు చేశారు. ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు రోజు 50 వేల మంది వరకు వస్తుండగా వారంత రాల్లో ఈ సంఖ్య లక్ష మంది వరకు వుంటోంది. ఈ సమయంలో కొందరు ఈవ్‌టీజర్లు, నేరగాళ్లు కావాలని మహిళలను వేధిస్తున్న ఉదంతాలపై షీ బృందాలు నిఘా వుంచాయి. ఇప్పటి వరకు 41 మంది ని అరెస్టు చేసి వారిని కోర్టులో హాజరు పరచగా వీరికి మూడు రోజుల నుంచి పది రోజు ల వరకు జైలు శిక్ష పడింది. కాగా మహిళలను ఇబ్బందులకు గురిచేసే వారి విషయంలో కఠినంగా ఉంటామని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో నటుడు శరత్‌కుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ప్రముఖ సినీ నటుడు, ఆల్ ఇండియా సమతువ మక్కల్ కచ్చి అధ్యక్షుడు శరత్‌కుమార్ భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాలు,ఇతర అంశాలపై కవితతో ఆయన చర్చించినట్లు సమాచారం.



# సీమకు ద్రోహం చేసిన వారిని రాయలసీమ పొలిమేర్లదాకా తరిమి కొట్టండి

## - ధ్వజమెత్తిన రాజ్యసభ మాజీ సభ్యుడు తులసిరెడ్డి

**కదిరి, జనవరి 28 ప్రభాతవార్త:** రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రిలను సీమ పొలిమేర్ల దాకా తరిమి కొట్టాలని మాజీ రాజ్య సభ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ మీడియా చైర్మన్ జాతీయ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కులు మూడు ప్రధాన పార్టీలు టిడిపి, వైకాపా, బిజెపిలకు ఏ మాత్రం హక్కు లేదన్నారు. రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహువు, కేతువులుగా ఉన్నాయని వారు విమర్శించారు. వీరి పాలన రాయలసీమకు నవరత్నాలు మాట దేవుడెరుగు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయలేదన్నారు.

# జవాబుదారీ పెరగాలి

≫ వనరుల పెంచేదిశలో ఆయా ప్రభుత్వ శాఖ ల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రేషన్, స్టాంప్స్, జీఎస్టీ, ఎక్సైజ్‌శాఖలపై సీఎం జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టినట్లు స్పష్టం చేస్తున్నారు.ఏసీబీకి సంబంధించిన యాప్‌కు విస్తృత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన స్పష్టీకరిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏసీబీ నెంబరు 14400తో పోస ్టర్‌లు ఏర్పాటు చేయాలంటున్నారు. అవినీతిపై ఎవ్వరికి ఫోన్ చేయాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద.గ్రామసచివాలయాల వద్ద సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. కాల్స్ సెంటర్లకు వచ్చే నెంబర్లపై దృష్టి సారించాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై అంతగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఇటీవల ఆయా వ్యవస్థల్లో కీలకంగా రా ష్ట్రానికి ఆదాయవనరులను సమకూర్చే విభాగాలపై సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలతో దాడులు జరిగాయి.స్టాంప్ డ్యూటీలు, చలనాలు ఇతరత్రా రావాల్సిన ఆదాయం అనుకున్నంత రాకపోవడం దృష్టి పెట్టాలని సూచించారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు అందించే శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోకి నకిలీ చలాన్లు ఎలా వచ్చాయని,ఏసిపి దాడులు చేస్తే తప్ప ఈ వ్యవహారం వెలుగులోకి రాలేదన్నారు. ఈ విషయంలో మన ప్రభుత్వం ఘాటుగా స్పందించిన ఫలితంగా ఈ అవనీతి వ్యవహారాన్ని అరికట్టగలిగామన్నారు.గ్రామ సచివాలయాల ఉద్యోగులకు సంబంధించి క్షేత్రస్థాయి నుండి ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెప్పించుకోమని, అవినీతిపై ఎవరికి కాల్ చేయాలో ప్రతి ఆఫీసులోనూ ఫోన్ నెంబరును అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ నెంబరు ఉండాలని, కాల్‌సెంటర్‌కు వచ్చే కాల్స్ మీద కూడ అధికారులు దృష్టి పెట్టాలని,కాల్ సెంటర్ మీద అధికారులు ఓనర్‌షిప్ తీసుకోవాలని పేర్కొన్నారు.అవినీతిని నిర్మూలించడానికి సరైన ఎస్ఓపీలను తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాదు,అన్ని కార్యాలయాల్లో చలానాల చెల్లింపు ప్రక్రియలను పరిశీలన చేయాలని ఆదేశించారు. సాఫ్ట్‌వేర్ మొత్తాన్ని నిశితంగా పరిశీలన చేశామని,అవినీతికి చోటు లేకుండా పూర్తి స్థాయిలో మార్పులు చేసామని ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులు ఆయనకు వివరించారు. మీ-సేవల్లో పరిస్థితులపై కూడ పరిశీలన చేయాలని సిఎం ఆదేశించారు. కనీసంగా వారం-పది రోజులకు ఒకసారి అధికారులు సమావేశం కావాలన్నారు. ఆదాయవనరులు, పరిస్థితులపై సమీక్ష చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ రంగాల వారీగా సమీక్ష చేయాలన్నారు. ప్రతి సమావేశంలో ఒక రంగంపై సమీక్ష చేయాలని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును తదుపరి వారంలో పరిశీలన చేయాలన్నారు. మద్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

మద్యం అక్రమ రవాణా, కల్తీలపై ఉక్కుపాదాన్ని మోపాలని, మద్యం వినియోగాన్ని తగ్గించడానికి పలు చర్యలు ఇప్పటికే తీసుకున్నామని,దీనివల్ల సరిహద్దుల నుండి అక్రమంగా రాష్ట్రంలోకి మద్యం వస్తోందని, ఇలాంటి వ్యవహారాలపై ఖచ్చితంగా ఉక్కుపాదాన్ని మోపాలని ఆయన ఆదేశించారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు.ప్రభుత్వ కార్యాలయాల్లో కార్య నిర్వాహకవ్యవస్థలో జవాబుదారీతనంతో పాటు పారదర్శకత,నిబద్ధత ఉండాలని స్పష్టీకరించారు.



## నాగాయలంకలో వైఎస్సార్సీ వర్గాల మధ్య ఘర్షణ

### విబేధాలు లేవన్న ఎంపి శౌరి, ఎమ్మెల్యే సింహాద్రి

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా రాజకీయాల్లో వర్గ్గ విబేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి.బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎంఎల్ఏ సింహాద్రి వర్గీయుల నడుమ దీర్ఘకాలం నుంచి పచ్చగడ్డి వేసే ్ట పండే పరిస్థితులు ఉన్నాయి.ఈ క్రమంలో నాబార్డు చైర్మన్ షాజీ నాగాయలంక పర్యటనకు వచ్చారు.ఎంపీ బాలశౌరి.ఎంఎల్ఏ సింహాద్రి రమేష్ వర్గాలు ఈ కార్యక్రమానికి వచ్చారు.ఎక్కడ రెగిదేమో ఉన్నట్లు రెండు వర్గాలు వాగ్వాదానికి దిగారు.రమేష్ వర్గీయులు శౌరి మద్దతుదారులను చెప్పులుచు ్కకుని బాదేసారు.దాంతో గోడవ మునిగింది.రెండు వర్గ్గలను వీడదీసేందుకు పోలీసులు ప్రయత్నించి చేతులు ఎత్తేశారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్ నేతలు ఓ ఎలక్ట్రానిక మీడియా కేమెరా.పోన్‌ను లాక్కుని పగలగొట్టారు.తమ మధ్య ఉన్న చిన్నవివాదమే పరిష్కరించకుంటామన్న వీడియో తీస్తుంటే సెల్ విసిరేసామని ఎఎంఎల్ వర్గీయులు చెబుతున్నారు.ఇటీవల సీఎం పర్యటన సందర్భంలో ఎంపీ,ఎల్ఏ వర్గ్గల నడుమ ప్లేక్సీల వివాదం నెలకుంది.ఈ వివాదంపై క్లారిటీ ఇస్తూ ఎంఎల్ఏ రమేష్ మాట్లాడుతూ ఎంపీ శౌరికి మధ్య విబేదాలు లేవన్నారు.ఒక కార్యకర్త ఉత్సహంతో ఈ వాగ్వాగం జరిగిందన్నారు.సరిదిద్దుకుంటామని తెలిపారు.బలమైన పార్టీలో ఇటువంటి సాధారణమని తామేపప్పుడు కలిసే ఉంటామని, ప్రత్యర్థులకు చొటివ్వమని శౌరి స్పష్టం చేసారు.

## గ్రూప్-4లో కలిపిన మరో 141 పోస్టులు

### బిసి గురుకులాల్లోని జూనియర్ అసిస్టెంట్ పోస్టులను చేర్చిన కమిషన్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-4 పోస్టుల్లో మరో 141 పోస్టులను చేర్చుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్ణయం తీసుకుంది. గ్రూప్-4కు సంబంధించి 9163 పోస్టులకు మొదట డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేయగా ఆ తరువాత కొన్ని పోస్టులను తగ్గించారు. ఇప్పుడు బీసీ గురుకుల పాఠశాలల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో.. అందుకు సంబంధించిన 141 పోస్టులను కూడా గ్రూప్-4లో చేర్చుతున్నట్టు కమిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. వాటిలో బాలుర గురుకులాల్లో 86 పోస్టులు.. బాలికల గురుకులాల్లో 55 పోస్టులు కలిపి మొత్తం 141 పోస్టులను కూడా గతంలో ఉన్న 289 పోస్టులకు జత చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఈ పోస్టులకు అర్హులుగా పేర్కొన్నారు. దీంతో గ్రూప్-4లో మొత్తం 8180 పోస్టులు ఉంటాయని కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. గ్రూప్-4లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30 వరకు అవకాశం ఉంది. అయితే ఇప్పుడు అదనంగా మరో 141 పోస్టులను చేర్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును పెంచుతారా? లేదా? అనేది కమిషన్ స్పష్టం చేయలేదు.

## ఉచిత వైద్య శిబిరాలతో దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించవచ్చు

కొల్లిపర,జనవరి 28 ప్రభాతవార్త:

ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయటం వలన దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించటానికి అవకాశం ఉందని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర జింఖానా గ్రౌండ్స్‌లో కనపర్తి బెన్‌హర్‌బాబు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ పిల్లి రాధిక,తహశీల్దార్ నాంచారయ్యతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం కూడా పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తుందన్నారు. అనంతరం డాక్టర్ ఫిరోజ్‌ఖాన్,డాక్టర్ ప్రియదర్శినిలు 300 మంది రోగులను పరిక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు.కార్యక్రమంలో కనపర్తి ఏసురత్నం,కనపర్తి కృపాదాసు,పిల్లి గంగాధర్‌రావు,మంద్రు రాజు పాల్గొన్నారు.

## వాహనదారులందరూ హెల్మెట్ దరించాలి

**కొల్లిపూర,జనవరి 28 ప్రభాతవార్త:**

వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని ఎస్ఐ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు .శనివారం మండల పరిధిలోని తూములూరు,



కొల్లిపర గ్రామాల్లో ఎస్ఐ రవీంద్రరెడ్డి తన సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్‌పై గ్రామ నడిరోడ్డు సెంటర్‌లో అవగాహన కలిగించారు,ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ దరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు.మీ కుటుంబసభ్యులు జీవితాలు మీ మీద ఆధార పడి ఉందన్నారు.కార్యక్రమంలో ఎఎస్ఐ సాంబశివరావు,హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మూల్యాంకనంపై అవగాహన కల్పించలేదు

## ఒక సంస్థకు అప్పగించడం కోసమే నిబంధనల రూపకల్పన

### ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిం చనున్న ఆన్‌లైన్ మూల్యాంకనంపై లెక్చరర్లకు అవగాహన కల్పించకుండానే టెండర్లను పిలిచా రని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(జీజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. స్టేక్ హోల్డర్లకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా టెండర్లను పిలవడమేంటనీ ప్రశ్నించారు. ఒక సంస్థకు టెండర్లను కట్టబెట్టడం కోసం నిబంధనలను రూపొందించారని మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శనివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియాకు తెలిపారు.

ఇంటర్ విద్యా మండలి వార్షిక మీటింగ్‌లో ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం చేయాలని నిర్ణయం తీసుకున్నారని.. అయితే అది కొన్ని లాంగ్వేజెస్‌కు సంబంధించిన జవాబు పత్రాలను మాత్రమే ఈ ఏడాది ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేసి వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం మిగిలిన సబ్జెక్టులపై ఆలోచన చేస్తామని గతంలో జరిగిన బోర్డు మీటింగ్ అనంతరం ఇంటర్ బోర్డు ఛైర్మన్ అయిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాకు చెప్పారని ఆయన గుర్తు చేశారు.

కానీ ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మాత్రం అందుకు విరుద్ధంగా ఈ ఏడాది నుంచే లాంగ్వేజెస్‌తోపాటు హ్యూమాని టీస్(ఆర్ట్స్ అండ్‌న కామర్స్)తోపాటు ఒకేషనల్ విద్యార్థుల జవాబు పత్రాలను కూడా కలిపి మొత్తం 35 లక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్ మూల్యాంకనం చేయడానికి టెండర్లను పిలిచారని తెలిపారు. ఇంత పెద్దమొత్తం ఆన్‌లైన్ మూల్యాంకనం చేసే సంస్థలు రాష్ట్రంలో ఉన్నాయా? అని సందేహం వ్యక్తం చేశారు. గతంలో ఇంటర్ బోర్డులో ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిపిన సంస్థకు టెండర్లను కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే టెక్నికల్ విద్యా శాఖలోని ఒక వ్యక్తితో నిబంధనలను రూపొందింప చేశారని మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ఆ సంస్థకు అనుగుణంగానే నిబంధనలను రూపొం దించారని మండి పడ్డారు. ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఇప్పటి వరకు ఇంటర్ బోర్డులోని అధికారులకు గానీ.. ఇతర ఉన్నత అధికారులకు గానీ సమాచారం ఇవ్వలేదన్నారు. ఇక మూల్యాంకనంలో ప్ర త్య క్షంగా పాల్గొ నాల్సిన లెక్చరర్లకు అయితే కనీసం విషయం కూడా ఇప్పటి వరకు



అధికారికంగా చెప్పలేదన్నారు. ఇంత గోప్యంగా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి మాటలను కూడా లెక్క చేయడకుండా ఏకంగా మూడు సంవత్సరాలకు టెండర్లను పిలవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాకు మంత్రి అధికారికంగా చెప్పినల మాటలను కాదని తన ఇష్టానుసారం టెండర్లను ఎలా పిలిచారని ప్రశ్నించారు. ఇది మంత్రికి తెలియకుండానే జరిగిందా? లేకపోతే మంత్రిని తప్పించడం కోసం కావాలని చేస్తున్నారా? అనే అను మానాలు కలుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా 9 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దీనిపై స్పందించాలని కోరారు.

# ఫిబ్రవరి 26న కొలకలూరి పురస్కారాల ప్రదానం

## యార్లగడ్డ, ఆనందాచారి, ఆకెళ్ల, డా. ఎం.దేవేంద్ర, డా.ఎ.ఎ.నాగేంద్ర ఎంపిక

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఈ యేడాదికి ప్రతిష్టాత్మక కొలకలూరి పురస్కారాలకు సుప్రసిద్ధ సాహితీ ప్రముఖులను ఎంపిక చేశారు. సాహిత్య స్రష్టల గ్రంథాలు పరిశీలించి, ప్రముఖ సాహితివేత్తల అభిప్రాయల కనుగు ణంగా ఈ పురస్కారాలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తెలిపారు. 'కొలకలూరి భాగీరథీ' కవితా పురస్కారానికి 'పచ్చికడుపు వాసన' కవితా సంపుటి రాసిన యార్లగడ్డ రాఘవేంద్రరావును, 'ఇక ఇప్పుడు' కవితా సంపుటి రాసిన కటుకోజ్వల ఆనందాచారిను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికకు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్య జి.దామోదం నాయుడు, యాకూబ్ న్యాయమూర్తులుగా వ్యవహరించారు. 'కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారానికి 'ఆకెళ్ల నాటికలు' నాటికా సంపుటి రాసిన ఆకెళ్ల వెంకట సూర్యనారాయణను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు న్యాయమూర్తులుగా ఆచార్య కె.దామోదర నాయుడు, డాక్టర్ కుందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ వి.ఆర్.రాసాని వ్యవహరించారు. 'కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం'కు 'తెలంగాణ కథ-వర్తమాన జీవన చిత్రణ' పరిశోధన గ్రంథకర్త డాక్టర్ ఎం.దేవేంద్రకు, 'రాచపాళెం సాహిత్య విమర్శ-సమగ్ర అధ్యయనం' పరిశోధన గ్రంథానికి డాక్టర్ ఎ.ఎ.నాగేంద్రలను ఎంపిక చేశారు. వీరి ఎంపికకు న్యాయ మూర్తులుగా ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ వ్యవహరించారు. ఫిబ్రవరి 26న మా అమ్మ జయంతి, వర్ధంతి రోజున పురస్కార గ్రహీతలకు నగదు, మెమొంటో, శాలువతో ప్రదానం చేయ నున్నట్లు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తెలిపారు.

# రెండో టి20లో అమీతుమీకి టీమిండియా సిద్ధం



## లక్నో వేదికగా కివీస్‌తో రెండో మ్యాచ్

**న్యూఢిల్లీ, జనవరి 28:** న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన టీమిండియా టి20 సిరీస్‌లో తలవాల్చింది. రాంచీ వేదికగా జరిగిన తొలి టి20లో కివీస్‌చేతిలో 21పరుగుల తేడాతో భారత్ ఓడింది. దాంతో సిరీస్‌లో నిలవాలాంటే రెండో టి20లో భారత్ తప్పక నెగ్గాలి. లక్నో వేదికగాజరిగే ఈ మ్యాచ్‌లోభారత్‌నెగ్గితే సిరీస్ విజేత మూడో టి20లో తేలుతుంది. అలాకాకుండా రెండో టి20లోనూ భారత్ ఓడితేమాత్రం మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కివీస్‌వశం అవుతుంది. ఈక్రమంలో ఇరుజట్లమధ్య హోరాహోరీ తప్పదు. ఈ మ్యాచ్ రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతున్నది. ఈమ్యాచ్‌లో భారత్ ఒకమార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గత కొంతకాలంగా విఫలం అవుతున్న దీపక్ హుడాను పక్కనపెట్టి ఆతడిస్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే రెండో టి20లో పృథ్వీషా ఆడేది ఖాయం. రంజీట్రోఫీలో పరుగుల ర్యాలీ తీసిన పృథ్వీషా అంతర్జాతీయ వేదికపై తనను తాను నిరూపించుకునేందుకు సిద్ధం అయ్యాడు. తొలి టి20లో పేలవ ప్రదర్శనచేసిన అర్షదీప్‌సింగ్‌తోపాటు ఉమ్రాన్‌మాలిక్‌లకు ఇదే చివరి అవకాశం. వీరు మరోసారి విఫలం అయితే మాత్రం జట్టునుంచి తప్పించేస్తారు. ఇక తొలి టి20లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన ప్లేయర్లు రాణించలేదు. ఓపెనర్లు గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు రాహుల్‌త్రిపాఠి తొలి టి20లో విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ 47 పరుగులుచేసినా స్వేచ్ఛగా ఆడలేకపోయాడు. ఇక హార్దిక్ కూడా నిరాశపరిచాడు. వీటినిభారత్ సరిదిద్దుకోవాల్సి ఉంది. రెండో టి20కి తుదిజట్టు హార్దిక్ పాండ్యా, పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్ కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, శివమ్‌మావి, ఉమ్రాన్‌మాలిక్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.



### ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్

## టైటిల్ విజేత సబలెంకా

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 మహిళల సింగిల్స్ టైటిల్‌ను బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నంబర్‌రెండో ర్యాంకర్ అరినా సబలెంకా సొంతంచేసుకుంది. శనివారంజరిగిన ఫైనల్‌లో సబలెంకా 4:6, 6:3, 6:4 తేడాతో రిబకినాను ఓడించింది. తొలిసారి ఆసీస్ ఓపెన్ ఫైనల్‌చేరిన సబలెంకా కెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్‌టైటిల్. రెండు గంటల 28 నిమిషాలపాటుజరిగిన ఈమ్యాచ్‌లోమూడు సెట్లు జరిగాయి. తొలిసెట్‌ను 4:6తేడాతో కోల్పోయిన సబలెంక తర్వాత పుంజుకుని జయభేరి మోగించింది. రెండోసెట్‌లో సబలెంక బలమైన సర్వీస్‌షాట్లతోపాటు ఫోర్ హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతోప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరిచేసింది. 6:3 తేడాతో రెండోసెట్‌ను గెలుచుకున్న సబలెంక కీలకమైన మూడోసెట్‌లోనూ రిబకినాను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఆరంభంనుంచి ఆధిపత్యం చెలాయిస్తూ 6:4 తోసెట్‌సొంతంచేసుకుని విజేతగా నిలిచింది. కెరీర్‌లో తొలిగ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక సంతోషాన్ని తట్టుకోలేకపోయింది. టెన్నిస్‌కోర్టులోనే పడుకుని వినూత్నరీతిలో సంబరాలు చేసుకోడంతో పాటు భావోద్వేగానికి లోనయింది. తనకోచింగ్‌సిబ్బంది కుటుంబసభ్యులు కూడా సబలెంక సంబరాల్లో పాలుపంచుకున్నారు. సబలెంక తనివితీరా ఏడ్చి తర్వాత ప్రత్యర్థిని కౌగలించుకుంది.

## వచ్చే నెలలో మహిళల ఐపిఎల్ వేలం




**న్యూఢిల్లీ:** దేశంలో మహిళల ఐపిఎల్ క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తెస్తోంది బిసిసిఐ. ఈఏడాదినుంచి మహిళల ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ సిద్ధం అయింది. దీనికి వుమన్ ప్రీమియర్‌లీగ్ అనికూడా పేరు పెట్టింది. ఐదుజట్లు ఈ లీగ్‌లోఉంటాయి. ఇందుకు సంబంధించిన ఐదు టీమ్స్‌కూడా బిసిసిఐ ప్రకటించింది. అహ్మదాబాద్; ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నోజట్లు మహిళల ఐపిఎల్‌లో పాల్గొంటు న్నాయి. జట్లను ప్రకటించ డంతో ఇపుడు ప్లేయర్ల వేలంపై బిసిసిఐ ఫోకస్‌పెట్టింది. ఫిబ్రవరి పది లేదా 11 తేదీల్లో వేలంవేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు జట్లకు కూడా రూ.12 కోట్ల పర్సుమనీ ఉంటుంది. అంటే వేలంలో ప్రతిజట్టుకూడా 12 కోట్లను మాత్రమే ఉపయోగించాలి. పురుషుల వేలంతోపోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక ప్రతిజట్టుకూడా వేలంలో 15మందికి తగ్గకుండా 18 మందికి మించకుండాప్లేయర్లను కొనుగోలు చేయాలి. వారికోసం 12కోట్లవరకూ ఖర్చుచేయవచ్చు. క్యాప్డ్ ప్లేయర్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించారు. 50 లక్షలు, 40 లక్షలు, 30 లక్షలు కనీస ధరనిర్ణయించారు. ఇక అన్ క్యాప్డ్ జాబితాను రెండుబేస్ ప్రైజ్‌లుగా విభజించారు. రూ.20, రూ.10లక్షలుగా ఉండే ఛాన్స్‌ఉంది. తొలి ఎడిషన్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని వినిపిస్తోంది. గ్రూప్‌దశలో ఒకజట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడాలి. అనంతరం లీగ్‌టాపర్‌నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2,3 స్థానాల్లోనిలిచిన జట్లు క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడతారు. క్వాలిఫయర్‌లోనెగ్గిన మ్యాచ్ ఫైనల్‌లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది. వేలం పూర్తయ్యాక బిసిసిఐ వుమన్‌ప్రీమియర్లఈగ్‌కు సంబంధించి షెడ్యూలునుప్రకటిస్తారు. ఇటీవలే ముగిసిన బిడ్లలో ఐదు ఫ్రాంచైజీలు బిసిసిఐకి రూ.4669.99 కోట్ల ఆదాయంఇచ్చాయి. అహ్మదా బాద్ జట్టును 1289కోట్లకు ఆదానిస్పోర్ట్స్‌లైన్, ముంబయి జట్టును రిలయన్స్‌కు చెందిన ఇండియావిన్‌స్పోర్ట్స్ 912.99 కోట్లు, బెంగలూరును 901 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ఢిల్లీజట్టును 810కోట్లకు జెఎస్‌డబ్ల్యు, జిఎంఆర్ సంస్థ, లక్నోజట్టును 757 కోట్లకు క్యాప్రిగ్లోబల్ హోల్డింగ్స్‌సొంతంచేసుకున్నాయి.



## ఉమ్రాన్‌ను రెండో మ్యాచ్‌లో తప్పించండి

### మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింత సూచన

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన తొలి టి20లో భారత జట్టు ఓటమి పాలయింది. ఈక్రమంలో రెండోమ్యాచ్‌లోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు టి20ల సిరీస్‌లో పోటీలో ఉండాలంటే ఈమ్యాచ్‌లోభారత్ గెలవాల్సిందే. ఈ క్రమంలోనే మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింతసలహా ఇచ్చాడు. వచ్చే మ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌ను జట్టులోనుంచి తీసేయాలనిసూచించాడు. ఆతనిస్థానంలో మరో బ్యాటర్‌ను తీసుకోవాలనిచెప్పాడు. తొలిమ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌కు బౌలింగ్‌చేసే అవకాశ ంఎక్కువరాలేదు. కెప్టెన్ పాండ్యాకేవలం ఒక్క ఓవర్‌మాత్రమే ఉమ్రాన్‌చేత వేయించాడు. ఆతడు ఆ ఓవర్‌లో 16 పరుగులు ఇవ్వడంతో మళ్లీ బౌలింగ్ చేయించలేదు. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లోరాణించారు. ముఖ్యంగా వాసింగ్టన్‌సుందర్ రెండు కీలక వికెట్లు తీయడంతోపాటు అర్థసెంచరీకూడాచేసాడు. కానీ టీమిండియాకు ఓటమి మాత్రం తప్పలేదు. అయితే తమది చాలా యంగ్‌టీమ్ అని ఇలాంటివైఫల్యాలు తప్పవని హార్థిక్ చెపుతూ వీటినుంచి విలువైన పాఠాలు నేర్చుకుంటామన్నాడు. ఈమ్యాచ్‌లో మిగిలిన ప్లేయర్లుకూడాపెద్దగాఆనించలేదు. అర్షదీప్‌సింగ్ ఏకంగా 51పరుగులు ఇచ్చేసాడు. అయినాసరే జాఫర్‌మాత్రం ఉమ్రాన్ బౌలింగ్‌లో వేరియేషన్‌లేదన్నాడు. వేసిన తొల ఇఓవర్‌లో కటర్ డెలివరీలు వేయాలని, కానీ ఉమ్రాన్ అలాచేయలేదన్నాడు. రెండోమ్యాచ్‌లో ఆతడిని తీసేయాలనిసూచించాడు.

## బిజీ షెడ్యూళ్లపై పునరాలోచన చేయాలి



### దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబి డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా లీగ్‌లు రావడంతో ఆటగాళ్లు ఫార్మాట్లను ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబిడివిలియర్స్ పేర్కొన్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ కేవం వన్డేలకు వీడ్కోలుపలకడంపై ఎదురైనప్రశ్నకు డివిలియర్స్ స్పందించాడు. మంచి ఫామ్‌లో ఉన్న బెన్ స్టోక్స్ అలా వన్డేఫార్మాట్ వదిలేయడానికి కూడా క్రికెట్ షెడ్యూలింగ్ కారణమన్నాడు. విపరీతమైన బిజి షెడ్యూల్‌తో ఆటగాళ్లు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందిపడతారని అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే సమస్య ఉందని అన్నాడు. అయితేక్రికెటర్లను తమ జాతీయ జట్టుతరపున అన్ని ఫార్మాట్లలో ఆడేలా స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత ఆయా క్రికెట్‌బోర్డులపై ఉంటుందని, అందుకే తొలుత ఆటగాళ్లతో మాట్లాడాలని, ఏంసాధించాలనుకుంటున్నారు, ఏఫార్మాట్‌కు సరిపోతారు అనే అంశాలపై ముందు అవగాహన తెచ్చుకోవాలన్నాడు. మొదట దేశంకోసం ప్రాధాన్యం ఇవ్వాలని తర్వాత లీగుల్లో ఆడటంపై ఏమాత్రం అభ్యంతరం ఉండదని అయితే దీనికోసం బోర్డు ఆటగాళ్లు పరస్పరం చర్చించాలని సూచించాడు. విదేశాల్లో జరిగే లీగుల్లో ఆడితే వచ్చే అనుభవం మెగా టోర్నీల్లోసాయపడుతుందని, మనం ఏం చేయగలమనేదానిపై దృష్టిపెట్టాలని, సదరు ప్లేయర్ ఓఫార్మాట్‌లో ఆడేందుకు ఇబ్బందిపడుతుంటే స్ఫూర్తినింపాలని, అలాగేకొనసాగితే ఆతడితో చర్చించాలని, తరచూ మాట్లాడితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకూడా ఈ విషయమై తనకు మద్దతుగా నిలిచిందని ఎబిడి వెల్లడించాడు.

# వాణిజ్యం

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**న్యూఢిల్లీ, జనవరి 28:** గత రికార్డులను బ్రేక్ చేస్తూ విపరీతంగా పెరిగిన బంగారం ధరలు కాస్త శాంతించాయి. గత నాలుగు రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు నేడు కొద్దిగా క్షీణించాయి. ఆల్ టైం హైకి చేరుకున్న బంగా రం ధరలు ఎట్టకేలకు శనివారం కాస్త దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు ఇటీవల కాలంలో రెక్కలు వచ్చిన విషయం విదితమే. ఇక అంతర్జాతీయ మార్కెట్లో శనివరాం బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1928.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు స్పాట్ వెండి ధర 23.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా కాస్త అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం వెండి ధరలు దిగొచ్చిన పరిస్థితి కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.600 తగ్గి రూ.52,500గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.660 తగ్గి రూ.57,270 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బంగారం 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,420గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,270గా ఉంది. ఇకపోతే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,310గా నమోదైంది. దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు చెన్నై నగరంలోనే నమోదవుతాయి. ఇటు చెన్నై మాత్రమే కాకుండా కోయంబత్తూరు మధురైలో కూడా అత్యధిక ధరలు కొనసాగుతాయి. మొత్తంగా చూస్తే గత నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు శనివారం రూ.600 తగ్గడంతో బంగారం కొనుగోలుదారులకు భారీ ఉపశమనమనే చెప్పారు.



## అదానీ రుణాలపై నో వర్రీ

**ముంబై, జనవరి 28:** అదానీ గ్రూపు షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు అంటూ అమెరికాకు చెందిన హిడెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేయడంతో స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీ షేర్లకు అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించడమే కాకుండా, హిండెన్ బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలకు వివరంగా బదులిస్తూ ఓ డాక్యుమెంట్‌ను స్టాక్ ఎక్చేంజీలకు సమర్పించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ పిఒని దెబ్బతీయడానికి చేసిన కుట్రగా అభివర్ణించింది. న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌నకు రుణాలిచ్చిన బ్యాంకు షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. అదానీ గ్రూప్ కంపెనీల్లోవాటాలు కలిగిన ఎల్‌ఐసి షేరుపైనా ఈ ప్రభావం పడింది. ఆర్‌బిఐ నిబంధనలకు లోబడే తాము అదానీగ్రూపునకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక బ్యాంకు తన నిధుల్లో ఏదైనా ఒక కార్పొరేట్ గ్రూప్‌నకు 25శాతం మించి ఇవ్వకూడదు. దేశంలోనే దిగ్గజ బ్యాంకు, ప్రభుత్వరంగ ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా స్పందిస్తూ, అదానీ గ్రూప్ ఆందోళనలు లేవు అని స్పష్టం చేసింది. ఇటీవల అదానీ గ్రూప్ ఎస్‌బిఐ నుంచి ఎలాంటి రుణాలు తీసుకోలేదన్నారు. భవిష్యత్తులో అదానీ గ్రూప్ నుంచి రుణ అభ్యర్థనలు వస్తే కనుక తగిన నిర్ణం తీసుకుంటామని ప్రకటిం చారు. అదానీ గ్రూప్ నుంచి తాజా ఆరోపణల పై కోరినట్లు ఖరా తెలిపారు. ఈ స్పందన వచ్చిన తర్వాతే సంబంధిత గ్రూప్‌నకు తాము ఇచ్చిన రుణాలపై బోర్డులో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా స్పందిస్తూ, ఆర్‌బిఐ అనుమతించిన దానికంటే, తక్కువే రుణ మొత్తాన్ని తాము అదానీ గ్రూప్‌నకు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. గత నెల వరకు అదానీ గ్రూపు రుణాలపై చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపింది. తాము ఎలాంటి ఆందోళన చెందడం లేదని, కాకపోతే పరిశీలనలో ఉంచినట్లు రెండు ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు ప్రకటించారు.




**ముంబై, జనవరి 28:** భారత స్టాక్ మార్కెట్‌ను హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక షేక్ చేసింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్రంగా నష్టపోయాయి. దీంతోపాటు అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంస్థలు, లోన్లు ఇచ్చిన బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయి.

## ఎల్‌ఐసికి రూ.16,580 కోట్ల నష్టం




అందులో ఎల్‌ఐసి మొదటి స్థానంలో ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసి) అదానీ గ్రూప్ స్టాక్‌లలో భారీ వాటాను కలిగి ఉంది. ఎల్‌ఐసి గత రెండు రోజుల్లో రూ.16,580 కోట్లు నష్టపోయింది. గత రెండు రోజుల్లో జరిగిన ఈ రూ.16,580 కోట్ల నష్టంలో అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.6,232 కోట్లను కోల్పోయింది. ఈ కంపెనీలో ఎల్‌ఐసికి 5.96 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ఎల్‌ఐసి 4,81,74,654 షేర్లను కలిగి ఉంది. ఈ కంపెనీలో ఎల్‌ఐసి దాదాపు 4.23 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేర్ ధర రూ.3,442 నుంచి రూ.2,768.50కి పడిపోయింది. అంటే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.673.5 నష్టపోయాయి. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు పతనంలో ఎల్‌ఐసి సుమారు రూ.3,245 కోట్లు కోల్పోయింది. అదానీ పోర్ట్స్‌లో ఎల్‌ఐసికి 19,75,26,194 షేర్లు ఉన్నాయి. అంటే 9.14 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ పోర్ట్ షేర్ ధర ఒక్కో స్థాయికి రూ.761.20 నుంచి రూ.604.50కి పడిపోయింది. రెండు సెషన్లలో ఒక్కో షేరుకు రూ.156.70 నష్ట పోయింది. ఈ రెండురోజుల్లో ఎల్‌ఐసి రూ.3,095 కోట్లు నష్టపోయింది. ఎల్‌ఐసికి అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో 4,06,76,207 షేర్లు ఉన్నాయి. అంటే 3.65 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో, అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర ఒక్కొక్కటి రూ.2,762.15 నుంచి రూ.2,014.20కి పడిపోయింది. ఈ రెండు రోజుల్లో ఒక్కో షేరుకు రూ.747.95 నష్ట పోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లలో ఎల్‌ఐసి నష్టం రూ.3,042 కోట్లు నష్టపోయింది. అదానీగ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్‌ఐసికి 2,03,09,080 షేర్లు ఉన్నాయి. అంటే 1.28శాతం వాటాను కలిగి ఉంది. అదానీ గ్రీన్ షేర్ ధర గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.430.55 తగ్గింది. ఇది గత రెండు వరుస సెషన్లలో ఎల్‌ఐసికి దాదాపు రూ.875 కోట్ల నష్టానికి కలిగించింది.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 28:** తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యుఎఫ్‌బియు శనివారం వెల్లడించింది. ఐదు రోజుల పనిదినాలు, ఎన్‌పిఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు ఆహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.



## బయోగ్యాస్ ఇంజిన్ టెక్నాలజీపై మారుతి ఫోకస్!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కార్లలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కంపెనీకి చెందిన సిఎన్‌జి, బయోగ్యాస్, ఇథనాల్ వంటి కార్బన్-న్యూట్రక్ అంతర్గత దహన ఇంజిన్‌ల కోసం ఆరు పేడను ఉపయోగించి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పరిశీలిస్తోందని ఓ నివేదిక తెలిపింది. కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు ప్రణాళికలో భాగంగా బయోగ్యాస్ ద్వారా టెక్నాలజీపై ప్రయోగాలను కంపెనీ చేపట్టనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న సిఎన్‌జి కార్లలో 70శాతం మారుతి సుజుకికి చెందినవేఉన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ సిఎన్‌జి కార్లను బయోగ్యాస్ ద్వారా నడిచేలా చేయగలిగితే విప్లవాత్మకమైన మార్పుగా నిలుస్తుందని కంపెనీ భావిస్తోంది. సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్ కార్లను తీసుకురావాలని కంపెనీని భావిస్తోంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధార పడకుండా ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధనం, బయోగ్యాస్ ప్రాజె క్టులపై మారుతి సుజుకి కృషి చేస్తోంది. పెరుగుతున్న కాలుష్యం, ఖరీదైన టెక్నాలజీ సవాళ్లను అధిగమించేందుకు బయోగ్యాస్‌ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని కంపెనీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది.




## ఐటి సంస్థలు మారాలి: యాక్సెంచర్

**ముంబై, జనవరి 28:** ఐటి కంపెనీలు ఉద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేస్తాయని చాలా మంది టెక్కీలు ఆరోపిస్తూనే ఉంటారు. ప్రాజెక్టులు, బూమ్ కొనసాగుతున్నప్పుడు ఎడాపెడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే కంపెనీలు వద్దనుకుంటే ఏదో ఒక నెపంతో ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ప్రతినిధి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారింది. భారత దేశంలోని ఐటి కంపెనీలు వినియోగదారులకు మాత్రమే కాకుండా ప్రతిభను సృష్టించాల్సిన అవసరం ఉందని యాక్సెంచర్ ఇన్ ఇండియా చైర్‌పర్సన్ అండ్ ఎండి రేఖా ఎం.మీనన్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రతి వ్యాపారం కేవలం ప్రతిభకు వినియోగించుకోవడం మాత్రమే కాక, వ్యక్తుల్లోని సామర్థ్యాలను అన్‌లాక్ చేయడానికి సృష్టికర్తగా అభివృద్ధి చెందాలని అన్నారు. భారత ఐటి రంగం దాదాపు 50లక్షల మది ఉద్యోగులను కలిగి ఉంది. ఈ సెక్టార్ వైట్ కాలర్ ఉద్యోగాలకు అతిపెద్ద మార్గంగా మారిందన్నారు. ప్రపంచ దేశాలకు ఐటి సేవలను ఎగుమతి చేయడంలో భారత్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఈ రంగంలో టాలెంట్ లీడర్‌గా దేశం తన స్థానాన్ని ఎలా కొనసాగించగలదని అడిగినప్పుడు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో నైపుణ్యం కంపెనీకలు ప్రాధాన్యత ఇవ్వాలని మీనన్ పేర్కొన్నారు. ఐటి రంగం ప్రస్తుతం మారుతున్న సాంకేతికతల కారణంగా ఆర్‌అండ్‌డిలో పెట్టుబడులు పెరిగాయి. 2021-2030 మధ్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ప్రధాని నరేంద్రమోడీ పిలుపును 'టేకాడే'ను సూచిస్తుందని మీనన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, డిజిటల్ టాలెంట్ భారత్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి పెట్టుబడులను కొనసాగించడం చాలా ముఖ్యమని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14